

# అమృత వాక్కులు

srinannagaru.com

# అమృత వాక్కులు

సేకరణ

## విమల


శ్రీ రమణ క్షేత్రం, జిన్నూరు - 534 265

srimmagaru.com

# అమృత వాక్కులు

11 ముద్రణ : మే, 2005

శ్రీ నాన్నగారి 51వ జన్మదిన వేడుక
సందర్భముగా ముద్రించిన ఈ మొదటి
గ్రంథాన్ని ఆదరించి ఆస్వాదిస్తున్న మీ అందరికీ
హృదయ పూర్వక నమస్సుమాంజలి!



వెల : రూ|| 20/-

srinannagaru.com



**కీ॥శే॥ శ్రీ పి. రామకృష్ణరాజు**

(ఇంజనీరు, హైదరాబాదు) గారి జ్ఞాపకార్థం

వారి ధర్మపత్ని శ్రీమతి **ఇందిర**గారు

ముద్రించినారు

srimannagaru.com

# విషయ సూచిక


ముందుమాట .................................... 5
1. శ్రీ నాన్నగారు .................................... 12
2. శ్రీ రమణ స్వామి .................................... 16
3. భగవద్గీత .................................... 22
4. గురువు .................................... 30
5. ఆత్మ .................................... 34
6. జ్ఞాని .................................... 43
7. మోక్షము .................................... 50
8. ఈశ్వరుడు .................................... 53
9. జ్ఞానము .................................... 61
10. మాయ .................................... 96
11. అహంకారము .................................... 100
12. మనస్సు .................................... 104
13. రాగద్వేషాలు .................................... 113
14. ధైర్యము .................................... 115
15. స్నేహాలు .................................... 118
16. మతము - సమాజము .................................... 121
17. ఆహారము .................................... 125
18. అనుబంధము .................................... 126
ముగింపు .................................... 135


srinannagaru.com

# ముందుమాట .....

వేదకాలము నుంచి ఈ భారత భూమికి ఒక ప్రత్యేకత వుంది. శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణ పరమాత్మ లాంటి కారణ జన్ములు జన్మించిన పుణ్యభూమి మనది. ఈ మధ్యకాలములో శ్రీ ఆదిశంకరాచార్యులు, శ్రీ గౌతమ బుద్ధుడు, భగవాన్ శ్రీరమణ మహర్షి, శ్రీ రామకృష్ణ పరమహంసలాంటి పుణ్య పురుషులు జన్మించి వారి బోధామృతాన్ని సాటి మానవాళికి చాటి చెప్పింది ఈ పవిత్ర భారతావనిలోనే. అట్టి భరతమాత గర్భమున జన్మించిన మహాత్ములలో శ్రీ భూపతిరాజు వెంకటలక్ష్మీనరసింహరాజు గారు (శ్రీనాన్నగారు) ఒకరు. సత్యాన్ని తన అనుభవము లోనికి తెచ్చుకొని, తన సందేశాన్ని నేటి మానవకోటికి అందిస్తున్న శ్రీ భూపతిరాజు వెంకటలక్ష్మీ నరసింహరాజు గారు మన ఆంధ్రులకు గర్వకారణం. జ్ఞాని ఔన్నత్యం, జ్ఞాన వైభవం అయిన నిత్యజీవితంలో మన కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. సమత్వాన్ని ఒక్క జ్ఞానే ఆచరించగలడు. సాటిమానవకోటిని ఒక్క జ్ఞానే ప్రేమించగలడు - దానికి కారణము తనకంటే భిన్నముగా ఈ లోకములోని ఏ వస్తువునూ జ్ఞాని చూడడు. అంతా ఆత్మ స్వరూపముగానే చూస్తాడు - ద్వైతానికి తావు లేదు. శ్రీ వెంకట లక్ష్మీ నరసింహరాజుగారి నిత్యజీవితాన్ని గమనించిన వారికి ఈ సత్యము బోధపడుతుంది.

**శ్రీ వెంకట లక్ష్మీ నరసింహరాజుగారిని భక్తులు ప్రేమతో "శ్రీ నాన్నగారు" అని పిలుస్తారు. శ్రీ నాన్నగారిని గురించి ఆయన తన స్వహస్తాలతో వ్రాసి, పత్రికలకు విడుదల చేయగా "ఆంధ్ర పత్రిక" (దిన**

srinannagaru.com

పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాము.

"నాది పశ్చిమగోదావరి జిల్లా, జిన్నూరు గ్రామము. నేను ది॥ 23-09-1934న ఒక వ్యవసాయ కుటుంబములో జన్మించాను. 1954వ సంవత్సరములో మా అమ్మమ్మగారైన సీతమ్మగారితో కలిసి ఉత్తరాది పుణ్య క్షేత్రాలన్నీ దర్శించుకొని వచ్చాను.

అది 1957వ సంవత్సరము. ఒకరోజు రాత్రి నాకు ఒక స్వప్నము వచ్చింది. ఆ స్వప్నములో చేతిలో కర్రవున్న ఒక వృద్ధ వ్యక్తి వచ్చి నన్ను మంచము మీదనుంచి లేపతీసి, నన్ను మూడుసార్లు కుడిబుగ్గమీద ముద్దు పెట్టుకున్నారు. నాజోలికి రావద్దని, నన్ను ముద్దు పెట్టుకోవద్దని, నన్ను విడిచి పెట్టమని ఆయనతో గట్టిగా పోరాడినాను. అయినా ఆ అపరిచితవ్యక్తి నా మాట వినిపించుకోలేదు. ఆయన నా జీవితము మీద దాడి చేస్తున్నట్లు అనిపించినది. నాకెంతో భయము కూడా వేసినది. ఆయన ఒడిలో నుంచి జారిపోవటానికి నేను గట్టిగా ప్రయత్నము చేసినాను. నన్ను ఆయన బలవంతముగా ఎత్తుకొని, ఎంతో ఆప్యాయముగా మూడుసార్లు ముద్దు పెట్టుకున్న సమయములో, నా తలక్రిందున్న తలగడ జారిపోయినది. తలగడను స్వయముగా ఆయన చేతితో తీసి జాగ్రత్తగా మంచముమీద సర్ది నాకు ఇసుమంతయు నొప్పి లేకుండా తిరిగి యధావిధిగా నన్ను మంచము మీద పడుకోబెట్టినారు. నావంక ఎంతో జాలిగా ఒకసారి చూచి "ప్రస్తుతానికి నలిపోతుందిలే" అని చెప్పి నెమ్మదిగా వెళ్ళిపోయారు. ఇదంతా ఒక డాక్టరు రోగికి ఆపరేషను చేసినట్లుగా అనిపించినది.

srimannagaru.com

నాకు స్వప్నములో దర్శనమిచ్చి, నన్ను లాలించి ఆశీర్వదించిన వ్యక్తి ఎవరో అర్థము కాలేదు. నాకు స్వప్నములో దర్శనమిచ్చిన వ్యక్తిని గురించి ఎవరో తెలుసుకొనుటకు ఆరు మాసాలు తపిస్తూనే ఉన్నాను. ఒక రోజున మా జన్నూరు గ్రామ లైబ్రరీలో కూర్చొని "ది హిందు" ఆంగ్ల దినపత్రిక చదువుచున్నాను. అందులో మద్రాసు బుక్ పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించిన "గ్రేట్ మెన్ ఆఫ్ ఇండియా" చూచినాను. భారతదేశములో జన్మించిన పదిమంది మహాత్ముల గురించి ఆంగ్లభాషలో చిన్న పుస్తకములలో ప్రచురించినారు. వారు ప్రచురించిన పేర్ల వరుసగా చదువుచున్నాను. అందులో ఏడవ పేరు "శ్రీ రమణ మహర్షి" అని చదివేసరికి నా శరీరము జలదరించినది. నన్ను ఎవరో కుదిపినట్లనిపించినది. ఆయన పేరు చదవగానే నన్ను ఆకర్షించటమే కాకుండా, నా శరీరమునే గుళ్ళనుండి నేను హృదయ గుహాలోనికే ప్రవేశించుటకు ఆయన నాకు దారి చూపిస్తారనిపించినది. ఈ వ్యక్తి ఎవరో నా మనస్సును పక్వము చేయుటకు వచ్చినట్లుగా స్ఫురించినది. బుద్ధి విశాలమైనట్లుగా అనిపించినది. వెంటనే మద్రాసు కంపెనీ వారికి వ్రాసి "శ్రీ రమణ మహర్షి" అను పుస్తకము పోస్టు ద్వారా తెప్పించినాను. ఆ పుస్తకములో ఆయన పటమును కూడా ముద్రించినారు. నాకు ఆరు మాసముల పూర్వము స్వప్నములో దర్శనమిచ్చి ఆశీర్వదించిన అవతార పురుషుడు ఈ పటములో ఉన్న "శ్రీ రమణ మహర్షి"ల వారు అని తెలిసినది.

నాకు స్వప్నములో దర్శనము ప్రసాదించిన దేవతా పురుషుడు తమిళనాడు రాష్ట్రములో "అరుణా

srimmagaru.com

చలము" అను పుణ్య క్షేత్రమందు "శ్రీ రమణాశ్రమములో" జీవించి, "భగవాన్ శ్రీ రమణ మహర్షి"గా ప్రఖ్యాతి పొంది, ఆయన తన 70వ సంవత్సరములో అనగా ది॥ 14-04-1950న మహా నిర్వాణము చెందినారు. ఆయనకు వ్యక్తిగతమైన జీవితము లేదు. "సత్యాత్మ" ప్రకాశమే ఆయన జీవితము. సమత్వము ఆయన ఊపిరి. ఆత్మ ఒక్కటే సమానమైనది. ఆయన దర్శన మాత్రముచేతనే ప్రపంచములో అనేక మంది జీవితములో కృతార్థులైనారు. భారతదేశపు ఆధ్యాత్మిక ఆకాశానికి ఆయన సూర్యుడు లాంటివారు. యావత్ మానవ జాతికి ఒక వరముగా శ్రీ రమణ స్వామిని పరమేశ్వరుడు ప్రసాదించాడు. ఆయన జీవితమే ఆయన సందేశము. రమణస్వామి ఉపదేశములను దేశ కాలములు బంధించలేవు. ఆయన నామ స్మరణ పుణ్యప్రదమైనది. మహాత్ములకు మహాత్ముడు. ఆయన అవతారము మానవజాతికే గర్వకారణము. మానవజాతి తపః ఫలముగానే ఆయన అవతరించారు. ఆయన సందేశము జాతికి వెలుగు!

నేను 1959వ సంవత్సరము జనవరి నెలలో మొదటి సారిగా తిరువణ్ణామలైలోన్న రమణాశ్రమము దర్శించినాను. ఆనాటి నుండి నేటివరకు రమణ సందేశమును వ్యాప్తి చేయుటకు నా జీవితమునంతా అంకితము చేసినాను. నేను కావాలని ఆయనను నా జీవితములోనికి తెచ్చుకొనలేదు - ఆయనే నన్ను కావాలని తీసుకొని, జీవతములో నన్ను కృతార్థుడిని చేసినారు.

– భూపతిరాజు వెంకట లక్ష్మీనర్సింహరాజు

* * *

srinannagaru.com

శ్రీ నాన్నగారి మాటలలో - శ్రీ భగవానునికి, శ్రీ నాన్నగారికి గల సంబంధము ఏమిటో ("ఆయనే నన్ను కావాలని తీసుకున్నారు"), శ్రీ నాన్నగారి ఆధ్యాత్మిక అంతస్తు ఏమిటో ("జీవితములో నన్ను కృతార్థుడిని చేసినారు") మనకు తెలుస్తున్నది. ఉత్కృష్టమైన మానవజన్మ నెత్తినందుకు - ఏ పరమార్థాన్ని మానవుడు తెలుసుకోవాలో, ఏ పరమస్థితిని మానవుడు పొందాలో శ్రీ రమణ దేవుని కృపవల్ల శ్రీ నాన్నగారు పొందారు - అని చెప్పటానికి ఇంతకంటే నిదర్శనం యింకేమి కావాలి?

ప్రియతమ సోదరులారా! "నేను గురువును" అని ప్రకటించుకున్న ప్రతివాడు గురువు కాదు - ప్రకటించుకొనేవాడు ఇంకా అక్కడ ఉన్నాడు కాబట్టి! మంత్రము చెప్పిన ప్రతివాడు మహాత్ముడు కాడు - ఆ మంత్రోపదేశముతో మన మనస్సును నిలిపివేయగలగాలి! పాదపూజలు చేయించుకున్న ప్రతివాడు పవిత్రుడు కాదు - పవిత్రమైన చరిత్రకలవాడే పవిత్రుడు!

ఎవరు ఆత్మను దర్శించారో, అద్వైత శిఖరాన్ని ఎవరు అధిరోహించారో, మనోమయాలాన్ని ఎవరు తెలుసుకొన్నారో, సమతా మమతలతో ఎవరి హృదయమైతే పునీతమైనదో - అతడే గురువు శబ్దానికి అర్హుడు.

ఏ మహాత్ముని కంటిచూపు మనలోని చైతన్యాన్ని మేల్కొలుపుతుందో, ఏ పరమ పవిత్రుని వాక్కు మనల్ని వెన్నంటి తరుముతుందో, ఏ పుణ్యపురుషుని పాదస్పర్శ మన మనస్సును అంతర్ముఖపరుస్తుందో, ఏ సత్పురుషుని సాన్నిధ్యము మనల్ని పరమపదము చేరుస్తుందో - అతడే గురువు! మన నుంచి ప్రతిఫలం ఆశించేవాడు గురువు కాదు - బరువు.

srinannagaru.com

దుర్భాగ్యం ఏమిటంటే - నేడు గురువుల పేరుతో జరుగుతున్నదంతా వ్యాపారమే. నిజమైన మిత్రుడిగా, ఒక ఆత్మీయుడిగా నేను కోరుకొనేది - ఈ గురు శిష్యుల వ్యాపారములో మీరు మోసపోకూడదని, మీ విలువైన జన్మలు వ్యర్థము కాకూడదని. మనము బాగుపడటమే మానవ జన్మకు అర్థము - పరమార్థము. ఈ గురువులు, దేవుళ్ళు, మతాలు పుట్టినది మనల్ని మనము సంస్కరించుకొనుటకు సహాకరించటానికే!

అంతేగాని మన మధ్యన అంతరాలు, అగాధాలు పెంచటానికి కాదు. "నా గురువు గొప్పవాడని, నా దేవుడు గొప్పవాడని, నా మతము గొప్పదని" చెప్పుకున్నందువలన మనము సుఖపడము - మన స్వరూపాన్ని మనము తెలుసుకున్నప్పుడే మనము సుఖపడతాము. అదే మన జీవిత గమ్యము! ఆ గమ్యము చేరడానికి మనకు సహాకరించేవాడే నిజమైన సద్గురువు.

జిన్నూరులో మంచి రమణ భక్తుడు ఒకరు ఉన్నారని తెలిసి 1984 ఏప్రియల్ 19న చూడటానికి వెళ్ళాను. శ్రీ నాన్నగారిని చూశాను! చూశాక తెలిసింది - ఆయన భక్తుడు మాత్రమే కాదని - ఆత్మ సామ్రాజ్యానికి చక్రవర్తి అని! ఆయన చూపు నన్ను సోకాక తెలిసింది - ఆ చూపు మామూలు చూపుకాదని. ఆయన పాదాలు తాకాక తెలిసింది - అది మామూలు స్పర్శకాదని. ఆయన వాక్కు విన్నాక తెలిసింది - అది అమృత వాక్కని. ఆయన మౌనము రుచి తెలిశాక తెలిసింది - అది భాషకందని అద్వైతబోధ అని!

నిత్యమూ శ్రీ నాన్నగారిని స్మరిస్తూ, ఆయన

srinannagaru.com

అమృత వాక్కులను ఆలకిస్తూ, ఆయన పాదాలచెంత తలించాలని జీవిస్తున్న ఒక సామాన్య మానవుణ్ణి నేను! ఈ రూపములో మీ అందరితో కలసి జీవించే అదృష్టము నాకు కలిగినందుకు - నేను కృతజ్ఞుడను.

మీరు కూడా ఆ తండ్రి యొక్క అమృతవాక్కులను ఆస్వాదించి అమృతమూర్తులు కావాలని ఆశిస్తూ, ఈ అమృతవాక్కులను మీ ముందు ఉంచుతున్నాము. ముగింపులో మనము మరోసారి కలుసుకుందాము.

ఈ సృష్టిలో

ఎంగిలి కానిది

"ఆత్మ" ఒక్కటే!

srimmagaru.com

# 1. శ్రీ నాన్నగారు

శ్రీ నాన్నగారి హృదయములోతును, వైశాల్యాన్ని, ఔన్నత్యాన్ని, అందాలను ఎత్తిచూపే మచ్చుతునకల్లాంటి కొన్ని వారి మాటలను మీ ముందు ఉంచుతున్నాను. వాటినిబట్టి ఆయన ఆధ్యాత్మిక అంతస్తు ఏమిటో మీ దగ్గరున్న కొలబద్దలతో మీరే కొలుచుకోండి.

1. ప్రియమైన ఆత్మబంధువుల్లారా! భగవంతుడు భక్తి, కర్మ, ధ్యాన, జ్ఞాన యోగములు మాత్రమే చెప్పాడు. కాని నన్ను అడిగితే అర్థము చేసుకొనుట కూడా ఒక యోగమే. అర్థమైతేనే గదా మీకు శ్రద్ధ కలిగేది?

2. సోదర మహాశయులారా! నన్ను చూడగానే మీ మనస్సు ఆత్మవైపు తిరగకపోతే, మీకు శాంతి కలుగకపోతే లోపము నాదిగాని - మీది కాదు.

3. మీ బుద్ధికి విషయము అందేటట్లు చెప్పలేక పోతే ఆ దోషము నాదిగాని - మీదికాదు.

4. నా హృదయములో పవిత్రత ఉంటే మీరు మరచిపోవాలనుకున్నా నా మాటలు మిమ్మల్ని వెన్నంటే తరుముతాయి.

5. నేను బోధ చేస్తున్నప్పుడు నా హృదయములో శాంతి, పవిత్రత ఉంటేనే ఆ మాటలు మీమీద పనిచేస్తాయి. నేను స్మరించినంత మాత్రముచేతనే, మీ హృదయములో శాంతి కలుగకపోతే నాలో పవిత్రత లేనట్లే!

srinannagaru.com

6. నామీద మీకు ప్రేమ లేనప్పుడు మీకు ప్రేమ కలిగేటట్లు చేయవలసిన బాధ్యతకూడా నాదే.

7. మీరు చేసిన పాపము నేను చేసినట్లుగా భావించకపోతే నేను బోధించటానికే పనికిరాను. "వాడు పాపి. వాడు పాపి" అని ఎదుటివాడిని మీరు నిందించే బదులు మీకు చేతనైతే వాడిని సంస్కరించండి.

8. ప్రియమైన ఆత్మ బంధువుల్లారా! ఆధ్యాత్మిక రంగములో నేను మీకు చేసే సహాయముగాని, మీ అభివృద్ధిగాని మీ బుద్ధికి అందదు.

9. మీరు ఏ నామరూపాలను ఆరాధించినా, నేను హృదయపూర్వకముగా మీ శ్రేయస్సునే కోరుచున్నాను. ఈ ఒక్క మంచి గుణానికే నాకు ఈశ్వరుడు జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నాడు. మీరు కూడా మీ హృదయాన్ని సుద్ధి చేసుకోవటానికి ప్రయత్నించండి. "హృదయ సుద్ధి కలవారు ధన్యులు - వారు దేవుని చూచెదరు. దేవుని కోసము విలపించువారు ఓదార్చబడుదురు" అన్నాడు ఏసు.

10. నేను చెప్పిన మాటల్ని మీరు సక్రమంగా అర్థము చేసుకుంటే - అదే మీరు నన్ను గౌరవించినట్లు. అంతేగాని మీ ధనాన్నిగాని, దండలనుగాని, దండాలను గాని నేను ఆశించుటలేదు.

11. మీ శరీరానికి అన్నము ఎటువంటిదో - మీ మనస్సుకు నా మాటలు కూడా అటువంటివే! మీరు తిన్న అన్నము జీర్ణము చేసుకొంటే మీ ఒంటికి బలము - నేను చెప్పిన మాటలను మీరు అర్థము చేసుకుంటే - అది మీ

srimannagaru.com

మనస్సుకు బలము.

12. నా మాటల్ని మీరు అర్థం చేసుకుంటే నాకు లాభంకాదు - మీకే లాభం! మీ స్వరూపాన్ని మీరు తెలుసుకోవటానికి నా మాటలు మీకు సహాకరిస్తాయి. కాబట్టి మీరు సుఖపడతారు. నన్ను మీరు తెలుసుకుంటే మీరు సుఖపడరు. మిమ్మల్ని మీరు తెలుసుకుంటే మీరు సుఖపడతారు.

13. పాము కరుస్తుందని చెబితే - పామును చూడగానే మనకు ఆ మాటలు గుర్తుకు వస్తాయి. అదే విధముగా నేను చెప్పే మాటల విలువ ఈ రోజున కాకపోయినా - ఏదో ఒక రోజున ఏదో ఒక జన్మలో మీకు తప్పక గుర్తు వస్తాయి.

14. రమణ స్వామి దయ మీమీద లేదని మీరు అనుకోవచ్చును - కాని ఆయన దయ గనుక మీ మీద లేకపోతే మీరు ఈ మాటలు వినలేరు.

15. తడిసిన అగ్గిపుల్లలు ఎక్కడయినా వెలుగుతాయా? మన మందరము తడిసిన అగ్గిపుల్లలు లాంటి వాళ్లమే! రమణస్వామి ప్రస్తుతము మీ మనస్సులను ఎండబెడుతున్నాడు. ఎండటము పూర్తి అయిన తరువాత - జ్ఞానజ్యోతిని మీలో తప్పక వెలిగిస్తాడు.

16. నీళ్ళు అన్నీ ఒక్కటే అయినా త్రాగటానికి మాత్రము కొన్నే పనికివస్తాము. అదేవిధముగా మనుష్యులందరూ ఒక్కటే అయినప్పటికీ - స్నేహాల విషయంలో మాత్రము చాలా జాగ్రత్తగా ఉండండి.

srinannagaru.com

17. ప్రేమ, త్యాగము గొప్పవే - కాని అవికూడా ద్వైతాలే. వాటిని కూడా దాటమని చెబుతున్నాను.

18. సోదర మహాశయులారా! నా మాటలు వినుట వలన మీ కాలము వృధా అయిపోతున్నదని మీరు బాధపడకండి. మీ జీవితములో మధుర ఘడియలు అంటూ ఉంటే అది ఇక్కడ మీరు గడుపుతున్న కాలము మాత్రమే.

19. శ్రీరాముడు రావణుణ్ణి చంపాడు. శ్రీకృష్ణుడు కంసుణ్ణి చంపాడు. నేను మీ కాలాన్ని చంపుతున్నాను.

20. ఛారిటీ (Charity) వల్ల ప్యూరిటీ (Purity) వస్తే, ప్యూరిటీ (Purity) వల్ల పెర్‌ఫెక్షన్ (Perfection) వస్తుంది. ఎమోషన్ డివోషన్ కాదు. యాక్ట్ - బట్ డు నాట్ రియాక్ట్. రియాక్ట్ అయితే రియాలిటీకి దూరమవుతారు.

21. ప్రియమైన ఆత్మబంధువుల్లారా! జ్ఞానములో మీరందరూ సర్వి చెట్లులాగా పైపైకి ఎదగాలని, సముద్రపు ఒడ్డున ఉన్న లైటుహౌసుల్లాగా ఈ సమాజానికి మీరందరూ వెలుగును చూపాలని, గుడిలోనే శివుణ్ణి చూస్తున్న మీరందరూ ప్రతీ జీవునిలోను శివుణ్ణి చూడాలని హృదయ పూర్వకంగా కోరుకొంటున్నాను.

srinannagaru.com

# 2. శ్రీ రమణస్వామి

మానవాళికి ఆత్మజ్ఞానాన్ని ప్రభోదించిన అవతార పురుషుడు భగవాన్ శ్రీ రమణమహర్షి.

తమిళనాడులోని మధురైకి 30 మైళ్ళ దూరంలో గల తిరుచ్చుళి అనే శివక్షేత్రంలో సుందరమయ్యర్, అళగమ్మ పుణ్య దంపతులకు రెండవ కుమారునిగా 1879 డిశంబరు 30న భగవాన్ శ్రీ రమణమహర్షి జన్మించారు.

తిరుచ్చుళిలో ప్రాథమిక విద్య పూర్తయిన అనంతరం భగవాన్ శ్రీ రమణ మహర్షి మధురైలోని తమ పినతండ్రి ఇంట్లో ఉండి అమెరికన్ మిషన్ హైస్కూలులో చదువు కొంటూ వుండేవారు.

ఆయన మధురై మిషన్ హైస్కూలులో 10వ తరగతి చదువుకుంటున్న రోజులవి. 1896 జూలై 16వ తేదీన తాను మేడమీద గదిలో ఒంటరిగా మెలుకవగానున్న సమయములో - తాను పరిపూర్ణమైన ఆరోగ్యముతో నుండగా - మనస్సులో ఏవిధమైన ఆవేశముగాని, ఆవేదన గాని, ఆందోళనగాని లేని ప్రశాంత సమయములో మరణము ముంచుకు వచ్చినది. శ్వాస స్థంభించిపోయి నది. గుండె ఆగిపోయినది. రక్త ప్రసరణ నిలిచిపోయినది. కనులు మూతబడినవి. పెదవులు బిగుసుకుపోయినవి. కాళ్ళు చేతులు కొయ్యబారిపోయినవి. శరీరము శవమై నది. శరీరము శవమైనప్పటికీ శరీరముతోటి ఇసుమంత యు సంబంధములేని సద్వస్తువు ఒకటి ఆయనకు స్ఫురిం

srimmagaru.com

చినది. శరీరముతోటి సంబంధము తెగిపోయినప్పటికీ తన అస్తిత్వమునకు అణుమాత్రము కూడ లోటు ఆయనకు కనిపించలేదు. ఆత్మస్ఫురణ సుస్పష్టముగా ఉన్నది. ఈ దేహము ఒక జడమని, దానికి తానున్న సంగతే తెలియదని అట్టి దేహము - తాను కాదని, తాను నాశనములేని సద్వస్తువునని తెలుసుకున్నాడు. ఇది ఆయన ఊహకు సంబంధించిన విషయము కాదు - ఇది ఆయన ప్రత్యక్ష అనుభవం! అది మన తెలితలకు, కురచబుద్ధులకు అందేది కాదు. అది మన ఆలోచనలు ఆగినచోట అర్థమయ్యే అంతస్తు!

ఆత్మ అంటే ఏమిటో, పరబ్రహ్మము అంటే ఏమిటో, వేదాంతమున చెప్పబడిన ఆ సద్వస్తువు అంటే ఏమిటో ఆయనకు తెలియదు. తెలుసుకోవాలనే కాంక్ష కూడ లేదు. మరణించే ఈ దేహానికి అతీతముగా మరణమేలేని అమృత వస్తువు ఒకటి ఉన్నదని తెలియని పదునారేండ్ల ప్రాయములో ఆయనకు ఈ మరణానుభవము కలిగినది. సాధన చేసి ఆయన ఋషికాలేదు. కేవలం మరణానుభవంతో ఆయన మనస్సు అంతర్ముఖమై దాని పుట్టుచోటైన హృదయాన్ని చేరుకొని అందులో అణిగిపోయినది. అంతే! వెంటనే ఆత్మ తానుగా వ్యక్తమైనది. రమణ స్వామి, అసలు "నేను"ను గుర్తించి, మాయ "నేను" నుంచి విడుదల పొంది అమృతస్థితిని పొందారు. ఇరువది నిముషముల తరువాత మరల శ్వాస కదిలినది. గుండె కొట్టుకున్నది. రక్త ప్రసరణ ప్రారంభమైనది. ఆ దేహమే ఒక దేవాలయమైనది!

srimmagaru.com

గురువు సహాయము లేకుండా, శాస్త్ర శ్రవణము చేయకుండా, సాధనలతో నిమిత్తము లేకుండా, అసలు సత్యాత్మ అనేది ఒకటి వున్నదని తెలియకుండా ఈ సృష్టిలో ఆత్మానుభూతిని పొందినవారు మరొకరు లేరు-లేరు -లేరు. ఇది ఆధ్యాత్మిక జగత్తులోనే అద్భుతం - అపూర్వం! ఆయన పుట్టుకే ఈ పుడమి తల్లికి ఒక గర్వకారణం!

ఈ మరణానుభవానికి ముందే దేశంలోని ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఒకటైన శివక్షేత్రం "అరుణాచలం" గురించి ఒక బంధువుద్వారా రమణమహర్షి వినడం జరిగింది. దానినే తిరువణ్ణామలై అని కూడా అంటారు. ఇది చెన్నైకు 120 మైళ్ళ దూరంలో ఉంది. ఆ క్షేత్రం పేరు, అక్కడి దేవుని పేరు, అక్కడి గిరి పేరు కూడా అరుణాచలమే. అరుణగిరి ప్రదక్షిణం అత్యంత పుణ్యప్రదం. దీనిని కోర్కెలు నెరవేర్చే కొండ అని కూడా అంటారు. అద్వైత సిద్ధాంతానికి అత్యంత సన్నిహితంగా ఉన్న క్షేత్రమది. స్మరణ మాత్రముననే మోక్షం ప్రసాదించే క్షేత్రం అరుణాచలం.

శ్రీ రమణ మహర్షి తాను పొందిన ఆత్మానుభవాన్ని, ఆత్మ జ్ఞానాన్ని, ఆత్మ శాంతిని లోకానికి పంచి ఇవ్వడానికి 1896 సెప్టెంబరు 1న మధురై నుండి అరుణాచలం చేరుకొని అరుణాచలేశ్వరునికి తనను తాను నివేదించుకున్నారు. ఆయన కౌపీనం ధరించారు. అరుణాచలం వెళ్ళిన తొలి రోజుల్లో తీవ్రమైన తపోనిష్ఠలో ఉన్నారు. ఆయనది సహజ సమాధి. ఆ దివ్యమూర్తిని చూసి అనేకమంది ఆకర్షితులయినారు. అట్టి వారిలో ప్రఖ్యాత సంస్కృత పండితుడు, మహాకవి, ఉన్నతమైన

srimmagaru.com

ఉపాసనాపరుడు, భారతీయ తత్వశాస్త్రమును మథించిన మహామేధావి అయిన శ్రీ కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు ఒకరు.

గణపతి ముని తపస్సు యొక్క స్వరూపాన్ని గురించి రమణమహర్షిని ప్రశ్నించారు. "నేను" అనే తలంపు ఎక్కడి నుండి ఉద్భవిస్తున్నదో పరిశీలించిన మనస్సు అందులో లీనమవుతుంది - అదే తపస్సు! అని శ్రీ రమణ మహర్షి ఉపదేశించారు. ఈ ఉపదేశానుగ్రహాని కి గణపతి ముని హృదయం ఆనందంతో నిండిపోయింది. మోక్షానికి నూతన మార్గాన్ని చూపించిన ఈ సద్గురువుకు "భగవాన్ శ్రీ రమణమహర్షి" అని శ్రీ గణపతి శాస్త్రిగారు నామకరణం చేసారు. ఈ నామమే లోక ప్రసిద్ధి పొందింది. శ్రీ రమణ మహర్షి ఆధ్యాత్మిక బోధనలన్నింటిని క్రోడీకరించి శ్రీ గణపతి శాస్త్రిగారు "రమణగీత" అనే అద్భుత గ్రంథం రచించారు. ఆ గ్రంథంలో హృదయ విద్య ప్రత్యేకతను లోకానికి వెల్లడించారు.

1922లో శ్రీ రమణ మహర్షి మాతృదేవి అళగమ్మ మహానిర్వాణానంతరం అరుణాచలంలో శ్రీ రమణాశ్రమం స్థాపించబడినది.

దేశం నలుమూలలనుంచి, పాశ్చాత్య దేశాల నుంచి అనేక మంది రచయితలు, శాస్త్రవేత్తలు, వక్తలు, రాజకీయ నాయకులు, సంగీత విద్వాంసులు, సంస్కర్తలు శ్రీ రమణ మహర్షిని దర్శించారు. శ్రీ బి.వి. నరసింహా స్వామి అనే ప్రముఖ న్యాయవాది భగవాన్ జీవిత విశేషాలను సేకరించి

srinannagaru.com

ఆంగ్లంలో "ఆత్మదర్శనం" అనే గ్రంథాన్ని రచించారు. ప్రముఖ పాశ్చాత్య పత్రికా రచయిత పాల్ బ్రంటన్ శ్రీ రమణ మహర్షిని దర్శించి ఆయన సమక్షంలో తాను పొందిన అంతరంగిక అనుభూతి గురించి ఒక గొప్ప గ్రంథాన్ని రచించి పాశ్చాత్య ప్రపంచానికి శ్రీ రమణ మహర్షిని పరిచయం చేసాడు. అనేక మంది ముముక్షువులు ఆయనను దర్శించి ఆయన నుండి కాంతిని, శాంతిని పొందారు. శ్రీ రమణమహర్షి దర్శనానంతరమే తనకు ఏమీ తెలియదన్న సంగతి తాను తెలుసుకున్నాని ఒక ప్రముఖ పాశ్చాత్య శాస్త్రవేత్త అన్నారు.

శ్రీ రమణ మహర్షి బోధ సహజమైనది. సరళమైనది. సూటి అయినది. ఆయన బోధకు కాలదోషం పట్టదు. దేవునిపేర ఉపయోగం లేని చర్చలకు ఆయన దిగలేదు. మానవాళి జ్ఞానములో ఎదగటానికి ఆయన సహాయ సహకారాలను అందించారు. మానవ జాతికి ఆత్మ జ్ఞానాన్ని గురించి ఉపదేశించడానికి ఈశ్వరుని ఆజ్ఞపై ఆ లోకం నుంచి ఈ లోకానికి దిగివచ్చిన అవతార పురుషుడాయన. ఆత్మజ్ఞానం మాత్రమే అహంభావాన్ని మటుమాయం చేస్తుంది. ఆత్మజ్ఞాన సముపార్జన ఒక మహాకళ. దాని కోసం ప్రయత్నించకపోవడమే మాయ. భగవద్గీతలో వర్ణించిన స్థితప్రజ్ఞుడు, గుణాతీతుడు ఎలా వుంటాడో మనం భగవాన్ శ్రీ రమణ మహర్షిని చూసి తెలుసుకోవచ్చు. ఆయన ఆత్మస్థుడై వుండి లోకానికి ఆత్మను తెలుసుకొనే మార్గాన్ని సులభం చేసారు. సమత్వమే ఆయన ఊపిరి. అదే లోకానికి ఆదర్శం.

srimmagaru.com

ఆయన అనుగ్రహంతో ఎంతోమంది అమృత స్వరూపులైనారు. ప్రేమమూర్తి అయిన ఆయన కరుణామయుడు. జ్ఞాన మార్గాన్ని సుస్థిరంచేసిన మహాత్ముడాయన. 14 ఏప్రియల్ 1950 శుక్రవారంనాడు ఆయన దేహాగతమైన చరిత్ర ముగిసింది.

భగవాన్ శ్రీ రమణ మహర్షి మహాప్రస్థాన సమయంలో ఒక కాంతిపుంజం ఆకాశవీధిలో సంచరించింది. ఆత్మ తత్వమే రమణ తత్వము. రమణ జ్యోతి వెలుగుతూనే ఉన్నది. ఆయన బోధామృతం చిరకాలం స్మరించదగినది.

అన్ని జీవుల హృదయ కుహారాలలో ఎరుక అయి ప్రకాశిస్తున్న పరమాత్మే అరుణాచలరమణుడని ఒక భక్తుడడిగిన ప్రశ్నకి సమాధానంగా ఆయన చెప్పారు. రక్త మాంసాలతో ఉన్న దేవుడిని చూడాలనుకొంటే భగవాన్ శ్రీ రమణ మహర్షిని చూడవచ్చునని మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.

నావ పదిమందిని దాటిస్తే - పడవ వందమందిని దాటిస్తుంది. కాని ఓడ వేలమందిని దాటిస్తుంది! శ్రీ రమణ స్వామి ఈ జీవులను సంసార సాగరమునుంచి దాటించుటకు వచ్చిన ఓడలాంటివాడు.

భవిష్యత్తులో భావితరాల వారు భగవానునికి గుడులు కట్టి పూజించే రోజు చేరువలోనే ఉంది.

srimmagaru.com

# 3. భగవద్గీత

ప్రపంచములో మనుష్యులు పుట్టినరోజు పండుగలు జరుపుకుంటున్నారు గాని పుస్తకాలకు లేదు. ఆ కీర్తి ఒక్క భగవద్గీతకే దక్కినది. ఈ పుస్తకం చిన్నదైనా దీని కీర్తి చాలా గొప్పది.

2. గీతా జయంతి అంటే గీత పుట్టినరోజు - సుమారు 5,000 సంవత్సరములకు పూర్వము సాక్షాత్తూ భగవంతుని నోటినుంచి భగవద్గీత చెప్పబడినది. "గీతను చెప్పినవాడు నారాయణుడు. విన్నవాడు నారాయణుడు. వ్రాసినవాడు నారాయణుడు". ఈ మాటలను గీతలో స్వయముగా వాసుదేవస్వామే చెప్పాడు. అందుకే దీనికంత ప్రాధాన్యత వచ్చినది.

3. భారత యుద్ధ సమయంలో, ప్రస్తుతము హర్యానా రాష్ట్రములోనున్న కురుక్షేత్రములో, యుద్ధము జరుగబోయే ముందు శ్రీ కృష్ణ పరమాత్మ అర్జునుడికి గీతోపదేశము చేసాడు. "యుద్ధరంగములో శ్రీకృష్ణుడు గీత ఎలా చెప్పగలిగాడు? అదెలా సాధ్యపడుతుంది?" అని చాలా మంది అడుగుతారు. మనకు అసాధ్యమంటూ ఉండవచ్చు - కానీ భగవంతుడికి అసాధ్యమేముంటుంది? అసాధ్యమంటూ ఉంటే అతడు భగవంతుడు ఎలా అవుతాడు? మోహమున్న వాడికి బంధము. బంధమున్న వాడికి భయము ఉంటుంది. కానీ భగవంతుడికి బంధమేముంటుంది? భయమేముంటుంది? శ్రీ కృష్ణుడికి

srimammagaru.com

బంధం ఉంటే తన మేనల్లుడు అభిమన్యుడిని చనిపోనిస్తాడా? బంధం లేదు గనుకనే ఆయన పరమాత్ము డయ్యాడు.

4. అది భారతమే - కాని భగవద్గీత మధ్యలో ఉన్నందువలన అది "మహా భారతం" అయిందన్నారు శ్రీ మధ్వాచార్యులు.

5. భగవద్గీత తనకు తల్లిలేని లోటు తీర్చిందన్నారు మన జాతిపిత మహాత్మా గాంధీజీ!

6. ఈ భూమినంతా బంగారంతో అలకవచ్చును. సముద్రములో న్ను ఉప్పు నీటినంతా మంచి నీరుగా మార్చవచ్చును. కాని భగవద్గీతను మాత్రము అర్థము చేసుకోలేమన్నారు - శ్రీశాంతాజ్ఞానేశ్వర్.

7. ప్రపంచములోని విలువైన రత్నాలనన్నింటినీ ఒక చోట గుట్టగా పోస్తే మన కళ్లకు ఎలా కనిపిస్తుందో భగవద్గీత అలా ఉంటుంది.

8. ప్రపంచములోని మంచి వాళ్లందరి హృదయాలను ఒకచోట పోగుపెడితే ఆ మంచి ఎలా వుంటుందో - భగవద్గీతలోని మంచి అలా వుంటుంది.

9. ఆంజనేయస్వామి సముద్రపు ఈవలిగట్టు నుంచి ఆవలి గట్టుకు ఉరికినట్లు - భగవద్గీతలోని మొదటి అధ్యాయములో నుంచి చివరి అధ్యాయములోనికి నేను దూకాను తప్ప, దాని లోతు నాకు తెలియలేదన్నారు - తిలక్ మహాశయుడు.

srimannagaru.com

10. భగవద్గీత తన ఇల్లని వాసుదేవ స్వామియే గీతలో చెప్పాడు. గీతలో భగవంతుడు అక్షర రూపంలో ఉన్నాడు. అక్షరము అంటే క్షరము లేనిది. గీతను, భగవంతుడిని వేరు చేయుట అపచారము. గీత వేరు, భగవంతుడు వేరు కాదు!

11. ప్రపంచములో ఎక్కడా లేనిది భగవద్గీతలో ఉండవచ్చును. కాని భగవద్గీతలో లేనిది మాత్రం ఈ ప్రపంచములో ఎక్కడా ఉండదు.

12. గీతలో చెప్పిన 18 అధ్యాయములు నిత్యము పారాయణము చేస్తే మీకు పుణ్యం వస్తుంది - కాని అర్థము చేసుకొని ఆచరిస్తే జ్ఞానము వస్తుంది.

13. మన జీవితాలు అహంకారమనే మహా ప్రవాహంలో అతి వేగముగా కొట్టుకొని పోతున్నాయి. అటువంటప్పుడు మన హృదయాలలో గీతకు చోటు ఎక్కడ వుంది? అందుతే మనము గీతను చదివినా గీత మనకు అర్థము కాదు. దానికి మన హృదయాన్ని ఇస్తేనేకదా అది దాని హృదయాన్ని మనకు ఇచ్చేది?

14. శ్రీ కృష్ణుడు గీత చెప్పినందువల్లనే అర్జునుడికి జ్ఞానము రాలేదని చెప్పటకు నేను సాహసిస్తున్నాను. అర్జునుడంటే తెల్లటివాడు. "ఓ అర్జునా! నీవు అనసూయు డవు గాబట్టి ఈ గీతాశాస్త్రాన్ని నీకు చెపుతున్నాను" అన్నాడు పరమాత్మ. అన్ని దుర్గుణాలలోకెల్లా అసూయ అంతటి చెడ్డ గుణము మరొకటి లేదు. "అయ్యో! ఈ ప్రజలందరూ ఏమై పోతారు?" అని అర్జునుడు లోకం కోసం ఏడ్చాడు. ఆ

srimmagaru.com

ఏడుపులో నుంచే అర్జునుడు జ్ఞాని అయ్యాడు. ఆ జ్ఞానము అతని హృదయములో నుంచే పుట్టినది. అర్జునుడికి శోకము వస్తే అది యోగమైనది. కాని మనకు శోకము వస్తే రోగము వస్తున్నది - ఎందుచేత? అర్జునుడు లోకం కోసము ఏడ్చాడు, మనము స్వార్థం కోసం ఏడుస్తున్నాము - అందుచేత!

15. సోదర మహాశయులారా! అర్జునుడు చేసు కొన్న పుణ్యం ఏమిటంటే భగవంతుడే స్వయముగా అతనికి గురువయ్యాడు.

16. విభూతి యోగములో భగవంతుడు "నేను అందరి హృదయములలో ఆత్మగా ప్రకాశిస్తున్నా"నని ముందుగా చెప్పాడు. మిగిలినవన్నీ రూపదృష్టికి అలవాటు పడిన మనకు అర్థమగుట కోసం చెప్పాడు.

17. గీతలో భగవంతుడు "పని చేయి - కాని ఫలితాన్ని ఆశించకు" అని చెప్పాడే గాని, "ఫలితాన్ని ఇవ్వను" అని మాత్రమూ ఎక్కడా చెప్పలేదు. ఎవ్వడైతే పనిచేస్తూ ఫలితాన్ని ఆశించడో ఆ హృదయములో ఈశ్వరుడు ప్రతి ష్ఠింపబడతాడు. అంతకంటే సాధించదగినది ఏమున్నది ఈ లోకంలో?

18. "ఓ అర్జునా! ఈ లోకంలో ఎవ్వరూ నా మాయను దాటలేరు. నేను ఎవ్వరికైతే తెలియబడాలని అనుకొన్నానో వారికే తెలియబడతాను" అన్నాడు పరమాత్మ - ఎందుచేత? మాయ పరమాత్మని చేతిలో ఉంటే - మాయ చేతిలో మనమున్నాము. అందుచేత పరమాత్మ

srimmagaru.com

పాదాలను ఆశ్రయించినవాడికే మాయ దారినిస్తుంది.

19. సోదర మహాశయులారా! "బ్రహ్మ విద్య వల్ల మీకు ఇప్పుడే ఇక్కడే ఆత్మ దర్శనమిస్తుంది" అని వాసుదేవ స్వామి 9వ అధ్యాయములో "ప్రత్యక్ష అవగమం" అని వ్యాఖ్యానము చేసి చెప్పినప్పటికీ ఆ వ్యాఖ్యానాన్ని మీరు ఎందుకు నమ్మరు? "అన్ని ధర్మములు విడిచి, నన్ను శరణు వేడిన వాడిని సమస్త పాపముల నుంచీ విడుదల చేసి, మోక్షాన్ని ప్రసాదిస్తాను" అని పరమాత్మ చెబితే ఆ మాటలు మీరు ఎందుకు విశ్వసించలేకపోతున్నారు?

20. ఈశ్వర కృప, గురు కృప, శాస్త్ర కృప, కాల పరిపక్వము సమకూడనిదే జ్ఞానము కలుగనే కలుగదు.

21. గీతలో భగవంతుడు చేతినిండా పని కావలసిన వాడికి కర్మ యోగము చెప్పాడు. మాటలాడితే ఆవేశపడే వాడికి భక్తి యోగము చెప్పాడు. ప్రతిమాటకు హేతువు (రీజన్) అడిగేవాడికి జ్ఞాన యోగము చెప్పాడు. ఈ యోగములన్నిటి యొక్క గమ్యము శ్రీ రమణాచార్యుడు చెప్పిన "నేనెవడను?" తెలుసుకొని ఆత్మను దర్శించడానికే!

22. "కామ, క్రోధ, లోభములు" మూడూ నరకానికి పెద్ద గేట్లు అని పరమాత్మ చెప్పాడు.

23. జ్ఞాని ఒక్కడే తన స్వరూపాన్ని పొందుతాడని, జ్ఞానముతో సమానమైన వస్తువు ఈ లోకంలో లేదని, మంచి చేసిన వాడికి దుర్గతి లేదని, సర్వజనుల్ని యంత్రముల మాదిరిగా ఆడిస్తున్నానని గీతలో పరమాత్మ చెప్పాడు.

srimannagaru.com

24. గీతలో భగవంతుడు స్థితప్రజ్ఞ లక్షణాలు, దైవీ గుణాలు గురించి చెప్పాడు. హృదయ దౌర్బల్యం పరమ నీచమని, నీచుల్ని నికృష్ట జన్మలలోకి యిసుకను విసిరినట్లు విసిరి వేస్తానని చెప్పాడు. ఈ లోకము అనిత్యము, అశాశ్వతమని; అది దుఃఖాలయమని చెప్పాడే గాని ఈ లోకాన్ని దేవాలయము అని మాత్రము చెప్పలేదు. "శరీరము పుడుతుంది - మరణిస్తుంది. కాని ఆత్మ పుట్టదు - అది మరణించదు" అని చెప్పి ఊరుకోలేదు. "ఆ ఆత్మవు నీవే" అని కూడా చెప్పాడు. అయితే మనము "ఆత్మ" అని అనుకొంటున్నామా - లేక శరీరమని అనుకొంటున్నామా?

25. సోదర మహాశయులారా! వాసుదేవస్వామిని శరీర మాత్రుడిగా తలచి మనము గీతను చదివినంత కాలము గీత మనకు అర్థము కాదు. భగవంతుడు వేరు - భగవద్గీత వేరు కాదు. "మనుష్యులందరూ 'దేహ మాత్రులం' అనుకొంటూ, నన్ను కూడా దేహానికే పరిమితం చేసి, నన్ను అవమాన పరుస్తున్నారు" అన్నాడు పరమాత్మ.

26. అద్దములో మన ముఖమును చూసుకొని దానిని శుభ్రము చేసుకొంటున్న రీతిగా, గీతాశాస్త్రము ను ఆధారముగా చేసుకొని మన మనస్సులోని కల్మషాన్ని తొలగించుకోవాలి. గీత ఉపదేశ గ్రంథము. మన మనస్సుల్ని నానబెట్టుకొనడానికి గీత పనికి వస్తుంది. గీతలోని బోధను ఆధారముగా చేసుకొని జీవిస్తే మానవునిలోని లోపాలు, పాపాలు వాటంతట అవే కాలి బూడిదైపోతాయి.

27. భగవంతుడు తనను ప్రేమించమని, స్మరించ

srimamagaru.com

మని, విశ్వసించమని చెప్పాడు - ఆయనకు ఏమి కలిసి వస్తుందని అలా చెప్పాడు? సోదర మహాశయులారా! కేవలము మన మీద ప్రేమవల్ల, కరుణ వల్ల - మనకు కలిసి వస్తుంది గాబట్టే అలా చెప్పాడు. "ఎంతటి దురాచారుడైనప్పటికీ, తన ఉనికి పట్ల విశ్వాసము ఉన్న వాడిని ఉద్ధరించే తీరతా"నని పరమాత్మ ప్రమాణము చేసి చెప్పాడు.

28. ప్రియమైన ఆత్మ బంధువుల్లారా! పని మీ చేతులలో వుంది - కాని ఫలితము మాత్రము ఈశ్వరుడి చేతులలో ఉంది. కనుక మీ చేతులలో ఉన్న పనిని మీరు శ్రద్ధగా, నిస్వార్థముగా చేస్తే - తగిన ఫలితాన్ని ఈశ్వరుడు తప్పక ఇస్తాడు, ఇస్తాడు, ఇస్తాడు! పరమాత్మ కృతఘ్నుడు కాదు - కృతజ్ఞుడు! సోదర మహాశయులారా! నా మాటలు నమ్మండి - కర్తృత్వము ఉన్న పని మిమ్మల్ని బంధిస్తుంది. కర్తృత్వము లేని పని మిమ్మల్ని విడుదల చేస్తుంది. మీలో ఆత్మగా ప్రకాశిస్తున్న వాసుదేవస్వామిని మీరు హృదయ పూర్వకంగా ప్రేమిస్తే - వాసుదేవస్వామి మీ మనస్సులను శుద్ధి చేస్తాడు. మీ బుద్ధికి పదును పెడతాడు. మీలో ప్రకాశిస్తున్న ఆత్మను మీకు చూపిస్తాడు - కాని మీరు ఆయనకు చెల్లించవలసినది భక్తి - ఆయన ఇస్తాడు మీకు ముక్తి! అంతకంటే మీరు పొందదగినది ఏమున్నది ఈ లోకములో? పరమాత్మను మీరు నమ్మితే సొమ్ము - నమ్మక పోతే దుమ్ము. పరమాత్మతో స్నేహము చేసేవాడికి పరమాత్మ తెలియబడతాడు! కాని, మీరు లౌకికులతో స్నేహం చేస్తున్నారు గాని, పరమాత్మతో ఎప్పుడైనా స్నేహం చేసారా?

srimannagaru.com

పరమాత్మ నిషిద్ధ కర్మలు చేస్తే మీకు దుఃఖము వస్తుంది కాబట్టి చేయవద్దని చెప్పాడు. మీ మేలుకోరి చెప్పిన మాటల్ని కూడా మీరు పాటించలేరా? పరమాత్మ ప్రేమ మయుడు. మీ భార్యగాని, భర్తగాని, బిడ్డలుగాని, బంధువులుగాని మీపై చూపే ప్రేమ పరమాత్మ ప్రేమలో కోటవ వంతు కూడా వుండదు.

29. సోదర మహాశయులారా! చివరిసారిగా ఒక్కమాట చెబుతున్నాను - భగవద్గీత కూడా ఒక వేదవే! సాక్షాత్తు భగవంతుని నోటిలోనుంచి వచ్చిన మాటలే భగవద్గీత. భగవంతుణ్ణి గురించి చెప్పగల సమర్థత మనలో ఎవరికుంది? ఆయన్ని గురించి ఆయనే చెప్పక పోతే మనకు అర్థము కాదు కాబట్టి మన మీద ప్రేమ వల్ల తన అభిమానాన్ని కూడ చంపుకొని, ఆయన్ని గురించి ఆయనే చెప్పకున్నాడు - ఎందుచేత? ఆయన ఔన్నత్యము మనకు తెలిస్తేనే గాని మనకు ఆయన మీద ప్రేమ, గౌరవము కలుగదు కాబట్టి ప్రేమలేని హృదయాలు - దేవుడు లేని ఆలయాలు.

30. త్యాగికాని వాడు గీతను చదివినా అది అర్థము కాదన్నారు శ్రీ రామకృష్ణ పరమహంస!

31. నుదుటి గీత బాగున్నవాడికే ఈ భగవద్గీత చేతికి వస్తుంది అన్నారు శ్రీ మళయాలస్వామివారు.

srimmagaru.com

# 4. గురువు

గురువు - ఈశ్వరుడు - ఆత్మ ఒక్కటే - అవి వేరు కాదు. మీ స్వరూపమైన ఆత్మే ఒక ఆకృతి ధరించి, గురు రూపంలో వచ్చి మీ ప్రారబ్ధ వాసనలను పలుచ బడేటట్లు చేసి, మీ మనస్సును అంతర్ముఖ పరుస్తుంది. అంతర్ముఖమైన మనసునకుగాని ఆత్మ సౌందర్యం తెలియదు. మీ గురువును మీరు ప్రేమిస్తే - మీకు తెలియకుండానే మిమ్మల్ని మీరు ప్రేమించుకొంటున్నట్లేనన్న మాట!

2. ఈశ్వరుడు ఈ సృష్టిని సృష్టించి గాలికి విడిచి పెట్టలేదు - ఎలా జీవిస్తే జ్ఞానము కలుగుతుందో కూడా చెప్పాడు. అందుకే ఈశ్వరుడు మనకు "ఆది గురువు".

3. ఆత్మను దర్శించినవాడే గురువు శబ్దానికి అర్హుడు - ఆత్మను దర్శించినవాడికి అంతటా ఆత్మే కనిపిస్తుంది.

4. మీ స్వరూపము దగ్గరకు మిమ్మల్ని తీసుకొని వెళ్ళేవాడే మీకు నిజమైన గురువు. గురువును శరీరానికి మీరు పరిమితము చేయకండి. జనన మరణ చక్రములో నుంచి జీవుణ్ణి రక్షించే వాడు ఒక్క గురువు మాత్రమే!

5. ఎవరి ముఖము చూస్తే మీ మనస్సు అంతర్ముఖం అవుతుందో అతడే మహాత్ముడు - అతడే మీకు గురువు. గురువు మీకు చేసే మొదటిపని, మధ్యపని, చివరిపని, మీ మనస్సును అంతర్ముఖం చేయుటే. ఆత్మను విడిచి, అన్యము చెప్పేవాడు గురువు కాదు - రాక్షసుడు.

srimmagaru.com

6. మీరు అనేక జన్మల తరబడి తొలగించుకోలేని ప్రారబ్ధ వాసనలను, గురువు తన అనుగ్రహంతో క్షణములో తొలగించగలడు. గురువు యొక్క అనుగ్రహంతో సమాన మైనది వేరొకటి ఈ విశ్వంలో లేదు. ఈ లోకములో ఎంతో మంది గురువులు ఉండవచ్చును - కాని, జ్ఞాని అయిన వాడు మీకు గురువు అయితే, మిమ్మల్ని మీ గమ్యం చేరుస్తాడు. ఆత్మను దర్శింపజేస్తాడు.

7. "నేను, నాది" అనేవి రెండూ పెద్ద బండరాళ్ళు. గురువు సహాయము లేకుండా అవి బయటకి పోవు. "నేను" అంటే అహంకారం, "నాది" అంటే మమకారం. ఈ 'కారం' ఉన్నంత కాలం మనిషి పవిత్రుడు కాలేడు - ప్రకృతి వాడిని విడిచి పెట్టదు.

8. గురువు మీకు చేసే సహాయము లోపల - అది మీ కొలతలకు అందేది కాదు. మీరు చేసే సాధనల కంటే గురువు మీకు ఇచ్చే అనుగ్రహం ఎక్కువగా పనిచేస్తుంది. జన్మ జన్మలకు మీ వెంట ఉండి, మిమ్మల్ని రక్షించేది మీ గురువు ఒక్కడే! మీ గురువు అడ్రను మీకు తెలియదు - కానీ మీరు ఎక్కడ ఉన్నా, ఏ జన్మలో ఉన్నా మీ అడ్రస్సు మాత్రము మీ గురువుకు తెలుసు. మీరు గమ్యము చేరే వరకూ మిమ్మల్ని మీ గురువు విడిచి పెట్టడు.

9. బాహ్య గురువు అబద్ధం అయినప్పటికీ అవసరమే. ఒకవేళ ఈశ్వరునికే గనుక కోపం వస్తే మీ గురువు మిమ్మల్ని రక్షించగలడు. కాని, మీ గురువుకు కోపం వస్తే, ఆ ఈశ్వరుడు కూడా మిమ్మల్ని రక్షించలేడు. గురువు దగ్గర

srimmagaru.com

విషయము తెలవాడే శ్రవణం చేయగలడు. శ్రవణం చేస్తేనేగదా మీకు ఏది కావాలో, ఏమి సాధించాలో తెలిసేది?

10. ప్రియమైన ఆత్మ బంధువుల్లారా! తల్లి ఋణము తీర్చుకోవచ్చును, తండ్రి ఋణము తీర్చుకోవచ్చును, బడిలో పాఠాలు చెప్పిన గురువు ఋణము తీర్చుకోవచ్చును. కానీ మన స్వరూపాన్ని మనకు పట్టి ఇచ్చే గురువు ఋణము మాత్రం తీర్చుకోలేము. గురువును మించిన దైవం లేదు - లేదు - లేదు.


11. "గురుబ్రహ్మా, గురువిష్ణు, గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మా" అని మన వేదాలు చాటుతున్నాయి.

12. భగవద్గీతలో భగవంతుడు "చివరి క్షణంలో నన్ను స్మరించినా మీకు మోక్షము ప్రసాదిస్తాను" అని వాగ్దానము చేసాడు. కాని మనిషి మరణించేటప్పుడు హృదయములో దాగివున్న వాసనలు - ఒక్కసారిగా మెదడులో విజృంభిస్తాయి. అప్పుడు జీవితం పొడుగునా ఏ విషయముల వెంబడి ఆ జీవుడు తిరిగాడో ప్రాణ ప్రయాణ కాలమందు ఆ విషయములే జ్ఞప్తికి వస్తాయి తప్ప భగవంతుణ్ణి స్మరించలేడు. ఆ చివరితలంపే ఆ జీవుని మరుజన్మకు కారణమౌతుంది. కాని - మనలో పవిత్రత ఉంటే, మన శరణాగతే గనుక నిజమైతే, గురువు మనకు చేసే సహాయం ఇక్కడ ఒకటి ఉంది! ప్రాణప్రయాణ కాలమందు సద్వాసనలతో గూడిన స్థితిని మీకు కలుగజేసి తద్వారా మీకు ఉత్తమమైన మరుజన్మ వచ్చేటట్లుగా గురువు మీకు సహాయ పడతాడు. ఇంతకంటే మహోన్నతమైన

srimmagaru.com

ఉపకారం ఏముంటుంది ఈ సృష్టిలో?

13. భగవంతుడిని గురు రూపముగా ఆరాధించుట కష్టము. అందువలన భగవంతుడే మానవ రూపము ధరించి భూమి మీదకు వస్తాడు. భగవంతునిలో పొంగిన కరుణే సద్గురు శ్రీ రమణస్వామి రూపము ధరించినది.



srinannagaru.com

# 5. ఆత్మ

మీ స్వరూపమే ఆత్మ! ఆత్మ, ఈశ్వరుడు వేరుకాదు. జ్ఞాని ఆత్మ అంటాడు - భక్తుడు భగవంతుడు అంటాడు. అంతటా వ్యాపించినది ఆత్మ ఒక్కటే - అది మీరై ఉన్నారు. మీకంటే భిన్నంగా వేరొకటి లేదు - వేరొకటి లేనప్పుడు మీకంటే ఎక్కువని, తక్కువని ఏముంటుంది?

2. ఆత్మ 'సత్ చిత్ ఆనంద' స్వరూపం. సత్ అంటే ఎల్లప్పుడూ ఉండేది (Existance). చిత్ అంటే జ్ఞానము (Knowledge). ఆనందం అంటే ఆనందము (Bliss).

3. ఆత్మ సుఖ స్వరూపము, శాంతి స్వరూపము, కాంతి స్వరూపము, సత్య స్వరూపము, ఆనంద స్వరూపము, జ్ఞాన స్వరూపము.

4. మీ స్వరూపమే ఆత్మ. మీ స్వరూపమే దేవుడు, మీ స్వరూపమే కుండలినీ శక్తి. మీ స్వరూపమే ఏసుక్రీస్తు చెప్పిన స్వర్గ రాజ్యము. ఆత్మకు మించిన సౌందర్యం గాని, ఆత్మకు మించిన సత్యంగాని లేదు. మీకు ఆత్మ రుచి ఒక్కసారి దొరికిన తరువాత మీ ఇష్టదైవం వచ్చి మీ ముందు నిలచినా మీకు చూడాలని కూడా అనిపించదు - అట్టి ఆత్మ వైభవం!

5. మీ హృదయములో ప్రకాశిస్తున్న ఆత్మ ఒక్కటే సత్యం - సత్యానికి మించిన దేవుడు లేడు. సత్యానికి మించిన మతం లేదు, సత్యానికి మించిన జాతిలేదు. మీ ఇంద్రియాలను లొంగదీసే శక్తి ఆత్మకున్నది. మీ

srinannagaru.com

మనస్సును లొంగదీసే శక్తి ఆత్మకున్నది. మీ ప్రారబ్ధాన్ని లొంగదీసే శక్తి ఆత్మకున్నది. కాని మీరు హృదయపూర్వకంగా ఆత్మను కోరుకుంటున్నారా? మీరు కోరుకుంటేనే గదా మీకు ఆత్మ దర్శనమిచ్చేది?

6. "నేను" ఆత్మ - "నేను" అనే తలంపు అహంకారం. "అహంబ్రహ్మాస్మి" అంటే నేను బ్రహ్మ స్వరూపుడనని అర్థం. "నేను" అంటే మీ అందరి అనుభవంలో న్ను పరిమితమైన నేను మాత్రం కాదు - మీ స్వరూపమైన "నేను" - అంటే ఆత్మ!

7. ఆది గురువు దక్షిణామూర్తి అంతటివాడే ఆత్మ స్వరూపాన్ని మాటలలో చెప్పలేక మౌనము వహించాడు. దక్షిణామూర్తి అంటే - దక్షిణ+అమూర్తి = దక్షిణామూర్తి! దేహములోని కుడి భాగమును దక్షిణ భాగమని అంటారు. ఆ దక్షిణ భాగములో మన హృదయస్థానమున్నది. అమూర్తి అంటే - మూర్తి లేనివాడు - అంటే రూపములేనివాడు. కనుక, దేహములో దక్షిణ భాగమునందున్న హృదయ స్థానమందు రూపరహితముగా ఉన్నవాడు దక్షిణామూర్తి - అంటే ఆత్మ!

8. మీలో ప్రకాశిస్తున్న ఆత్మ కోటిమంది సూర్యుల కంటే కూడా కాంతివంతమైనది. దాన్ని ఈ మాంసమయ నేత్రాలు చూడలేవు. మీ హృదయములో ప్రకాశిస్తున్న ఆత్మను చూచుటకు - మీకు ఓర్పు కావాలి, నేర్పు కావాలి, వినయము కావాలి, విశ్వాసము కావాలి. కాని సూర్యుణ్ణి మబ్బు కప్పినట్లు - మీలోని అహంకారమనే మబ్బు, మీ

srimmagaru.com

ఆత్మను కప్పివేస్తున్నది. ఈ అహంకారాన్ని శరీరం ఉండగానే ఎవడు చంపుకుంటాడో - వాడికే ఆత్మ దర్శనమిస్తుంది.

9. మన ఆత్మే నిజమైన అరుణాచలం! ఆత్మకు చావు లేదు - అందుకే ప్రతీ జీవుడు చావకూడదని అనుకుంటాడు. ఆత్మ స్వతంత్రమైనది - అందుకే ప్రతీ జీవుడు స్వేచ్ఛను కోరుకుంటాడు. ఆత్మ ప్రేమ స్వరూపం - అందుకే ప్రతీ జీవుడు తనను తాను ప్రేమించుకుంటాడు. ఆత్మ సుఖ స్వరూపం - అందుకే ప్రతీ జీవుడు సుఖాన్ని కోరుకుంటాడు. ఆత్మకు దుఃఖము లేదు - అందుకే ఏ జీవుడూ దుఃఖాన్ని కోరుకోడు.

10. కరెంటు (విద్యుత్) మన కళ్ళకు కన్పించదు - అంతమాత్రముచేత మనము లేదనగలమా? అదే విధము గా ఆత్మ మన కంటికి కన్పించనంత మాత్రముచేత లేదను కోవద్దు. కరెంటు తీగకు బల్బును తగిలిస్తే, దాని శక్తి మీకు వ్యక్తమౌతుంది. అదే విధముగా ఆత్మ శక్తిని వ్యక్తం చేయుటకే శ్రీరామచంద్రుడు, శ్రీకృష్ణ పరమాత్మ లాంటి కారణ జన్ములు జన్మించారు. అంత మాత్రముచేత ఆత్మ ఆ దేహాలకే పరిమితం అనుకోవద్దు. కరంటుతీగకు 100 కాండిల్ బల్బును తగిలిస్తే దానికి సరిపడిన కాంతినే ఇస్తుంది. 1000 కాండిల్ బల్బును తగిలిస్తే దానికి సరి పడిన కాంతినే ఇస్తుంది. దానికి పరిమితం ఎక్కడవుంది? అదేవిధముగా ఈ ఆత్మ శక్తికూడా అనంతమైనది. దానికి పరిమితులు లేవు.

11. "ప్రారబ్ధము, కర్మ" అనేది మనస్సుకు, దేహానికే

srimmagaru.com

పరిమితము గాని - వాటితో ఆత్మకు ఎట్టి సంబంధము లేదు. మనము చేసే ప్రతీ పనికి సూర్యుడు సాక్షిగా ఉన్నాడు. మనము చేస్తున్న కర్మ భౌతికమైన ఆ సూర్యునికే అంటదు. అటువంటప్పుడు ఆ సూర్యునికే కాంతినిస్తున్న ఆ అభౌతికమైన ఆత్మను ఎలా తాకగలుగుతుంది? ఆత్మ ఒక్కటే చైతన్య వస్తువు - మిగిలినదంతా జడమే! మీరు ఆత్మను తెలుసుకోవాలని ఎంత తపన పడుతున్నారో - మీకు తెలియబడాలని అంతకంటే ఎక్కువగా ఆత్మ మీ కోసము ఎదురుచూస్తున్నది.

12. ఆత్మ చైతన్యవంతమైనది. ఆత్మకు శరీరం అక్కరలేదు - అహంకారానికి శరీరం కావాలి. జీవితం పొడుగునా అణకువగా, వినయముగా, జాగ్రత్తగా ఎవడు జీవిస్తాడో వాడికే ఆత్మ తెలియబడుతుంది.

13. సోదర మహాశయులారా! మీరు బాహ్యంగా మైళ్ళ దూరం ప్రయాణం చేయుటకంటే - ఒక్క అంగుళం మీ హృదయములోనికి దిగండి - ఆత్మ యొక్క తేజస్సు మీకు తెలుస్తుంది. మీరు నిజాన్ని (ఆత్మను) ప్రేమించండి. మీకు నిజం తెలుస్తుంది. ఆత్మ తెలియనివాడు ఎన్ని శాస్త్రములు చదివినా వాడికి ఏమీ తెలియదు. ఆత్మ తెలిసిన వాడికి శాస్త్రముతో పనిలేదు.

14. జ్ఞాని కాని వాడికి, త్యాగి కాని వాడికి ఆత్మ దర్శనమివ్వదు. మీ హృదయములో ఉన్న దోషమే, పాపమే మీకు ఆత్మ వైపు దారి చూపుట లేదు. ఒక్క దుర్గుణము మీలో ఉన్నప్పటికీ అది మీరు ఆత్మను తెలుసు కోకుండా

srimamagaru.com

అడ్డు పడుతుంది. బలహీనులకు, బద్ధకస్తులకు ఆత్మ తెలియబడదు. జన్మల తరబడి ఇంద్రియములతో భోగములను అనుభవిస్తూ, ఆత్మను విడిచి మీరు చాలా దూరం ప్రయాణం చేసారు. మరల సాధనలు చేసి వెనుకకు అంతదూరం ప్రయాణం చేస్తేనేగాని మీకు ఆత్మ తెలియబడదు.

15. ఆత్మను మీరు చూడలేరు - మీరు పవిత్రులైతే ఆత్మే మీకు దర్శనమిస్తుంది. ఒక్కసారి ఆత్మ సుఖము మీరు రుచి చూసే వరకు - ఈ విషయ వాసనలు మిమ్మల్ని విడిచి పెట్టవు - మీరు ప్రకృతిలోనుంచి బయట పడలేరు. ఎవడైతే ఆత్మను గురించి అన్వేషిస్తున్నాడో వాడికే ఆత్మ తెలియబడుతుంది. ఆత్మ సత్యం. ఈ దేహం జడము. ఆత్మ యొక్క చైతన్యము వలననే ఈ దేహము పనిచేస్తు న్నది. మీలోనున్న శక్తిని మీరు నూటికి నూరుపాళ్ళూ ఉపయోగిస్తేనే ఆత్మ మీకు తెలియబడుతుంది. మీ లక్ష్యం ఆత్మ వైపు పెట్టుకుంటే - మీరు ఇహలోకములోను, పర లోకములోను సుఖపడతారు, మీ దేహ ప్రారబ్ధాన్ని మీరు సంతోషంగా భరించగలుగుతారు, మీ అవసరాలు కూడా నెరవేరుతాయి, మీకు ఆత్మ తెలుస్తుంది. సంతుష్టిలోనే సుఖం ఉంది - కాని ఆత్మను దర్శించే వరకూ ఏ జీవుడూ సంతుష్టిపడలేడు.

16. మీరు ఏ రూపాన్ని పూజించినా, ఏ నామాన్ని జపించినా కోటి సంవత్సరముల తరువాతనైనా మీరు రావలసినది ఆత్మ దగ్గరికే! మరి అటువంటప్పుడు - ఈ

srimmagaru.com

జన్మలోనే, ఈ రోజునే మీ లక్ష్యాన్ని ఆత్మవైపుకు ఎందుకు గురి పెట్టకూడదు?

17. మీ ఇష్టదైవాన్ని మీరు స్మరణ చేయగా, చేయగా మీ మనస్సు ఏకాగ్రమై అన్ని తలంపులతోపాటు ఆ తలంపు కూడా రాలిపోయి - ఆత్మ మీకు దర్శనమిస్తుంది.

18. సోదర మహాశయులారా! ఆరోగ్యము చెడిపోతే కంగారుపడే జీవుడు ఉన్నాడు గాని - ఆత్మ తెలియలేదని బాధపడే జీవుడు ఉన్నాడా? మీ సంసారం కోసం మీరు కడవల కొలదీ కన్నీరు కారుస్తున్నారే - కనీసం ఆ కన్నీళ్ళలో సగం మీరు ఆత్మ కోసం ఖర్చుపెడితే ఆత్మ మీకు దర్శన మిస్తుంది.

19. ఆత్మను నాలుగు భాగాలుగా విభజిస్తే - మీ కళ్ళకు కన్పించే ఈ లోకాలన్నీ కలిపినా అది ఆత్మలో ఒక వంతు మాత్రమే! సాపేక్షిక జ్ఞానములో ఎంతో కొంత అజ్ఞానము ఇమిడి ఉంటుంది. అజ్ఞానమున్న చోట మార్పు తప్పదు. మార్పులేనిది ఆత్మ ఒక్కటే - అదే శుద్ధ జ్ఞానము!

20. అవసరాలు వేరు - కోరికలు (భోగాలు) వేరు. తమ అవసరాలకు సరిపడా సంపాదించుకుంటూ, మిగిలిన కాలాన్ని ఆత్మ కోసం ఖర్చు పెట్టేవాడికే ఆత్మ తెలియ బడుతుంది. మీరు అవసరాల కోసం జీవిస్తున్నారో-భోగాల కోసం జీవిస్తున్నారో మీకు తెలియదా? మీకు తెలియక పోయినా మీలో న్న ఆత్మకు తెలియదా? మీ ధనమువల్ల, చదువువల్ల మీరు గర్వపడుతుంటే మీకు ఆత్మ ఎలా తెలుస్తుంది? మీ ఐశ్వర్యాలను చూసుకొని మీరు పొంగి

srinannagaru.com

పోతుంటే మీ హృదయంలో ఆత్మకు చోటు ఎక్కడ వుంది? నీటిలోన్న వస్తువును బయటకు తీయుటానికే మీ శ్వాసను, నోటిని బంధించి నీటిలో మునుగుతున్నారే - మరి మీ హృదయాంతరాలలో దాగి వున్న ఆత్మను సాధించుటకు మీ మనస్సును, శ్వాసను, మాటను, ఇంద్రియాలను బంధించి మీ హృదయములోనికి దిగ నక్కరలేదా? మీ బట్టకంటే మీ దేహము, మీ దేహము కంటే మీ మనస్సు, మీ మనస్సు కంటే మీ బుద్ధి, మీ బుద్ధి కంటే ఆత్మ ఎక్కువ కాదా?

21. సత్యము (ఆత్మ) తెలియాలంటే "రీజన్" ఎంత ముఖ్యమో - "విశ్వాసము" కూడా అంతే ముఖ్యము. కానీ ఆత్మ మీద విశ్వాసము ఎందరికుండి? రజోగుణము, తమో గుణమున్న వారు - ఆత్మను గురించి శ్రవణము చేయలేరు. శాంతముగా ఉండలేరు. శ్రవణము చేస్తేనే గదా శ్రద్ధ కలిగేది! శ్రద్ధలేని వాడికి విశ్వాసము ఎలా కుదురుతుంది?

22. భగవద్గీతలో కృష్ణుడు చెప్పినా, వేదాలలో ఋషులు చెప్పినా - ఆత్మ హృదయంలో ఉన్నదనే చెప్పారు గాని పుస్తకాలలో ఉన్నదని ఎక్కడా చెప్పలేదు. కాని బహిర్ముఖ దృష్టికి అలవాటు పడిన మనము ఆత్మ కొరకు హృదయములో వెదుకుట మానివేసి పుస్తకాలలో వెదకుతున్నాము. మీరు పుస్తకాలు చదవండి - నేను కాదనుట లేదు. కాని, పుస్తకాలు చదివితే మీకు పాండిత్యము వస్తుందే గాని, ఆత్మ తెలియబడుతుందని భగవంతుడు

srimmagaru.com

చెప్పలేదు. "నేను నీ హృదయములో ఆత్మ రూపంలో ప్రకాశిస్తున్నాను. లోపలికి దిగి అక్కడ వెదకితే నేను తెలియ బడతాను" అని చెప్పాడు. భగవంతుణ్ణి తెలుసు కొనుట కోసమే మనం ఈ లోకం లోనికి వచ్చినది. వచ్చిన పనిని మనము మరచిపోకూడదు. బహిర్ముఖ దృష్టికి అలవాటు పడిన మానవ మానసాన్ని ఆత్మ వైపునకు గురి పెట్టటానికే శ్రీ రమణావతారం ఈ భూమి మీద అవత రించినది.

23. సినిమా బొమ్మలకు తెర ఎలా ఆధారమో, అదే విధముగా ఈ సృష్టికి ఆత్మే ఆధారము! మితాహారము, మిత భాషణ, మిత నిద్ర - ఆత్మను దర్శించడానికి సహకరిస్తాయి.

24. సోదర మహాశయులారా! ఎవరైనా చిన్నమాట అంటే ఆ మాటనే భరించలేని మీరు, ఆత్మను ఎలా భరించ గలరు? సినిమాల్లోను, ఈ లోకములోను మీకు కన్పిస్తు న్నది ప్రేమ కాదు - అది ఫీలింగ్! ఫీలింగ్ వల్ల మీకు మోహం కలుగుతుంది. అది మిమ్మల్ని బంధిస్తుంది. కాని నిజమైన ప్రేమ ఒక్క ఆత్మలోనే ఉంది. అది మీకు శక్తినిచ్చి మోహములో నుంచి మిమ్ములను విడుదల చేస్తుంది.

25. ఆత్మను "సాక్షి సాక్షి" అని అంటున్నారు - ఆత్మ కంటే భిన్నముగా వేరొకటి లేనప్పుడు ఆత్మ దేనికి సాక్షిగా ఉంది? - అని ప్రశ్నించారు శ్రీ రమణ స్వామి. మీరు ప్రకృతిని దాటాలి, దేవతలను దాటాలి. లోకాలను దాటాలి, ఈ జీవ లక్షణాల నన్నింటినీ దాటాలి - అప్పుడు గాని ఆత్మ

srimmagaru.com

లోని అందాలు మీకు తెలియవు.

26. ఆత్మ హేతువాదానికి అతీతమైనది కావచ్చును - కాని విరుద్ధము మాత్రము కాదు. ఎందుచేతనంటే - ఎంతగానో అభివృద్ధి చెందినదని చెప్పుకొంటున్న మన విజ్ఞానము (సైన్సు) ఈ రోజు వరకు ప్రకృతికి ఆధారమైన పంచ భూతములు ఎలా ఏర్పడినవో కూడా తెలుసుకోలేక పోయింది - ఇక ఆత్మను గురించి ఎలా తెలుసుకో గలుగుతుంది?



srimmagaru.com

# 6. జ్ఞాని

జ్ఞానము కలవాడు జ్ఞాని! వాడే ఋషి! జ్ఞానులు రెండు రకాలు - 1. ఆత్మను దర్శిస్తారు, కాని ఆ అనుభూతి ఎదుటివారికి చెప్పలేరు, 2. దర్శించి, ఆ ఆనందాన్ని అనుభవిస్తూ ఎదుటివారికి బోధించగలరు. వీరు ప్రవచిస్తారు కాబట్టి వీరిని ప్రవక్తలని, ఆచార్యులని అంటారు.

2. మనో మూలాన్ని తెలుసుకున్నవాడు జ్ఞాని అవుతాడు. ప్రకృతి మూలాన్ని తెలుసుకున్నవాడు సైంటిష్టు (శాస్త్రజ్ఞుడు) అవుతాడు. ఈ లోకములో సంభవించే సంఘటనలకు సైంటిష్టు చలిస్తాడు - కాని జ్ఞాని చలించడు. దానికి కారణం జ్ఞాని తనకంటే భిన్నంగా ఈ లోకాన్ని చూడడు.

3. సత్యవస్తువును దర్శించిన వాడే సత్పురుషుడు (జ్ఞాని). ఎవరి సన్నిధిలో మీ మనస్సు, మీ ఇంద్రియాలు, మీ హృదయము చల్లబడతాయో వాడే సత్పురుషుడు.

4. తనను (తన స్వరూపాన్ని) తాను తెలుసుకున్న వాడే జ్ఞాని. జ్ఞాని కళ్ళు చనిపోయిన గొర్రె కళ్ళులాగా వుంటాయి. జ్ఞానికి, అజ్ఞానికి ఒక్కటే తేడా! జ్ఞానికి తాను ఆత్మని, తనకూ ఒక దేహముందని తెలుసు. అజ్ఞాని నేను దేహాన్ని! నాకు ఒక ఆత్మవుంది అనుకుంటాడు. సూర్యుడికి చీకటి తెలియదు - జ్ఞానికి దుఃఖము తెలియదు. దుఃఖానికి మూలము మనలోని రాగద్వేషాలే! వాటిని జయించిన వాడే జ్ఞాని. జ్ఞాని శరీరం ఒక దేవాలయం. దానిని రక్షించే

srimannagaru.com

భారము ఈశ్వరుడే చూసుకుంటాడు.

5. జ్ఞాని ఆత్మ స్వరూపి. మల్లెపూవుల సన్నిధిలో మన ప్రయత్నముతో పని లేకుండానే వాటి పరిమళము మనకు వెదజల్లబడుతుంది. అదేవిధముగా జ్ఞాని సన్నిధిలో శాంతి, కాంతి నిండి ఉంటాయి - జ్ఞానిని దర్శించినంత మాత్రము చేతనే మనకు సద్బుద్ధి కలగాలని, మనల్ని మనము సంస్క రించు కోవాలని అనిపిస్తుంది. పురాణ కాలము తరువాత జ్ఞాన మార్గమును బోధించిన వారిలో ముఖ్యులు ముగ్గురు - 1. గౌతమ బుద్ధుడు, 2. ఆదిశంకరాచార్యులు, 3. భగవాన్ శ్రీ రమణ మహర్షి

6. జ్ఞాన మార్గములో పయనించే వ్యక్తి ఈ సృష్టిలో ఏ వస్తువూ తనది కాదనుకుంటాడు - కర్మ మార్గములో పయనించే వ్యక్తి ఈ సృష్టిలో ప్రతి వస్తువూ తనదేననుకుంటాడు.

7. కాలాన్ని, కామాన్ని జయించినవాడే జ్ఞాని కాగలడు. ఆత్మ కోసం తనను తాను వదులకున్నవాడే జ్ఞాని కాగలడు. ప్రతీ రాజూ జ్ఞాని కాడు - కాని జ్ఞానైన వాడు రాజైతే ప్రజలు సుఖపడతారు. అందుకే ఈ నాటికీ మనము రామరాజ్యాన్ని గురించి చెప్పుకుంటున్నాము.

8. ఈ లోకములోగాని, పర లోకములోగాని జ్ఞానికి పని లేదు - కాని జ్ఞాని ద్వారా పని జరుగుతుంది. జ్ఞాని కర్మ చేయడు - కాని జ్ఞాని ద్వారా కర్మ జరుగుతుంది. జ్ఞాని ఈ లోకములోనికి వచ్చినది - సమాజాన్ని సమత్వము వైపు నడిపించటానికే! ఈ లోకాన్ని జ్ఞాని ఒక్కడే

srimmagaru.com

ప్రేమించగలడు. ఎవడి హృదయము నిరంతరము శాంతితో నిండి వుంటుందో - వాడే ఈ లోకాన్ని ప్రేమించ గలడు. నిరంతరము అహంకారముతో, అశాంతితో కాలి పోయేవాడు ప్రేమించలేడు. జ్ఞానిది శివదృష్టి - అజ్ఞానిది శవదృష్టి.

9. జ్ఞాని స్వరూపము మౌనమే! కాని మౌనము మనకు అర్థము కాదు గాబట్టి, మన మీద అనుగ్రహము వల్ల జ్ఞాని మాట్లాడతాడు. జ్ఞాని ఈ లోకానికి మేలు చేయా లని అనుకోనక్కరలేదు - జ్ఞాని శరీరము ధరించి వున్నంత మాత్రము చేతనే ఈ లోకానికి మేలు జరుగుతుంది. తన వల్ల ఈ లోకానికి మేలు జరుగుతున్నదని కూడా జ్ఞాని అనుకోడు - అలా అనుకుంటే వాడు జ్ఞాని ఎలా అవుతాడు?

10. కల్ప వృక్షము, కామధేనువు కోరిన వాటినే ఇస్తాయి. కాని సత్పురుషుని సాన్నిధ్యము కోరనివాటిని కూడా ఇస్తుంది. తీర్థయాత్రలకు తిరుగటకంటే; వ్రతాలు, యజ్ఞాలు, యాగాలు చేయుటకంటే - ఒక సత్పురుషుణ్ణి దర్శిస్తే మీకు ఎక్కువ మేలు జరుగుతుంది. ఒక అవతార పురుషుడుగాని, జ్ఞానిగాని ఈ భూమిమీద అవతరించి నప్పుడు సహృదయులందరు ఉద్ధరించబడతారు. ఎందు చేతనంటే - సహృదయుల హృదయము నిర్మలముగా, నిటారుగా ఉంటుంది. కాని, లౌకికుల మనస్సు వికారము లతో ఒక ప్రక్కకు ఒరిగి వుంటుంది. అందుచేత లౌకికులు మహాత్ముల ప్రసన్నతను స్వీకరించలేరు. పై నుంచి నీరు పడుతున్నప్పుడు పాత్ర నిటారుగా ఉంటేనే అందులో నీరు

srimmagaru.com

పడుతుంది గాని, బోర్లించి ఉన్న పాత్రలో నీరు పడుతుందా? ఈ లౌకికులు బోర్లించిన పాత్రలవంటివారే!

11. జ్ఞాని - జాగృతి, సుషుప్తి, స్వప్నావస్థలకు అతీతుడు. మీరు ఫలానా అని మీకు తెలియుటకు ప్రమాణముతో మీకు పని ఏముంది? అదే విధముగా జ్ఞానికి తాను ఆత్మ స్వరూపుడనని తెలుసుకొనుటకు ప్రమాణముతో పని లేదు. అజ్ఞాని తాను దేహమాత్రుడనని ఎంత సహజముగా అనుకుంటాడో - జ్ఞాని తాను ఆత్మ స్వరూపుడనని అంత సహజముగా అనుకుంటాడు.

12. జ్ఞాని తన సుఖము కొరకు ఈ లోక వస్తువుల మీద ఆధారపడడు. భక్తుని మనస్సు భగవంతుడిలో లీనమై ఉంటుంది. యోగి మనస్సు వికార రహితమై ఉంటుంది. కాని జ్ఞాని మనస్సు మృతమైపోతుంది.

13. ఈ శరీరము మరణించుట మరణము కాదు. మీలోని దుష్టవాసనలు మరణించుటయే నిజమైన మరణం! మరణించలేనివాడు ప్రేమించలేడు. ప్రేమించలేనివాడు జ్ఞాని కాలేడు.

14. జ్ఞానిని ఆశ్రయించి, సేవించి, పూజిస్తే - పుణ్యలోకాలు వస్తాయి. ప్రారబ్ధ వాసనలు రాలిపోతాయి. జ్ఞానికి - భగవంతునికీ తేడా చూచుట అపచారము. జీవుడు దేహము విడిచిన తరువాత చేసే ప్రయాణము కూడా జ్ఞానికి తెలుస్తుంది.

15. జ్ఞాని గొప్పతనాన్ని జ్ఞాని మొఖములో చూడవలసినదే గాని పుస్తకములలో కన్పించదు. కడుపులో

srimmagaru.com

బాధ వచ్చినా, కాలుకు నొప్పి వచ్చినా కళ్ళవెంట నీరు వస్తుంది - అదే విధముగా సమాజములో ఎక్కడ కష్టము సంభవించినా సత్పురుషునిహృదయము బాధపడుతుంది.

16. ఈశ్వరానుగ్రహము లేనిదే ఎవ్వరూ జ్ఞాని కాలేడు. దేహప్రారబ్ధాన్ని అనుసరించి జ్ఞానికి జరుగవలసిన పనులు జరుగుతూ ఉంటాయి - కాని ఆ కర్మ వల్ల వచ్చే లాభనష్టాలకు జ్ఞాని చలించడు. ఆత్మ సుఖముతో పోలిస్తే ఈ శారీరక సుఖాలు చాలా స్వల్పమైనవి.

17. మహిమలు చేసినంత మాత్రం చేత వాడు జ్ఞానికాడు. ప్రేమ, సమత్వము కలవాడే జ్ఞాని! మరణించిన వానిని బ్రతికించినవాడు జ్ఞాని కాడు - మరణించిన వానిలాగ జీవించే వాడే జ్ఞాని! యుక్తంగా జీవించేవాడే యోగి అవుతాడు గాని, అన్నము తినసంత మాత్రాన, జడలు పెంచినంతమాత్రాన వాడు జ్ఞానికాడు! బయటి చూపు ఉన్నవాడు జ్ఞానికాడు - లోచూపు ఉన్నవాడు జ్ఞాని. దేవుడు లేడని చెప్పేవాడు కూడా దేవునిలాగే కన్పిస్తాడు జ్ఞానికి. గాఢనిద్రలో అనుభవించే స్థితిని మెలుకువలో కూడా ఎవడు అనుభవిస్తాడో - వాడే జ్ఞాని.

18. ఈ లోకములో ఎందరో జ్ఞానులు జన్మించారు - కాని ఒకే మార్గములో పయనించి జ్ఞానము పొందిన ఇద్దరు జ్ఞానులు మాత్రము లేరు. పూర్వము జ్ఞానులు వెలసిన చోటులే పుణ్య క్షేత్రాలు అయ్యాయి.

19. పుణ్యము తెచ్చినా, పాపము తెచ్చినా - ఈ శరీరము మనస్సు, మాటే! వీటిని ఈశ్వరునికి అర్పించిన

srimmagaru.com

వాడే జ్ఞాని అవుతాడు. శ్రమపడి ధనాన్ని సంపాదించుకుంటున్న మీరు కష్టపడి భక్తిని కూడా సంపాదించుకోండి. భక్తి అనేది ఒక "గంగ"! ఆ గంగలో మన 'అహంకారము' అనే ఉప్పు కరుగుతుంది. భక్తిలేనివాడికి ముక్తి లేదు.

20. మీరు నవ్వితే జ్ఞాని కూడా నవ్వుతాడు. మీ కళ్ల వెంట నీళ్ళు వస్తే జ్ఞాని కళ్ల వెంటకూడా నీళ్ళు వస్తాయి. జ్ఞాని చేష్టలు చంటిబిడ్డ చేష్టలు మాదిరిగానే వుంటాయి. కాని చంటిబిడ్డకు, జ్ఞానికి తేడా ఒక్కటే - పసివాని హృదయములో వాసనలు బీజరూపములో అణిగి వుండి, వయస్సుతోపాటు అవి విజృంభిస్తాయి. కాని జ్ఞాని హృదయములో వాసనలు క్షయమైపోతాయి. వాసనలు లోపల వున్నంత కాలము ఎవ్వడూ జ్ఞాని కాలేడు. జ్ఞానిని సేవించినా ఈ జీవులు తరిస్తారు.


21. జ్ఞాని తాను దేహాన్ని అని అనుకోడు - తనకూ ఒక దేహము వుందని అనుకుంటాడు. జ్ఞాని తనకంటే వేరుగా ఈ లోకాన్ని చూడడు - తనలో ఒక భాగముగా మాత్రమే చూస్తాడు. జ్ఞానికి కర్తవ్యము అంటూ లేదు - కాని జ్ఞాని ద్వారా పని మాత్రము జరుగుతుంది. ఆ పని అతనిని బంధించదు.

22. జీవితములో పరిశీలన, పరిశోధన లేనివాడు జ్ఞాని కాలేడు. మానవుడు జ్ఞాని కాలేకపోతే ఈశ్వరునిలో లయము కాలేడు.

23. భగవద్గీతలో వాసుదేవస్వామి "భక్తుడంటే నాకు ఇష్టం. యోగి అంటే నాకు ఇష్టం" అని చెప్పాడు. కాని

srimannagaru.com

జ్ఞాని విషయము వచ్చేసరికి - జ్ఞాని అంటే నాకు ఇష్టం అని చెప్పలేదు - "జ్ఞానికి, నాకు బేధము లేదు - వాడు నా స్వరూపాన్ని పొందుతాడు" అని చెప్పాడు. జ్ఞాని యొక్క ఔన్నత్యాన్ని భగవంతుడే చెప్పలేనప్పుడు - మనం ఎలా చెప్పగలం?



srimannagaru.com

# 7. మోక్షము

మోక్షము అంటే విడుదల. దేని నుంచి విడుదల? అజ్ఞానము నుంచి విడుదల. ఏది అజ్ఞానము? అహంకారమే అజ్ఞానము. ఏది అహంకారము? "దేహమాత్రుణ్ణే నేను" అన్న భావనే అహంకారము. కనుక దేహబుద్ధి వున్న ప్రతి జీవుడు బంధములో వున్నట్లే! బంధములో ఉన్న వాడికి మోక్షం - బంధములో లేనివాడికి మోక్షముతో పనేముంది?

2. మీ స్వరూపమే మోక్షం! ఆత్మకే మరో పేరు మోక్షం. మీరందరూ అనుకుంటున్నట్లు మోక్షము ఏదో చేస్తే వచ్చేది కాదు - మోక్షము కోరుకునేటప్పుడు కూడా మీరు మోక్షములోనే ఉన్నారు. మీలో ఉన్న అజ్ఞానమే మీ స్వరూపము నుంచి మిమ్మల్ని వేరు చేస్తున్నది. అజ్ఞానము పోతే మోక్షము మీలోనే వుంది. అహంకారానికి పరిమితమైన ఈ "నేను"కు కాదు మోక్షం - ఈ "నేను"ను విడిచి పెట్టడమే మోక్షం.

3. మోక్షము అనేది ఒక వస్తువని, అది కైలాసములోనో, వైకుంఠములోనో దొరుకుతుందని చాలామంది భ్రమపడుచున్నారు. కాని, మీరు పొందాలనుకొంటున్నది - మీరై ఉన్నారని, అది ఇప్పుడే, ఇక్కడే, మీలోనే ఉందని మీరెప్పుడు తెలుసుకుంటారు - ఈ జన్మలోనా మరుజన్మలోనా? సోదర మహాశయులారా! ఈ దేహము పడిపోకముందే మోక్షాన్ని పొందాలి తప్ప - దేహము పడిపోయిన తరువాత సాధించేది ఏమీ లేదు. మోక్షము పొందే వరకూ

srimnamagaru.com

ఈ దేహాలు ఇలా వస్తూనే ఉంటాయి - ఈ జనన మరణ చక్రములో నుంచి బయటపడలేరు.

4. మోక్షానికి మరోపేరు సిద్ధి. సిద్ధంగావున్న వస్తువును ఎవడైతే తెలుసుకున్నాడో - వాడు సిద్ధపురుషుడౌతాడు. ఏది సిద్ధముగా ఉంది? - ఆత్మ! ఆత్మ సిద్ధే నిజమైన సిద్ధి. మిగిలిన సిద్ధులన్నీ స్వప్న తుల్యం. బుద్ధి వున్నవాడికే మాత్రమే సిద్ధి కలుగుతుంది. సిద్ధి కలిగితే జీవుడు శివుడౌతాడు.

5. ఈ లోకములో, ఈ దేహములో నుండగా, ఆలోచించి అర్థము చేసుకుని, అనుభవములోనికి తెచ్చుకోవలసినదే - మోక్షం! అంతేగాని, మరణము వచ్చే వరకు మోక్షాన్ని వాయిదా వేసుకోనక్కరలేదు. మోక్షం అనేది మరణానంతరము పొందేది కాదు - ఈ దేహముండగానే పొందవలసినది.


6. తనను తాను దర్శించుటయే మోక్షం! తానుగా జీవించుటయే మోక్షం! మోక్షం అంటే ఒక వస్తువుకాదు - మన హృదయములో ప్రకాశిస్తున్న వెలుగే మోక్షము. మనస్సును, మాటను, చేతను, శరీరాన్ని సక్రమముగా, సరళముగా, సహజముగా ఉపయోగించుకున్న మానవుడే బంధము నుంచి విడుదల పొందుతాడు. వాడికే మోక్షం అందుతుంది. "నేను, నాది" అనే భావన వున్నంతకాలమూ ఏ జీవుడూ దేవుడు కాలేడు - వాడికి మోక్షం అంటే ఏమిటో కూడా తెలియదు.

7. ప్రతీ మానవుడు మోక్షములోనే ఉన్నాడు.

srimannagaru.com

మానవుని నిజమైన స్వరూపము మోక్షమే! మానవుని గమ్యముకూడా మోక్షమే! కాని, బుద్ధిలో దోషము వలన తాను మోక్షానికి దూరముగా ఉన్నానని మానవుడు భ్రమ పడుతున్నాడు. దేహాత్మబుద్ధి, స్వార్థబుద్ధే తనను తన స్వరూపము నుంచి దూరము చేస్తున్నాయి. కుయుక్తుల కు, కుట్రలకు, కుచేష్టలకు అలవాటు పడిన మానవుడు మోక్ష సుఖాన్ని అనుభవించలేకపోతున్నాడు. మోక్ష సుఖము వల్ల వచ్చే శాంతి ఆకాశ గంగ వంటిది - దానికి మాలిన్యము లేదు.

8. మోక్షానికి మరొక పేరు నిర్వాణము. నిర్వాణము అంటే ఆవరణము దాటి పోవుట. అంటే దేహాత్మ బుద్ధిని దాటుట.



srimannagaru.com

# 8. ఈశ్వరుడు

మీ స్వరూపమే నిజమైన ఈశ్వరుడు. అనుగ్రహము వేరు భగవంతుడు వేరు కాదు. భగవంతుని స్వరూపమే అనుగ్రహము. అనుగ్రహానికి మరో పేరే ఈశ్వరుడు. 'గాడ్ ఈజ్ లవ్' అని అనుట కంటే 'లవ్ ఈజ్ గాడ్' అని చెప్పట మంచిది. 'గాడ్ ఈజ్ ట్రూత్' అనుటకంటే 'ట్రూత్ ఈజ్ గాడ్' అని చెప్పట మంచిది.

2. ఈశ్వరుడు సర్వ స్వతంత్రుడు. మీరు ఆయనను కోరుకున్నంత మాత్రాన ఆయన మీకు తెలియబడడు - ఆయన మిమ్మల్ని కోరుకోవాలి. మీకు ఈశ్వరుని మీద 'గురి' కుదరాలేగాని, సమస్త సాధనలూ ఆయనే చేస్తాడు. చిత్తశుద్ధి లేనివానికి శివదర్శనము కాదు.

3. ఈశ్వరుడు మీ దేహముకంటే, మీ ఇంద్రియముల కంటే, మీ మనస్సు కంటే, మీ బుద్ధి కంటే కూడా మీకు దగ్గరగా ఉన్నాడు. మీ దేహముతో మీకున్న సంబంధము తెగిపోతుంది కాని ఈశ్వరునితో మీకున్న సంబంధము మాత్రము తెగిపోదు. ఈశ్వరుడే మీ నిజమైన ఇల్లు. ఈశ్వరానుగ్రహం ఎప్పుడూ ఉంది - కాని అది మీ అనుభవములోనికి రాకుండా మీ జీవలక్షణాలే మీకు అడ్డు వస్తున్నాయి. శ్వాసపోతున్నా విశ్వాసము చెదరని వానికి ఈశ్వరానుగ్రహం వర్షిస్తుంది. మీరు ఈశ్వరుని స్మరించుట వలన - మీ హృదయము విశాలమై, మనస్సు నిర్మలమై, బుద్ధి సూక్ష్మమై, వివేకము పెరుగుతుంది. వివేకవంతుడే

srinannagaru.com

ఆత్మ నుంచి అనాత్మను వేరు చేయగలడు.

4. ఈశ్వరుడు దరిద్రుడు కాడు - ధనవంతుడే! మీ పూవుల కోసము ఆయన ఎదురు చూచుట లేదు - ఏనాటికైనా మీ అహంకారాన్ని ఆయనకు కానుకగా అర్పించి, ఆయనను శరణువేడితే మిమ్మల్ని తరింపం చేయాలని ఈశ్వరుడు మీ కోసము ఎదురు చూస్తున్నాడు. ఈశ్వరానుగ్రహం అనేది మీ కళ్ళకు కనబడేది కాదు. అతి రహస్యముగా, అతివేగముగా, అతి బలీయముగా, అతి గంభీరముగా, మీ బుద్ధికి అందకుండా, మీ ఇంద్రియాలకు అందకుండ, మీ మనస్సుకు తెలియకుండా వస్తుంది. ఈశ్వరానుగ్రహం మీ మీద పనిచేసేటప్పుడు మీరు తట్టు కుంటే వేల జన్మలనుంచి మీతో వస్తున్న అజ్ఞానము క్షణ కాలములో దగ్ధమైపోతుంది.

5. మిమ్మల్ని మీరు పవిత్రులు చేసుకొనుటకు మీకు అనేక జన్మలు పట్టవచ్చు - కాని ఈశ్వరుడు తలచుకుంటే క్షణం చాలు! మీ జీవితములో అసాధ్యమంటూ ఉండ వచ్చును - కాని ఈశ్వరునికి అసాధ్యమనేది లేదు. మీలోని అహంకారమనే పెద్ద బండరాయిని బటయు పడవేయగల శక్తి ఒక్క ఈశ్వరునికే ఉన్నది. ఈశ్వరుడు సర్వస్వతంత్రు డు. ఎప్పుడు వస్తాడో, ఎక్కడ వస్తాడో, ఎలా వస్తాడో ఆయన నిర్ణయించుకుంటాడు. ఈశ్వర నామాలలో "దిగంబరుడు" అని కూడా ఉంది. దిగంబరుడు అంటే బట్టలు లేనివాడని కాదు - ఎవడైతే హద్దులను అతిగ మించి పరిమితులను ఛేదించుకొని, దేహాత్మ బుద్ధిని

srimannagaru.com

దాటాడో - వాడు దిగంబరుడు. జ్ఞానము కలిగిన ప్రతి వాడు దిగంబరుడే! ఆత్మను దేహానికి, ఈశ్వరుణ్ణి విగ్రహాని కి పరిమితము చేయుట వివేకవంతుల లక్షణము కాదు.

6. ఈశ్వరుడు మిమ్ములను స్మరించకపోతే - మీరు ఈశ్వరుణ్ణి స్మరించలేరు. అసలు ఈశ్వరుణ్ణి తెలుసుకోవా లనే తలంపే మీకు పుట్టదు. సత్యాన్ని తెలుసుకోవాలనే బలమైన కోరిక మీకు కలుగుతుంటే - ఈశ్వరానుగ్రహం మీమీద ఉన్నట్లే! మీరు చేస్తున్న పనిని చూచి ఈశ్వరుడు మెచ్చుకోడు - ఆ పని చేస్తున్నప్పుడు మీ హృదయములో న్న తలంపును చూస్తాడు ఈశ్వరుడు. ఎవని హృదయ మైతే పవిత్రమైనదో - వానికే ఈశ్వరుడు తెలియబడతాడు.

7. మీరు అనుకున్నా అనుకోకపోయినా, మీకు ఇష్టమున్నా, ఇష్టము లేకపోయినా జరుగుతున్నది మాత్రము ఈశ్వర సంకల్పమే - మీ సంకల్పము మాత్రము కాదు. ఈశ్వరుడు ఈ జీవులను ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు కలుపుతాడో - ఎందుకు విడదీస్తాడో ఆ పరమాత్మకే తెలుసు.

8. సోదర మహాశయులారా! మీరు లక్ష ప్లానులు వేయవచ్చును - కాని జరుగుతున్నది మాత్రము ఈశ్వరుని ప్లాను ఒక్కటే! మీ గురించి మీరు ఆలోచించుట మానివేస్తే, ఈశ్వరుడే మీ గురించి ఆలోచిస్తాడు. దేహ ప్రారబ్ధ బలము కంటే - ఈశ్వరానుగ్రహ బలము గొప్పది.

9. తన అహంకారమనే పుష్పాన్ని ఈశ్వర పాదాల చెంత ఎవడు అర్పిస్తాడో - వానికే ఈశ్వరుడు తెలియ

srimmagaru.com

బడతాడు. గాలి లేనిచోటనున్న దీపంలాగ - ఈశ్వరుని ఉనికిపట్ల మీకు నిశ్చలమైన విశ్వాసం కుదిరితే, ఈశ్వరానుగ్రహం మీపై వర్షిస్తుంది. ఈశ్వరుణ్ణి మీరు స్మరిస్తే ఆయున మీ మనస్సును అంతర్ముఖపరుస్తాడు. మీలోని ఆత్మారాముడు మీకు దర్శనమిచ్చిన తర్వాత, ఆ దశరథరాముడు వచ్చి మీ ముందు నిలుచున్నా మీకు కళ్ళు తెరచి చూడాలని కూడా అనిపించదు.

10. పుణ్య బలము, ఈశ్వరానుగ్రహము లేకపోతే ఈశ్వరుని ఉనికిపట్లే మీకు విశ్వాసం కుదరదు. మానవ జన్మనెత్తి జ్ఞానము కొరకు ప్రయత్నము చేయనివాణ్ణి ఈశ్వరుడు క్షమించడు - మరల శరీరము ఇచ్చి శిక్షిస్తాడు. కనీసం మీ గౌరవాల కోసం, మీ ధనం కోసం మీరు ఖర్చు పెడుతున్న కాలాన్ని ఈశ్వరుని కోసం మీరు ఖర్చు పెడితే - ఈశ్వరుడు మీకు దర్శనమిస్తాడు.

11. ఒక జీవుడు మరొక జీవుణ్ణి మోసం చేయవచ్చును - కాని ఈశ్వరుణ్ణి మోసగించలేడు. మీకు రాబోయే తలంపు మీకంటే ముందే ఈశ్వరునికి తెలుసు. మనకు అవసరములేని వస్తువుల్ని మనము అడుగుట మానివేస్తే - మనకు అవసరమైన వస్తువుల్ని ఈశ్వరుడే మనకు తప్పక ఇస్తాడు.

12. తల్లి తన బిడ్డలపై చూపే ప్రేమకంటే ఎక్కువగా ఈశ్వరుడు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. మీరు ఒక్క అడుగు ఆయనవైపు వేస్తే ఆయన పది అడుగులు మీకొరకు వేయుటకు ఎదురు చూస్తున్నాడు. మీరు ఈశ్వరుణ్ణి

srimammagaru.com

ఈశ్వరుని కోసమే ప్రేమించండి - లోక ప్రయోజనముల కొరకు ఎదురు చూడకండి. ఎప్పుడు ఏది జరగాలో - అది జరిగే తీరుతుంది. మీ పురుష ప్రయత్నం ఉంటే - ఈశ్వరానుగ్రహం మీపై తప్పక ఉంటుంది. గమ్యము చేరుటకు పురుష ప్రయత్నము, కాల పరిపక్వము, ఈశ్వ రానుగ్రహము - మూడూ అవసరమే.

13. మనకు మూడు శరీరములున్నవి. 1. మన కళ్ళకు కన్పిస్తున్నది - స్థూల శరీరము, 2. రాగ ద్వేషములతో కూడిన మనస్సు - సూక్ష్మ శరీరము, 3. జన్మల తరబడి మనలో వున్న అజ్ఞానము - కారణ శరీరము. ఈ కారణ శరీరాన్ని ఈశ్వరానుగ్రహం ఒక్కటి మాత్రమే తెంచగలదు.

14. మీ బంధువుల్లో గాని, మీ స్నేహితుల్లోగాని హృదయ పూర్వకంగా మీ శ్రేయస్సు కోరేవారు ఎందరు వున్నారు? మీ అభివృద్ధినే కోరలేనివారు - మీ మోక్షాన్ని ఎలా కోరతారు? ఈశ్వరునికంటే మిమ్మల్ని ఎక్కువగా ప్రేమించేవారెవరైనా ఉన్నారా? మీరు పుట్టినది మొదలు కడువల కొలది కన్నీర కార్చారే! అందులో ఒక్క కన్నీటి బొట్టు నైనా ఈశ్వరునికోసం మీరు ఖర్చుపెట్టారా?

15. నిత్యజీవితంలో దేహసుఖాలకోసం రాజీపడు తున్న మీరు - ఈశ్వరునికోసం రాజీపడలేరా? మనుష్యు లతో రాజీపడుతున్న మీరు - దేవునితో రాజీపడలేరా? మీరు నిత్యము పూజిస్తున్నది శివుణ్ణో లేక శవాన్నో మీకు తెలియదా? ఏ దిక్కూ లేనివారికే ఈశ్వరుడు దిక్కు అవుతాడు గాని, ఇన్ని దిక్కులు కన్పిస్తున్న మీకు ఈశ్వరుడు

srimmagaru.com

దిక్కు ఎలా అవుతాడు?

16. దయగల హృదయాలే తెలివికి నిలయాలు. "దయ" అంటే ఏమిటో మీ హృదయానికి ఎప్పుడైనా తెలుసా? దయగల హృదయమే భగవన్నిలయమన్నాడు కరుణామయుడు ఏసు! బయట మీకు కోట్ల రూపాయ లున్నా - హృదయములో నిరాడంబరముగా జీవిస్తే ఈశ్వరుడు మిమ్మల్ని తప్పక అనుగ్రహిస్తాడు. ఈశ్వరుని పట్ల ప్రేమ, జీవుల పట్ల దయ కలిగి ఉండటమే ధర్మ సారము - అదే సర్వమతముల సారము కూడా. జీవుడిలో శివుణ్ణి మీరు చూడలేరా?

17. "భగవంతుడు ఉన్నాడా" అని అడిగేవాడు అబద్ధం - కాని భగవంతుడు మాత్రం నిజం. సోదర మహా శయులారా! మీ కళ్లకు కన్పిస్తున్న మనుష్యులనే కొలవలేని మీరు ఆ కన్పించని ఈశ్వరుణ్ణి ఎలా కొలవగలరు? ఈశ్వరుని అస్తిత్వమును గుర్తించని వాని హృదయములో కూడా ఈశ్వరుడు ప్రకాశిస్తున్నాడు - వాడూ దేవుడంటే!

18. నాటకములో నటన ముఖ్యముగాని పాత్ర ముఖ్యము కాదు. అదేవిధముగా ఈశ్వరుడు మెచ్చుకు నేది మీ ఐశ్వర్యాలను ఆడంబరాలను చూసికాదు - మీ దేహ ప్రారబ్ధాన్ని మీరు సంతోషంగా స్వీకరించి, నిర్మల మనస్సుతో మీరు జీవిస్తే అప్పుడు భగవంతుడు సంతోషించి "భగవదనుగ్రహం" అనే బహుమతిని మీకు ప్రసాదిస్తాడు. భగవదానుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్లే!

19. ఈశ్వరునిపట్ల తపనవల్ల భక్తి వస్తుందిగాని -

srimmagaru.com


మీ ధనం వల్ల రాదు. ఎండుటాకులు గాలి చేతిలో ఎలా ఉంటాయో - అలా ఈశ్వరాధీనములో ఉన్నవానికి జ్ఞానం కలుగుతుంది. మనకు జ్ఞానం కలుగకుండా మనలోని పశు లక్షణాలే మనకు అడ్డు వస్తున్నాయి - ఆ పశు లక్షణాల ను విడిచిపెడితే పశుపతి మీకు దర్శనమిస్తాడు. ప్రతీ మనిషి సుఖం కోసమే ఈశ్వరుణ్ణి ప్రార్థిస్తాడు - కాని ఆ సుఖమే మీదైనప్పుడు మీకు ఈశ్వరునితో పనేముంది?

20. ప్రియమైన ఆత్మబంధువుల్లారా! మీరు ఇక్కడికి వచ్చి, ఈ మాటలు శ్రద్ధగా వింటున్నామని మీరు ఎవ్వరూ గర్వపడవద్దు. ఈశ్వరాజ్ఞ లేకుండా మీరు ఇక్కడికి రాలేరు. ఈశ్వరుడు మిమ్మల్ని స్మరిస్తున్నాడు గాబట్టే - మీరు ఈశ్వరుణ్ణి స్మరించగలుగుతున్నారు. ఈశ్వరానుగ్రహం గనుక మీ మీద లేకపోతే మీకు భక్తి కలుగదు - మీరు కన్నెత్తి కూడా ఈ వైపు చూడలేరు.

21. మీలో చాలామంది దేవుణ్ణి చూపించమని అడుగుతారు - మీకంటే భిన్నంగా ఆ దేవుడు కన్పిస్తే మరి ఆ దేవుడు నిజమెలా అవుతాడు? పోనీ కనపించాడను కోండి - ఆ కనిపించిన దేవుణ్ణి మీరు దేనితో చూస్తారు? మీ కళ్ళతోనేగా? మీ దేహమే అబద్ధమయినప్పుడు - అందులో ఒక భాగమైన మీ కళ్ళు నిజమెలా అవుతాయి? మీ కళ్ళతో చూచే ఆ దేవుడు నిజమెలా అవుతాడు? పోనీ కనిపించాడనుకుందాము - ఆ కనిపించిన దేవుడు ఎంత కాలము మీ దగ్గర వుంటాడు? పోనీ ఉన్నాడనుకుందాము - దాని వల్ల మీ అజ్ఞానము పోతుందా? మీలోని

srimmagaru.com

అజ్ఞానము పోనప్పుడు - ఆ కనిపించిన దేవుని వల్ల మీకు ప్రయోజనం ఏమిటి? ఆ కనిపించిన దేవుడే గనుక నిజమైతే, మీరు దుఃఖములో నుంచి ఎందుకు బయట పడలేకపోతున్నారు? ఎంత గొప్ప డాక్టర్లు వైద్యము చేసినా ప్రయోజనం ఏమిటి - మీ రోగం తగ్గనప్పుడు? సోదర మహాశయులారా! ఈ దేవతలు కూడా అబద్ధమే! ఇది కూడా మీ మనస్సు కల్పిస్తున్న మాయే! మనస్సున్నంతసేపూ మాయ తప్పదు! ఆత్మ ఒక్కటే సత్యం! అది మీరే! మీరు తప్ప మిగిలినవన్నీ అబద్ధమే! కనుక మిమ్మల్ని మీరు తెలుసుకోండి. మీరు పూజించే ఆ దేవతలకు కూడా మీలోని ఆత్మే ఆధారం!



srimmagaru.com

# 9. జ్ఞానము

ఆత్మ యొక్క స్వరూపమే జ్ఞానము! జ్ఞానమే మోక్షము, జ్ఞానమే సుఖము, జ్ఞానమే పరదేవత. (పరదేవత అంటే పార్వతీదేవి కాదు - జ్ఞానమే!) మానవుని నిజమైన నైజం జ్ఞానమే.

2. మెదడు నుంచి హృదయములోనికి ఒక నాడి వుంది - దానినే అమృతనాడి అంటారు. అది కళ్లకు కన్పించదు. అది మేల్కొంటేనేగాని మనలో చైతన్యము రాదు - మనకు జ్ఞానము కలుగదు.

3. మానవుణ్ణి దుఃఖములేని స్థితికి తీసుకొని వెళ్లేది ఒక్క జ్ఞానము మాత్రమే. జ్ఞానముతో సమానమైనది ఈ లోకములోగాని, పరలోకములోగాని లేదని భగవద్గీతలో వాసుదేవస్వామి చెప్పాడు. దానితో సమానమైనదే లేనప్పుడు మరి దానిని మించినది ఎలా ఉంటుంది? సైన్సు, టెక్నాలజీ మానవ శరీరానికి సుఖమును తీసుకొని రావచ్చును - కాని అవి మనస్సును నిగ్రహించలేవు. జ్ఞానము ఒక్కటి మాత్రమే మీ మనస్సును శుద్ధి చేసి, మిమ్మల్ని అజ్ఞానములోనుంచి విడుదల చేస్తుంది. జ్ఞానము కర్మాగారములలో ఉత్పత్తి అయ్యేది కాదు - అది విచారణ వల్ల తెలుస్తుంది.

4. వివేకము లేనివాడికి దారే దొరకదు. మీలో వివేకము పెరిగిన కొలది - మీ బుద్ధి వికసించి, మీకు సత్యాసత్య విచక్షణా జ్ఞానము పెరిగి, మీలోని వాసనలు

srimmagaru.com

క్షీణించి, మీకు జ్ఞానము కలుగుతుంది. అదే విధముగా ఎన్నో జన్మలకు సరిపడిన అజ్ఞానము మీలో ఉన్నప్పటికీ మీకు జ్ఞానము కలిగిన తరువాత అది దగ్ధమైపోతుంది.

5. ప్రాణశక్తిని నియమించినవాడికే జ్ఞానము వైపు దారి దొరుకుతుంది. "ఆర్తి" మీ హృదయములో పుట్టి, మీ స్వభావము పశ్చాత్తానికి వస్తే - కనురెప్పపాటులో మీకు జ్ఞానము కలుగుతుంది.

6. "ఈ లోకంలో జ్ఞానము ఎవ్వరికీ అక్కరలేదు" అన్నాడు గౌతమ బుద్ధుడు. "ఈ లోకములో జ్ఞానము ఎవ్వరికీ అక్కర్లేదు - దాని విలువ ఎవ్వరికీ తెలియదు కాబట్టి!" అన్నాడు ఐన్‌స్టీన్.

7. మీరు స్వార్థము లేకుండా పనిచేస్తే మీలోని వాసనలు క్షీణించి, రాలిపోయి మీకు జ్ఞానము కలుగుతుంది. నిష్కామకర్మ మనిషిని పునీతుణ్ణి చేస్తుంది - సకామ కర్మ మనిషిని కర్మబద్ధుణ్ణి చేస్తుంది. చాలా మంది "వేము సమాజానికి సేవ చేస్తున్నాము" అని చెబుతారు. కాని ఆ సేవ చేసేటప్పుడు మీకు అహంకారము పెరిగితే - ఆ సేవ మీకు అపకారము చేసినట్లే! మన జీవితగమ్యము సేవకాదు - జ్ఞానము.

8. బ్రహ్మవిద్య - విద్యలలో కెల్ల రాజవిద్య. చాలా లోతైన విద్య. నాశనములేని విద్య. దానివల్ల మీలోని లోపములు పోయి, మీరు పవిత్రులై, మీరు జ్ఞానస్వరూపులు అవుతారు. బ్రహ్మ విద్య తప్ప మిగిలిన విద్యలన్నీ సంసారాన్నే పెంచుతాయి. ఎన్ని విద్యలు నేర్చినప్పటికీ బ్రహ్మవిద్య రాని

srimmagaru.com

వాడు సంసార సముద్రాన్ని దాటలేడు.

9. మహిమలు మాయ! మహిమలకంటే మీలోని గుణాలు గొప్పవి! మహిమలు నీచజన్మల్ని తీసుకువస్తాయి - గుణాలు జ్ఞానమువైపు నడిపిస్తాయి.

10. మీరు జ్ఞానము సంపాదించుట మానివేసి, ఎన్ని గొప్ప పనులు చేసినప్పటికీ - అవన్నీ ఒకటిలేని సున్నలే! దూరదృష్టికంటే లోపలిదృష్టి గొప్పది. దూరదృష్టివల్ల మీరు ప్రాపంచికముగా పైకి రావచ్చును - కాని లోదృష్టివల్ల మీకు ఆత్మదర్శనమౌతుంది. నేను కర్తననే భావము లేకుండా మీరు పనిచేస్తే - మీరు పుణ్యపాపాలను దాటిపోతారు. సత్యనిష్ఠకలవాడే లోకాన్ని జయిస్తాడు - లోకాలను దాటిన వాడికే జ్ఞానము కలుగుతుంది.

11. భోగదృష్టి నుంచి జ్ఞాన సముపార్జనకు మానవ మానసమును మరల్చుటకు యోగము సహకరిస్తుంది. యోగమువల్ల శక్తి వస్తుంది. ఆ శక్తివల్ల జ్ఞానము కలుగుతుంది. మీరు హృదయపూర్వకంగా ఏ నామరూపాలను ఆరాధించినప్పటికీ, ఆ నామరూపాలే - నామరూపాలు లేని స్థితికి మిమ్మల్ని తీసుకువెళ్తాయి. మీలో సత్వగుణము పెరిగిన కొలది - మీ మనస్సు అంతర్ముఖమై, మీ హృదయములోని చల్లదనము మీకు తెలుస్తుంది - మీ మనస్సు నిర్మలమౌతుంది - శరీరము తేలికౌతుంది.

12. భగవదానుగ్రహం మీపై వర్షించి, మీకు జ్ఞానం కలగాలంటే - మీరు ఎవ్వరినీ కంగారు పెట్టవద్దు. ఎవరైనా మిమ్మల్ని కంగారుపెట్టినా మీరు కంగారు పడవద్దు. అన్ని

srimmagaru.com

దానములలోకి "నిదానము" చాలా గొప్పది. ఆధ్యాత్మిక రంగములో పయనించేవానికి - మనస్సు, శరీరము వేడెక్క కూడదు - చల్లగా ఉండాలి. మీకు జ్ఞానము కలగాలంటే - మీ శరీరానికి సుఖము, మీ మనస్సుకు అదుపు అవసరము. (Body కి Comfort, Mind కి Control అవసరము.)

13. జ్ఞానమువలన సత్యాసత్యములను వేరుచేసే శక్తి మీకు పెరుగుతుంది. ద్వైతజ్ఞానముకంటే అద్వైత జ్ఞానము గొప్పది. బయటివస్తువులమీద ఏకాగ్రత కుదిరి నందువల్ల ఇంద్రియాలు అణుగుతాయి తప్ప - వాసనా క్షయము కాదు. అణిగివున్న ఇంద్రియాలు చుట్టచుట్టు కున్న పాములాంటివి. అవి తిరిగి విజృంభించకమానవు. ఇంద్రియాలు ఉడిగినవాడు జ్ఞాని అవుతాడు గాని - అణి గినవాడు కాదు. ఒక్క విచారణ వల్ల మాత్రమే ఇంద్రియా లు పడిపోతాయి తప్ప మతమువల్ల జ్ఞానము రాదు.

14. "మీరు తట్టండి - అది తెరువబడుతుంది" అన్నారు ఏసు. మీరు సహజముగా, సరళముగా జీవిస్తే - మీ హృదయ కవాటాలు తెరుచుకొని, మీలో ప్రకాశిస్తున్న ఆత్మ మీకు దర్శనమిస్తుంది. మీరు వెదకండి - అది దొరుకుతుంది.

15. నీటిలో ముంచబడిన వ్యక్తి గాలి కోసము ఎంత తపన పడతాడో, చెరువులో వున్న చేపను గట్టుమీదవేస్తే అది నీటికోసం ఎంత తహతహ లాడుతుందో - అంత తీవ్ర తపన ఈశ్వరునికోసం ఎవడు పడతాడో - వాడికే

srimannagaru.com

జ్ఞానము కలుగుతుంది.

16. చేతులకు నూనె వ్రాసుకున్న తరువాత పనస కాయ కోసినా చేతులకు జిగురు అంటదు. అదేవిధముగా మీరు జ్ఞానాన్ని సంపాదించిన తరువాత మీరు ఏపని చేసినా ఆ కర్మ మిమ్మల్ని బంధించదు.

17. బజారులో ఉన్న వస్తువుల్ని కొనుక్కొనే శక్తి లేని వాడిని మనము దరిద్రుడు అంటున్నాము. అదేవిధంగా పుస్తకములలో ఎంత జ్ఞానము ఉన్నప్పటికీ చదివి అర్థము చేసుకునే వివేకము లేనప్పుడు ఆ మనిషి అజ్ఞానిగానే ఉండిపోతాడు.

18. డాక్టరు ఆపరేషన్ చేసేటప్పుడు తన కత్తిని ఎంత నైపుణ్యముగా, ఎంత జాగ్రత్తగా ఉపయోగిస్తాడో - అదే విధముగా జీవితము పొడుగునా మనస్సును, మాటను, చేతను, శరీరాన్ని అంత జాగ్రత్తగా ఎవడు వాడు కుంటాడో - వాడికే జ్ఞానం కలుగుతుంది.

19. కాషాయాలు కట్టినవాడు సన్యాసి కాడు - కర్తృత్వము లేకుండా కర్మ చేసేవాడే నిజమైన సన్యాసి! కర్మేంద్రియాలను బంధించినంత మాత్రాన వాడు జ్ఞాని కాడు - లోపల వాసనా క్షయం అయినవాడే నిజమైన జ్ఞాని.

20. మంచితనము మంచిదే - కాని కేవలము మంచితనము వల్లనే మనిషి రాణించలేడు. మంచి తనానికి తెలివితేటలు కూడా తోడు కావాలి. ఎవడు జీవ నదిలా జీవిస్తాడో వాడికే జ్ఞానము కలుగుతుంది. జ్ఞానము

srimmagaru.com

వలన మీకు నిజం నిజముగా తెలుస్తుంది - మాయ తొలగిపోతుంది.

21. మీరు రాముణ్ణి పూజించకపోయినా, రాముడి లా జీవిస్తే మీకు జ్ఞానం కలుగుతుంది. రాముడి రూపము కంటే రాముని నామము గొప్పది. దేవుని దగ్గర పూలు పెట్టినంత మాత్రాన జ్ఞానము రాదు - జీవితాన్నే ఒక యోగం గా జీవించాలి. "మంచి పనులు చేసి అహంకారం పెంచు కున్నవానికంటే - పాపము చేసి పశ్చాత్తాపపడ్డవాడు ముందుగా తరిస్తాడు" అని షేక్స్పియర్ చెప్పాడు.

22. దేహము ఉండగా దోషరహితుడైన వానికే జ్ఞానము కలుగుతుంది. ప్రకృతిని జయించినవాడే పరమ హంస కాగలడు. పవిత్రుడు కానివాడు ప్రకృతిని జయించ లేడు.

23. ఈశ్వరునిమీద పూర్ణవిశ్వాసముతో, ప్రారబ్ధాన్ని ప్రశాంతముగా భరించేవానికి పరమాత్మ సద్బుద్ధిని ప్రసాది స్తాడు. నిజమైన శరణాగతి ఉన్నవానికి సందేహాలు, సమస్యలు ఉదయించవు. త్యాగి కానివాడు జ్ఞాని కాలేడు. సహనశీలి మాత్రమే జ్ఞానవంతుడౌతాడు. మన చదువు మన వివేకాన్ని, వినయాన్ని, సహనాన్ని పెంచనప్పుడు ఆ చదువు వ్యర్థం. ఆత్మ తప్ప అన్యమంతా స్వప్నతుల్యమని మీకు తెలిసేవరకూ ఈ జన్మలు తప్పవు. జన్మలున్నంత కాలమూ దుఃఖము మిమ్మల్ని వెంటాడి తీరుతుంది.

24. పుస్తకములోనున్నది మీ మస్తకములోనికి వస్తే - మీ బుద్ధి వికసిస్తుంది. కారును నడిపే డ్రయివరు

srimannagaru.com

లాంటిది మీ బుద్ధి. డ్రయివరు సక్రమముగా ఉంటేనేకదా కారు గమ్యము చేరేది? మీ బుద్ధే మిమ్మల్ని నడిపే డ్రయివరు. బుద్ధి శుద్ధికాని వాడికి దారే కనబడదు.

25. ఆత్మ ఒక్కటే సత్యము. మనము ఇంకా శరీరమును దాటి మనస్సు దగ్గరికే వెళ్లలేదు - ఆత్మ ఎలా తెలుస్తుంది? వాసనా క్షయము కానివానికి ఈశ్వరుని మాటల్లోని నిజము అర్థమే కాదు. విషయాన్ని అర్థము చేసుకొనుటకూడ ఒక యోగమే.

26. సత్యాన్ని తెలుసుకోవటానికి ఈ శరీరము ఒక వంతెనలాంటిది! మరణించే మీ శరీరము మరణించక ముందే - మీలోని మరణములేని ఆత్మను మీరు దర్శించండి.

27. సోదర మహాశయులారా! మానవజన్మ ఒక రైలు జంక్షనులాంటిది. ఈ మానవ జన్మలోనుంచే మీరు ఊర్ధ్వలోకాలకు వెళ్లవచ్చు - అధోలోకాలకు వెళ్లవచ్చు. ఈ మానవ జన్మలోనుంచే మీరు స్వర్గానికి వెళ్లవచ్చు - నరకానికి వెళ్లవచ్చు. సాక్షాత్తూ మోక్షాన్ని కూడా ఈ మానవ జన్మలో నుంచే మీరు పొందవచ్చు! అందుకే "మానవజన్మ రావటము, భగవంతునియందు భక్తి కలగటము, సత్పురుషుని సాన్నిధ్యము దొరకటము, మంచి మాటలు వినాలనే ఆసక్తి కలగటము ఎన్ని పూర్వజన్మల పుణ్యఫలమో!" అన్నారు జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యులు.

28. మన గమ్యము - పూజలు, జపాలు, వ్రతాలు, ధ్యానాలు కాదు - మోక్షము మన గమ్యము! ధ్యాస

srimannagaru.com

మార్గములో కర్తృత్వమున్నది - జ్ఞానమార్గములో కర్తృత్వము లేదు. మీకు నిజముగా భగవంతునిపట్ల భక్తి గనుక వుంటే - భక్తి వల్ల కూడా ముక్తి వస్తుంది.

29. ధనమువల్ల జ్ఞానము రాదు - అఖండ వైరాగ్యమువల్ల మీకు జ్ఞానము కలుగుతుంది. సోదర మహాశయులారా! వైరాగ్యమనేది ఒక కత్తిలాంటిది. ఈ వైరాగ్యమనే కత్తితో ఎవడు తన మోహమనే వృక్షాన్ని నరుకుకుంటాడో - వానికి మాత్రమే జ్ఞానము కలుగుతుంది. అప్పటి వరకు ఈ శవాలను ఇలా మోస్తూ వుండవలసినదే!

30. ప్రియమైన ఆత్మబంధువుల్లారా! నా మాటలు మీ హృదయాలను తాకుటలేదా? జ్ఞానములేని ఈ జన్మ వ్యర్థము. వ్యర్థము. వ్యర్థము! మీ స్వరూపము - సుఖ స్వరూపము, శాంతి స్వరూపము, కాంతి స్వరూపము, జ్ఞాన స్వరూపము! కాని "నేను" అనే రాక్షసుడు మిమ్మల్ని మీ స్వరూపమునుంచి దూరము చేస్తున్నాడు. మీ చదువుతో, సంపదతో, కీర్తితో ఆ రాక్షసుణ్ణి మీరు అలంకరిస్తున్నంతకాలము మీకు సుఖము ఎలా వస్తుంది? మిమ్మల్ని తెలుసుకోవటానికి మీకు మీరే అడ్డుగా ఉన్నారు - మిమ్మల్ని మీరు మింగలేరా? తన్ను తాను మింగినవాడే యోగి - లొంగిన వాడు భోగి! పరిణామములో భోగి రోగి అవుతాడు - యోగి జ్ఞాని అవుతాడు.

31. పుణ్యమువల్ల మోక్షము రాదు - జ్ఞానము వల్ల మోక్షము వస్తుంది. పుణ్యము బంగారు సంకెళ్ళు అయితే, పాపము ఇనుప సంకెళ్ళు! బంధించటానికి ఏదైనా ఒక్కటే!

srimmagaru.com

32. సత్యాన్ని ఆచరణలో పెడితే - అదే ధర్మము! ధర్మము తప్పనివానికే దారి దొరుకుతుంది - జ్ఞానము కలుగుతుంది. మీ సొంతబుద్ధిని విడిచిపెట్టకండి - మీ ఆలోచనాశక్తిని ఉపయోగించుకొని మీ బుద్ధికి పదును పెట్టండి. మిమ్మల్ని మీరు వంచన చేసుకొనకపోతే మీకు జ్ఞానము కలుగుతుంది.

33. మీ బుద్ధికి తోచినట్లు చేయుట గొప్పకాదు - మీకు ఇష్టము లేకపోయినా ఈశ్వరుడు చెప్పినట్లు చేయుట గొప్ప! అగ్నిహోత్రములో నెయ్యి వేసినంత మాత్రాన అది యజ్ఞము కాదు - మీలోని దుష్టవాసనలను విడిచి పెట్టటమే నిజమైన యజ్ఞము! భగవంతుని గురించి శ్రద్ధగా శ్రవణము చేయుట యజ్ఞము, మననము చేయుట యజ్ఞము, ధ్యానము చేయుట యజ్ఞము.

34. మీ శరీరమునకు ముగింపు వుందిగానీ - మీలోని జీవునికి జ్ఞానము కలిగేవరకు ముగింపు లేదు. లోపల అజ్ఞానము ఉన్నంతకాలము ఈ లోకముమీద మీకు మోహము పోదు. సత్యాత్మ దర్శనమయ్యే వరకు కామము ను జయించుట కష్టము. మీరు దేవుణ్ణి దేవునికోసమే పూజించండి. మీరు ధ్యానము చేసినకొలది మీలోని ప్రాపంచిక వాసనలు సన్నగిల్లిపోతాయి. మీరు అరుణాచలే శ్వరుణ్ణి స్మరిస్తే - ఆయన మిమ్మల్ని తరింపచేస్తాడు. స్మరణ స్నానమువంటిది. అది మీ మనస్సును శుద్ధి చేస్తుంది.

35. "అర్థార్థి" అంటే కేవలము డబ్బును మాత్రమే ఆశించేవాడని కాదు. ఈ సృష్టికి సంబంధించినది ఏది

srimmagaru.com

ఆశించినా వాడు అర్థార్థే! మనిషికి ధనము అవసరమే - కాని ధనము వలన జ్ఞానము రాదు - ఆత్మ తెలియదు. ధనము వలన ఆత్మ తెలిస్తే - ఈ లోకములోనున్న ధనవంతులకందరికీ ఆత్మ తెలియాలి - కాని ఏ ధనవంతుడికైనా ఆత్మ తెలిసినదా! అంతమాత్రము చేత ధనానికి విలువ లేదని కాదు. మీకు ధనము ఉంటే దానాలు చేయండి - మీకు పుణ్యలోకాలు వస్తాయి - ఉన్నత జన్మలనిస్తాయి. మీరు సత్వగుణముతో దానము చేస్తే - మీలోని దోషాలు తగ్గి, ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి వస్తారు. మీ సుఖాల కోసము ఖర్చు పెడుతున్న డబ్బు భౌతికంగా మీకు భోగాలను తీసుకువస్తుంది. ఆ భోగం అనుభవించేటప్పుడు బాగానే ఉంటుంది - కాని ఆ భోగం వాసనగా మారి మిమ్మల్ని జన్మజన్మలకు పట్టిపీడించి, మీకు గతినికూడా నిరోధిస్తుంది. కాని ఎదుటివారి శ్రేయస్సుకోసం మీరు ఖర్చుపెట్టే డబ్బు మాత్రము వృధా కాదు - అది మరుజన్మకు కూడా మీ వెంట వస్తుంది - మీకు ఉన్నత జన్మలనిస్తుంది. "ఎదుటి వారికిచ్చేది ప్రతీది తిరిగి మీకే వస్తుందని తెలిస్తే - ఇవ్వకుండా ఎవరు ఉండగలరు?" అన్నారు శ్రీ రమణ స్వామి. దానము వేరు - ధర్మము వేరు. ధర్మము ఎవ్వరికైనా చేయవచ్చును - కాని దానము మాత్రము పాత్ర ఎరిగి దానము చేయాలి. అపాత్రదానము వలన పాపము వస్తుంది. సత్పురుషునికి, సహృదయునికి, సద్వినియోగం చేసే వాడికి విచారము లేకుండా వినయముతో దానము చేస్తే - పుణ్యం వస్తుంది - జ్ఞానమువైపు దారి కనిపిస్తుంది. దానము పట్టేవాడు ఉన్నాడు కాబట్టే మీరు దానము చేయ

srimmagaru.com

గలుగుతున్నారు - లేకపోతే ఎవరికి దానము చేస్తారు? కనుక మీరు దానము చేస్తున్నందుకు గర్వపడకండి. ఆ అవకాశాన్ని భగవంతుడు మీకు ఇచ్చినందుకు కృతజ్ఞత కలిగి ఉండండి. మీకు ధనం ఉంటే - దాన్ని చూసి పొంగి పోకండి. గతించిన కాలములో ఒక్క రోజునైనా మీ ధనం వెనుకకు తీసుకురాగలదా? మీ పెట్టెలోన్న ధనం కాటి వరకైనా మీకు తోడు వస్తుందా? మరి దేనిని చూచుకొని మీరు గర్వపడుతున్నారు?

36. చేతితో చేసే పూజకంటే, నోటితో చేసే జపము కంటే, మనస్సుతో చేసే ధ్యానము కంటే - రమణస్వామి చెప్పిన విచారణ మార్గము గొప్పది.

37. శవము కాలేటప్పుడు ఎగత్రోసే కట్టె కూడా చివరికి ఆమంటల్లో కాలిపోతుంది. అదేవిధముగా మీరు సాధన చేయగా చేయగా మీకు జ్ఞానం కలుగుతుంది. ఆ జ్ఞానాగ్నిలో మీలోని సాధనచేసేవాడు కూడ చివరికి కాలిపోతాడు.

38. దుష్టులు అకారణముగా మంచివారి హృదయాలను గాయపరుస్తారు. కనుక మీ స్వార్థం కోసమైనా మీరు దుష్టులకు దూరముగా ఉండండి - సజ్జనులను ఆశ్రయించండి. సజ్జన సాంగత్యమువల్ల మీ సాధనతో పనిలేకుండానే మీ దుష్ట సంస్కారాలు రాలిపోతాయి. చల్లని గాలి వీస్తుంటే విసనకర్రతో పనేముంటుంది?

39. మరణకాలమందు తనను స్మరించినా మోక్షం ఇస్తానన్నాడు గీతలో వాసుదేవస్వామి. సోదరమహాశయు

srimmmagaru.com

లారా! పరమాత్మ చెప్పినది నిజమే - కాని మరణకాల మందు మనము స్మరించలేము. జీవితము పొడుగునా ఏ కోరికల్ని మీరు ప్రీతితో ఆచరించారో అవే మీకు మరణ కాలమందు, మీ ప్రాణ ప్రయాణ ఘడియల్లో మీకు జ్ఞాపకం వస్తాయి తప్ప - పరమాత్మ మీకు గుర్తుకు రాడు. మీ తలంపులే మీ స్వాధీనములో లేనప్పుడు మీరు చివరి ఘడియల్లో పరమాత్మను ఎలా స్మరించగలరు? తలంపులు తన అదుపులో లేనివాడికి స్వేచ్ఛ లేదు. అది ఒక్క జ్ఞానికే సాధ్య పడుతుంది.

40. మీరు జ్వరముతో బాధపడుతున్నప్పుడు మీకు ఇష్టమున్నా - లేకపోయినా మీరు మందు బిళ్ళలు మింగితే ఆ మందు పనిచేసి మీ జ్వరము తగ్గిపోతుంది. అదే విధముగా, మీకు ఇష్టమున్నా లేకపోయినా మీరు భగవన్నామస్మరణ చేయుటవల్ల మీకు ప్రాపంచిక జ్వరము తగ్గి - మీ మనస్సు మీ స్వాధీనములోనికి వస్తుంది. మీరు సత్యాన్ని దర్శిస్తారు.

41. మీలోనున్న అజ్ఞానాన్ని విడిచిపెడితే జ్ఞానము మీలోనే వుంది. జ్ఞానాన్ని మీరు సంపాదించనక్కరలేదు - అజ్ఞానాన్ని విడిచిపెడితే చాలు.

42. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకున్నవాడే నిజమైన తెలివిగలవాడు. శాంతిలేనివాడికి సుఖము లేదు. సుఖము లేనివాడికి జ్ఞానము రాదు.

43. మీకు అనేక తలంపులు వస్తున్నాయి. వాటిలో ప్రాపంచిక వాసనలు బలంగా ఉన్నాయెూ - భగవంతునికి

srimannagaru.com

సంబంధించిన వాసనలు బలంగా ఉన్నాయో మీరే పరిక్షించుకోండి. మీరు దేనిని కోరుకుంటే వాటినే ఇస్తాడు ఈశ్వరుడు. మీలోన్న వాసనలు మీకు తెలియకుండా బయటికి పోవు. మీలోన్న అన్ని కోరికలను విడిచిపెట్టి, మోక్షము పొందాలనే కోరికను ఒక్కదానినే మీరు గట్టిగా పట్టుకోండి - మీకు ఆత్మ దర్శనం అయిన తరువాత ఆ కోరిక కూడా రాలిపోతుంది.

44. సుఖనిద్ర కొరకు సదుపాయాలు సమకూర్చుకుంటున్న మీరు - జ్ఞానం కొరకు ఏమీ సమకూర్చుకోరా? ఎంతకాలము జీవించామన్నది ముఖ్యము కాదు - ఎలా బ్రతికామన్నదే ముఖ్యము. నాలుగు రోజుల తీర్థయాత్రలకే ఎన్నో రోజుల ముందునుంచి సర్దుకుంటామే - మరి ఈ దేహమును విడిచివెళ్ళే తిరిగిరాని మహా ప్రయాణము కోసము ఏమీ సర్దుకోరా?

45. భగవంతునివైపు మీరు చేస్తున్న ప్రయాణము తెగిపోతుందని మీరు అనుకోవద్దు - దేహాలు మారినా, పరిసరాలు మారినా మీ ప్రయాణము ఆగిపోదు. మంచి చేసినవానికి దుర్గతిలేదని గీతలో పరమాత్మ చెప్పాడు. పరమాత్మ అబద్ధీకుడు కాడు.

46. ఈ జన్మలో మిమ్మల్ని పట్టిపీడిస్తున్న ఈ వాసనలు పూర్వ జన్మలో మీరు ప్రీతితో చేసినవే! పూర్వ జన్మలలో వాటివెంట మీరుపడితే - ఈ జన్మలో అవి మీ వెంట పడుతున్నాయి. అప్పుడు చేసినవే ఇప్పుడు కన్పిస్తున్నాయి. వాటినుంచి బయటపడటానికే సాధన! మీరు

srimamagaru.com

దేవుణ్ణి పూవులతో ఆరాధించినట్లే - మాటలతో, చేతలతో మీరు ఈ లోకాన్ని ఆరాధిస్తే మీకు జ్ఞానం తప్పక కలుగుతుంది.

47. భక్తి కూడా బంగారమే! మీరు దేహానికి అలంకరించుకునే బంగారం కాటివరకైనా మీకు తోడురాదు - కాని భక్తి అనే బంగారము జన్మజన్మలకు మీ వెంట వస్తుంది. మీకు ఉన్నత జన్మలనిస్తుంది. అజ్ఞానము నుంచి మిమ్ములను విడుదల చేస్తుంది.

48. మీ శరీరము "నేను" అని అనుటలేదు. "ఈ శరీరము నాది" అని మీరు అంటున్నారు. మీలోపలనుంచి ఆ "నాది" అనేవాడు ఎవ్వడో మీరు తెలుసుకుంటే మీరు ఈ చావు పుట్టుకల వలయములోనుంచి బయట పడతారు.

49. మీరు ఐశ్వర్యాలు, అందమైన దేహాలు కోరుకుంటున్నారుగాని - అందమైన ఆలోచనల్ని మీలో ఎందరు కోరుకుంటున్నారు? అందరూ శుభాలనే కోరుకుంటారు - కాని శుభాల వెంట అశుభాలు కూడా వచ్చితీరుతాయి. మనిషి వెంట నీడలాగ - సుఖము వెంట దుఃఖము కూడా వచ్చి తీరుతుంది. మీ దుఃఖములోనుంచి మీరు బయట పడుటకోసమే మీరు ఈశ్వరుణ్ణి పూజిస్తున్నారుగాని - ఈశ్వరుని కోసం కాదు. ఈ లోకంలో ఎక్కడ చూచినా స్వార్థం, అసూయ, ఆత్మస్తుతి, పరనింద తప్పితే ఏముంది? అందుకే ఈ లోకంలో ఇంత అశాంతి, దుఃఖము తాండవిస్తున్నాయి.

srimmagaru.com

50. మన అందరి రూపాలు, తలంపులు రకరకాలుగా ఉండటానికి కారణం - పూర్వ జన్మలలో మన ఆలోచనలు వేరు, అభిరుచులు వేరు, ఆచరణలు వేరు. అందుకే ఈ లోకంలో ఇంత భిన్నత్వము కనిపిస్తున్నది.

51. కులముకంటే గుణము గొప్పది. మతముకంటే మానవత్వము గొప్పది. మీరు కూరగాయలు కొనుక్కునేటప్పుడు పుచ్చు వంకాయల్ని ఎవరైనా కొనుక్కుంటారా? మరి స్నేహం చేసేటప్పుడు గుణహీనుడితో స్నేహాన్ని ఎందుకు కోరుకుంటున్నారు? గుణహీనుల బ్రతుకులు భవిష్యత్తులో చితికిపోతాయి. చీకటి లోకాలే చివరికి వారికి మిగిలేది!

52. జన్మించిన ప్రతీదానికీ వికారం ఉంటుంది - జన్మించని దానికి వికారం లేదు. మీరు అసలు జన్మించనే లేదు - జన్మించినది మీ శరీరము. పెరుగుతున్నది మీ శరీరము, మరణిస్తున్నది మీ శరీరము, మీరు ఆత్మ! ఆత్మకు మరణం లేదు - జననం లేదు. అది నిత్యము - సత్యము. భగవంతుడు చెప్పిన ఈ మాటలు నిజమైనప్పటికీ - మన బుద్ధిలోని దోషం వల్ల ఆ నిజం మనకు అందుటలేదు. కాబట్టే తనమాటల్ని నమ్మమని చెప్పాడు భగవంతుడు.

53. వాసనా క్షయము కోసమే మనము ఈ భూమి మీదకు వచ్చాము - ఈ భూమి మనది కాదు. మన వాసనలు మన హృదయములో దాగివుండి, మరణకాల మందు హృదయములో నుంచి బయలుదేరి మెదడులో విజృంభిస్తాయి. అప్పుడు వాటిలో బలమైన వాసన మీరు చివరి శ్వాసను విడిచిపెట్టేటప్పుడు మీ మెదడును ఆక్రమిం

srimannagaru.com

చుకుంటుంది. దానిని బట్టి మీకు భవిష్యత్తు జన్మ నిర్ణయమౌతుంది. జీవితము పొడుగునా ఎవడు అందముగా జీవిస్తాడో - వాడికే జ్ఞానము కలుగుతుంది.

54. ఈ బాహ్యేంద్రియములు స్మశానములోనే కాలిపోతాయి. కాని లోపల వున్న సూక్ష్మేంద్రియాలు మాత్రము స్మశానములో కాలవు. అవి మరుజన్మకు కూడా మీ వెంట వస్తాయి. కనుక మీరు విన్నా, చూచినా, ఆలోచించినా పవిత్రతను గురించే ఆలోచించండి - మీరు పవిత్రులు అవుతారు.

55. తనలో ప్రకాశిస్తున్న ఆత్మను తెలుసుకునే వరకు ఏ జీవుడూ స్వతంత్రుడు కాడు - తన అహంకారానికి తాను బానిసే! బానిసలకు ఈశ్వరుడు తన స్వరూపాన్ని ప్రసాదించడు.

56. కేవలము చెప్పడు మాటలమీదే ఆధారపడి మీరు ఎన్నాళ్ళు బ్రతుకుతారు? మీ బుద్ధికి పనిచెప్పరా? మీ బుద్ధికి పని చెప్పనప్పుడు భగవంతుడు మీకు బుద్ధిని ఎందుకు ఇచ్చినట్లు? మీ బుద్ధికి అందినంతవరకూ మీ వివేకాన్ని విడిచిపెట్టకండి. కాని, కేవలము మీ తెలివితేటలే గమ్యము చేర్చలేవు కాబట్టి మీ బుద్ధికి అందని విషయాన్ని ఈశ్వరుడిమీద భారం వేసి, విశ్వసించండి.

57. ఒక మనిషిని జ్ఞానిని చేయుట గొప్పగాని, మరణించిన వాడిని బ్రతికించుట గొప్పకాదు. మహిమలు చేసి మరణించిన వాడిని బ్రతికించకపోయినా - వాడు మరలా ఎలాగూ తిరిగి జన్మిస్తాడు కదా!

srinannagaru.com

58. మీ దేవుణ్ణి మీరు ప్రేమించుకోవచ్చును - కాని ఎదుటివారి దేవుణ్ణి మీరు నిందించకండి. రూపాయి మీ దగ్గరవున్నా - నా దగ్గర వున్నా దాని విలువ రూపాయే కదా? ఎదుటి వ్యక్తి మేలుకోరి మీరు కోపపడినా అది పాపము కాదు - ద్వేషముతో నిందించడమే పాపము.

59. అవతారపురుషులు ఈ లోకంలోకి కారణ నిమిత్తం వచ్చారు - కాని మనము కర్మనిమిత్తము వచ్చాము.

60. కోరికలు లేనివాడికి కోపము రాదు - కోపము లేనివాడికి శోకము లేదు. శోకము లేనివాడే నిజమైన సుఖి.

61. మాటకు మాట ప్రతీకారము కాదు - మౌనమే దానికి సమాధానమని మన శాస్త్రము చెబుతున్నది. శాస్త్రము ప్రమాణము గాని మనబుద్ధి కాదు. రూపదృష్టి ఉన్నవాడికి వాడి బుర్రలో ఉన్నదే శాస్త్రములో కన్పిస్తుంది గాని వాడికి శాస్త్రము అర్థం కాదు.

62. శబ్దానికి మీ మనస్సును అర్పిస్తే దాని అర్థము మీకు తెలుస్తుంది. శబ్దము చెరువైతే - నిశ్శబ్దము సముద్రము లాంటిది. మీకు శబ్దము తక్కువ ఉపకారము చేస్తుంది - నిశ్శబ్దము ఎక్కువ ఉపకారము చేస్తుంది. శాస్త్రము చదువుట, వినుట చేయని ఉపకారము మౌనము మీకు చేస్తుంది.

63. ఏకాంతమంటే అందరికీ భయమే! కాని మనము ఈ లోకములోనికి ఒంటరిగానే వచ్చాము - మరల ఈ లోకాన్ని విడిచివెళ్ళేటప్పుడు కూడా మనము ఒంటరిగానే తిరిగివెళ్ళాలి. ఈ నిజాన్ని మీరు మరిచి

srimmagaru.com

పోకండి!

64. హృదయములో మోహమున్న వాడు ఒంటరిగా ఉండలేడు. ఈ జన్మలోనైనా, మరుజన్మలోనైనా మోహ మున్న వాడికి, రాగమున్న వాడికి రోగము తప్పదు. కామ ప్రభావమునకు కాల ప్రభావమునకు లోనవుతున్న మనిషి - స్వతంత్రతను కోల్పోతాడు - పాపము చేసితీరతాడు. నియంతేంద్రియుడు మాత్రమే తన అహంకారమును సంస్కరించుకోగలడు. నియంతేంద్రియుడు కానివాడు జితేంద్రియుడు కాలేడు. జితేంద్రియుడు కానివాడు అతీంద్రియుడు కాలేడు.

65. వివేకము వలన వచ్చే వైరాగ్యము నిలబడు తుందిగాని - నిరాశ వల్ల వచ్చే వైరాగ్యము నిలబడదు.

66. విషయము అర్థము కానంతవరకు మీ నిగ్రహ ము వలన ప్రయోజనము లేదు. "నేను" పోయినా "నాది" పోతుంది - "నాది" పోయినా "నేను" పోతుంది. "నేను" అంటే అహంకారం - "నాది" అంటే మమకారం. ఈ "కారం" ఉన్నంతకాలమూ మీకు కన్నీళ్ళు తప్పవు.

67. పక్షి ఆకాశములో విహరించటానికి దానికి రెండు రెక్కలూ ఎంత ముఖ్యమో - మీకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటే - "ధైర్యము - ప్రేమ" అనే రెండు సుగుణాలను మీరు కూడా సంపాదించుకోండి.

68. మీరు భగవంతుణ్ణి వరాలు కోరితే ఇస్తాడు. కాని ఆ వరాలు అనుభవిస్తే ఖర్చైపోతాయి. కాని ఆ వరాలు మీరు అనుభవించేటప్పుడు మీరు అనుభవించిన భోగం

srimmagaru.com

మాత్రం వాసన రూపంలో మిమ్మల్ని జన్మజన్మలకూ పట్టి పీడిస్తుంది. వాటినుంచి బయటపడటానికి మరలా ఎంతో సాధన చేయాలి. ఎన్నో జన్మలు ఖర్చుపెట్టాలి.

69. ప్రతిమనిషి నిద్రను కోరుకుంటాడు - ఎందుచేత? నిద్రలో సుఖముంది కాబట్టి! మరి నిద్రలో ఆ సుఖము ఎక్కడి నుంచి వస్తున్నది? గాఢనిద్రలో మీ మనస్సు దాని మూలములో అణిగి వుంటుంది. దాని మూలములో ఏముంది? - సుఖముంది! గాఢనిద్రలో మీరు సుఖముగా ఉన్నప్పటికీ - సుఖముగా ఉన్నామనే సంగతి నిద్రలో ఉండగా మీకు తెలియుటలేదు - దానికి కారణం అక్కడ తెలుసుకునే మనస్సు లేదు కాబట్టి! మరి గాఢనిద్రలో సుఖముగా ఉన్నామనే సంగతి మీలో ఎవరైనా ఉండి చూస్తే మీరు చెపుతున్నారా - చూడకుండానే చెపుతున్నారా? ఆ చూసే మీరెవరు? ఆ చూసే మీరు మెలుకువలో కూడా ఉన్నారు. కాని నిద్రనుంచి మీకు మెలుకువ రాగానే "నేను" అనే తలంపు వస్తుంది. ఆ "నేను" తలంపునకు మిగిలిన తలంపులన్నీ వస్తున్నాయి. మీ తలంపులే మిమ్మల్ని మీ స్వరూపమునుంచి దూరము చేస్తున్నాయి. ఆ తలంపుల మూలాన్ని మీరు తెలుసుకునే వరకు - మీకు ఈ మనస్సు యొక్క బెడద తప్పదు. నిద్రలో మీరు సుఖముగా ఉన్నారు - కాని సుఖముగా ఉన్నామనే సంగతి మీకు తెలియదు. మెలుకువలో మీరు ఉన్నారని మీకు తెలుసు - కాని మీరు సుఖముగా లేరు. ఆ గాఢ నిద్రలోనున్న సుఖాన్ని మెలుకువలోనుండగా ఎవ్వడు తన సొంతము చేసుకుంటాడో - వాడే నిజమైన సుఖి!

srimmagaru.com

70. మనలో సత్వరజస్తమో గుణములు మూడూ మారుతూ ఉంటాయి. సత్వగుణము వచ్చినప్పుడు దాన్ని మీరు గట్టిగా పట్టుకుంటే - అది పరమాత్మకు దారి చూపి, అదీ తప్పుకుంటుంది.

71. ప్రారబ్ధమనేది దేహానికే పరిమితమవుగాని లోపలి స్థితిమీద దాని ప్రభావము ఉండదు. సాధనచేసి సిద్ధిపొందుటకు - దేహ ప్రారబ్ధమునకు ఎట్టి సంబంధమూ లేదు. ఈశ్వరుడు జీవులకు ఇచ్చిన స్వేచ్ఛ ఒక్కటే - మీరు సాధనచేసి మీ చిత్తాన్ని సంస్కరించుకొనే స్వేచ్ఛ ఒక్కటి మాత్రమే! సిద్ధి పొందినప్పటికీ దేహ ప్రారబ్ధము జరుగు తుంది - కాని దాని ప్రభావము అతనిమీద ఉండదు. స్వప్నములో కనిపించిన దృశ్యములు జాగ్రదావస్థ లోనికి వచ్చిన వెంటనే ఎలా కరిగిపోతున్నాయో - అదేవిధముగా మనకున్న విషయ వాసనలన్నీ జ్ఞానము కలిగిన వెంటనే అదృశ్య మౌతాయి.

72. భక్తి అంటే అందరికీ భయం - కాని భక్తి అంటే ఏమీ లేదు - భగవంతుణ్ణి మరచిపోకుండా నిరంతరము గుర్తుంచుకోవటమే భక్తి! ఇందులో మీకు శ్రమ ఏముంది? కారణభక్తి మిమ్ములను బంధిస్తుంది - ఆ కారణభక్తి మీకు మోక్షానికి దారి చూపి, మిమ్ములను అజ్ఞానమునుండి విడుదల చేస్తుంది.

73. శరీరానికి ఆరోగ్యము - మనస్సునకు అందము ముఖ్యము. దేహము అందముగా ఉన్నంతమాత్రాన ఆ వ్యక్తి జీవితము కూడా అందముగా ఉంటుందని మీరు

srimamagaru.com

అనుకోవద్దు. ఈశ్వరుడు చూసేది మీ హృదయ సౌందర్యమునుగాని - దేహ సౌందర్యమును కాదు. మీ కాలాన్ని, ధనాన్ని మీరు దేహ సౌందర్యము కోసము ఖర్చు పెడుతున్నారుగాని - దేవునికోసము ఖర్చు పెడుతున్నారా?

74. "తపస్సు" అంటే తిండి తినక పోవుట కాదు. స్నానము చేయకపోవుట కాదు. ముక్కు మూసుకొనుట కాదు. కళ్ళుమూసుకొనుట కాదు. నోరు మూసుకొనుట కాదు. ఇల్లు విడిచిపోవుటకాదు - మీ దేహాన్ని తపింపజేసి మీ స్వాధీనంలోకి తెచ్చుకోవాలి. మీ ఇంద్రియాలను నియమించి మీ స్వాధీనములోకి తెచ్చుకోవాలి. మీ మనస్సును నిరోధించి మీ స్వాధీనంలోకి తెచ్చుకోవాలి - అదే తపస్సు! నిరహంకార స్థితిని, నిర్వికారస్థితిని, నిర్విచార స్థితిని, నిష్ప్రపంచ స్థితిని అందుకోవాలి - ఇదే రమణ సందేశం! "అహంకారము లేకుండా జీవించడమే తపస్సు" అన్నారు శ్రీ రమణ స్వామి.

75. ఒక జ్ఞానిని గుర్తించటానికి కూడా మరో జ్ఞాని కావాలి. మీలో లేని ఔన్నత్యాన్ని మీరు ఎదుటివారిలో చూడలేరు. ఒక నిజం మీ బుద్ధికి అందనంతమాత్రాన అది అబద్ధం కాదు - అది మీ బుద్ధిలోని దోషము.

76. "అమ్మా, అమ్మా" అని మీ బిడ్డ పిలపిస్తుంటే ఆ బిడ్డ మీదకు మీ మనస్సు ఎలా పరుగెడుతుందో - మీరు నిరంతరమూ ఈశ్వరుణ్ణే స్మరించుట వలన ఈశ్వరానుగ్రహం మీపైన వర్షిస్తుంది.

77. మీ ప్రదక్షిణల వల్ల మీకు ప్రయాసే మిగులు

srimammagaru.com

తుంది. ఈశ్వరుడు మీ ప్రదక్షిణల్ని చూసి మోసపోయే టంత అమాయకుడు కాదు - మీ హృదయములోని పవిత్రతనే ఈశ్వరుడు చూస్తాడు. ఈశ్వరుడు మీ తలంపులను తెలుసుకోలేనంత మూర్ఖుడు కాదు. కనీసము తలంపులలోనైనా మీరు ఉన్నత భావాలను కలిగి ఉండండి. తలంపులకు మీకు ఖర్చేమున్నది? మీ తలంపులు మరు జన్మకు కూడా మీ వెంట ప్రయాణము చేస్తాయని మర్చి పోకండి.

78. "శవం, శవం" అంటే అది ఎక్కడనుంచైనా వస్తుందా? - రాదు! గాలికాస్తా ఆగిపోతే ఈ శరీరమే ఒక శవం! ప్రాణమున్నంతసేపూ ఎవడి శవాన్ని వాడే మోస్తు న్నాడు - ప్రాణము పోయిన తరువాత నలుగురు మోస్తు న్నారు - అంతే తేడా! ప్రాణప్రయాణ కాలములో హృదయ ములో దాగివున్న వాసనలన్నింటిని, జీవుడు మూటగట్టు కొని దేహమును విడిచి బయటకి పోయిన తరువాతనే ప్రాణము బయటికి పోతుంది.

79. ప్రతీవాడు కొబ్బరికాయ కొట్టి, దేవుణ్ణి బుట్టలో వేసుకోవాలనుకునేవాడే గాని - తన తలకాయలో ఏముందో చూసుకోడు. ఒక పశువుకు అయినాసరే - ఈ తలకాయ కనుక శుద్ధి అయితే - మనిషికంటే ముందు ఆ పశువుకే మోక్షము వస్తుంది. ఈ తలకాయ శుద్ధికాని వానికి జ్ఞానం రాదు - మోక్షం లేదు - జన్మలు తప్పవు.

80. విగ్రహాలు కూడా మన నిగ్రహంకోసమే ఏర్పడ్డాయి. విగ్రహాలను పూజిస్తేనే విగ్రహారాధన కాదు.

srimmagaru.com

తనకంటే భిన్నముగా దేవుడనేవాడు ఒకడు ఉన్నాడనే తలంపు వచ్చినా అదికూడా విగ్రహారాధనే! ద్వైతాన్ని దాటనంతకాలము జీవుడికి జ్ఞానం కలుగదు. మనందరికీ భక్తి కావాలి - కాని శక్తి సరిపోవుట లేదు. ఆ శక్తిని పెంచు కొనుట కోసమే విగ్రహారాధన! మనకు నామరూపదృష్టి ఉన్నంతకాలమూ బాహ్యంగా ఉన్న దేవతా విగ్రహాలు అవసరమే.

81. సోదర మహాశయులారా! మనము గుడిలోని దేవుణ్ణి చూడగానే - మన కళ్ళు మూతపడతాయి. ఇంద్రియాలు నియంత్రించబడతాయి. మనస్సు యొక్క చలనం ఆగిపోతుంది - ఎందుకో తెలుసా? "నేను బయట లేను - నీ లోపల ఉన్నాను. నీ హృదయములో ఆత్మగా నిరంతరము ప్రకాశిస్తున్నాను. నీకు బాహ్యంగా కనిపిస్తున్న నేను దృశ్యము మాత్రమే! నీలోపల ఉన్న నేను మాత్రమే నిజం! కనుక లోపలికి చూడు!" అని భగవంతుడు మన మనస్సును అంతర్ముఖ పరుస్తున్నాడు. అందుకే మనకు తెలియకుండానే మన కళ్ళు మూతపడుతున్నాయి.

82. చెడ్డవాసన వస్తుంటే మీరు ముక్కు మూసు కుంటున్నారు కదా - మరి చెడు తలంపులు వస్తుంటే మీ మనస్సును ఎందుకు నిరోధించరు?

83. ఆధ్యాత్మిక మార్గములో పయనించేవానికి - అయినవారు సహకరించరు, బంధువులు సహకరించరు, విరోధులు సహకరించరు, దేవతలు సహకరించరు - మీ ఇంట్లోని వారే మీకు ముందుగా శత్రువులవుతారు.

srinannagaru.com

భగవంతుని పట్ల మీకున్న నిర్మలమైన భక్తి ఒక్కటి మాత్రమే మీకు సహకరిస్తుంది.

84. మీ అందరికీ నిద్రంటే భయము లేదు - కాని చావంటే మాత్రం భయం! ఎందుచేత? నిద్రలేచిన తర్వాత మరల ఈ దేహమే మీకు కన్పిస్తుంది - మరణించిన తరువాత ఈ దేహము బదులు మరో క్రొత్త దేహము వస్తుంది - అంతే తేడా! మరణము కూడా ఒక తలంపే! మార్పు తెచ్చేదే మరణం!

85. స్మశానమంటే అందరూ భయపడతారు. కాని నిజానికి స్మశానము కూడా మనకు తల్లిలాంటిదే! ఓ తల్లి కడుపులోనుంచి వచ్చిన ఈ దేహాన్ని ప్రాణము పోయిన తరువాత తన కడుపులో శాశ్వతంగా దాచుకుంటున్నది స్మశానమే కదా? మరి దాన్ని చూసి మీరెందుకు భయపడతారు? మన సంస్కారాలను దహించేదే నిజమైన స్మశానం! అది మన హృదయములోనే ఉంది.

86. కళ్ళుండీ మంచిని చూడలేనివాడు గ్రుడ్డివాడు చెవులుండీ మంచిని వినలేనివాడు చెవిటివాడు. నోరుండి మంచి మాటలు చెప్పలేనివాడు మూగవాడు.

87. నీరు పల్లాన నిలుస్తుందిగాని మెరకన ఉండదు. అదేవిధముగా జ్ఞానముకూడా వినయమున్న చోటుకే వస్తుందిగాని గర్వమున్నచోట ఉండదు.

88. ప్రతీ మనిషికీ సుఖం కావాలి. కాని ఆ సుఖం ఎక్కడవుందో తెలియదు. మీరు రాముణ్ణిగురించి, కృష్ణుణ్ణి గురించి ఆలోచిస్తున్నారుగాని - ఆ సుఖం ఎక్కడవుందో

srimmagaru.com

ఎప్పుడైనా ఆలోచించారా? బ్యాంకులో కోట్ల రూపాయ లుంటే మీరు సుఖపడరు - అది మీ సొంతమైతేనే మీరు సుఖపడతారు.

89. కర్మయోగము ఫలితాన్ని ఆశించకుండా పని చేయమని; భక్తియోగము నన్ను నీలో కలుపుకోమని; ధ్యానయోగము మనస్సును ఏకాగ్రపరచి, ఇంద్రియాలను నిగ్రహించి, ప్రాణశక్తిని పెంచుకోమని; జ్ఞానయోగము సత్యాసత్యములను వేరుచేయమని చెపుతున్నాయి.

90. ఆత్మను తప్ప అన్నీ మనమే సృష్టించుకున్నాము - మనము సృష్టించుకున్న వాటిని చూచి మనమే భయప డుతున్నాము - ఇంతకంటే మాయ ఏముంది?

91. విపరీతమైన ఆకలి వేస్తున్నప్పుడు అన్నముకోసం మీ మనస్సు ఎంతగా ఎదురుచూస్తుందో - అంత తపనతో మీరు ఈశ్వరునికోసం ఒక్క క్షణమైనా ఎదురుచూసారా?

92. మీ దేహముమీద ఏమి ప్రారబ్ధము వ్రాసివున్నదో అది మీరు కోరుకున్నా - కోరుకోకపోయినా జరిగే తీరు తుంది. శక్తి మీలోని ఈశ్వరునిది గాని - మీది కాదు. మీ కోరికకేగనుక శక్తి ఉంటే మీరు చావకూడదని కోరు కుంటున్నా ఎందుకు చనిపోతున్నారు? మీ తెలివితేటలు మీ ఆత్మను తెలుసుకొనుటకు సహకరించకపోతే - ఆ తెలివి తేటల యొక్క ప్రయోజనం ఏమిటి? మీరు చదివిన చదువులే గనుక నిజమైతే - మీలోని అజ్ఞానం ఎందుకు పోవుటలేదు? పశువులకు లేని ఆలోచనాశక్తిని మనకు ఈశ్వరుడు ప్రసాదించాడు - మరి మన బుద్ధికి పనిచెప్ప

srimmagaru.com

నప్పుడు మనుష్యులకు, పశువులకు తేడా ఏముంది?

93. వర్తమానకాలాన్ని విడిచిపెట్టి ప్రతీమనిషి భూత భవిష్యత్తు కాలాలను గురించి ఆలోచిస్తూ - వర్తమాన కాలాన్ని చంపివేస్తున్నాడు. ఆ భూతభవిష్యత్తు కాలాలు కూడా ఒకనాటి వర్తమాన కాలమేకదా - ఏముంది ఆలో చించటానికి? మీరు ప్రయాణం చేస్తున్నప్పుడు ఆ మార్గ ములో ఏదైనా వంతెన ఉంటే ఆ వంతెన సమీపించాక వంతెనదాటతారా - లేక ఆ వంతెన రాకముందే దాన్ని గురించి ఆలోచిస్తూ మీరు అక్కడే కూర్చుంటారా?

94. కలలవల్ల కూడా ప్రయోజనముంది - మీ హృదయములో ఏమి ఉందో మీకు తెలుస్తుంది. రాత్రులు వచ్చే కలలు పొట్టి జీవితాలు - మీరు జీవిస్తున్నవి పొడుగు జీవితాలు. కలలో అనుభవించేది సూక్ష్మ శరీరము - జీవితములో అనుభవించేది స్థూల శరీరము - అంతే తేడా!

95. ఎదుటివారి బలహీనతల్ని మీరు తెలుసుకొంటే మీరు సుఖపడరు - మీ బలహీనతల్ని మీరు తెలుసుకొని, వాటిని బయటకు నెట్టివేయగలిగితే మీరు సుఖపడతారు.

96. పుణ్యము చేసినంతమాత్రముచేత మోక్షము రాదు. పుణ్యము చేయగా చేయగా జ్ఞానము పొందాలనే కాంక్ష కలుగుతుంది. అందుకు పుణ్యము చేయమని శాస్త్రములు చెపుతున్నాయి. పుణ్యము బ్రహ్మస్వరూపము.

97. ఆపరేషన్ చేసేముందు సెప్టిక్ అవ్వకుండా ఉండుటకు డాక్టరు తన సామానులను ఎలా శుద్ధి చేస్తాడో - అదేవిధముగా మీ మనస్సును, ఇంద్రియాలను శుద్ధి

srimmagaru.com

చేసుకున్న తరువాత మీరు వాటిని వాడినా మీకు పాపము అంటదు.

98. రాత్రి సమయములో మీరు పడుకునేముందు దైవ ప్రార్థన చేయుట అలవాటు చేసుకోండి - మీకు నిద్రపట్టే ముందు ఉన్న తలంపే మీ నిద్రలోకూడా కొనసాగు తుంది. దానివల్ల మీకు తక్కువ శ్రమతో, ఎక్కువ సాధన జరుగుతుంది.

99. నిజమైన తెలివిగలవాడెవ్వడూ తన తెలివిచేత లో బంధించబడడు - ఆ తెలివి సహాయముతో ఆ తెలివినే అధిగమించి, సత్యాన్ని దర్శిస్తాడు. వాడే నిజమైన తెలివి గలవాడు.

100. "స్వామి" ఒక్కడే! ఈ సొత్తు అంతా ఆయనదే! కాని మీదని అనుకుంటున్నారు - అందుతే మీరు దుఃఖ పడుతున్నారు. "పురుషుడు" ఒక్కడే - పరమాత్మ! (ఆత్మాను భవం అయినవాడే పురుష శబ్దానికి అర్హుడు)

101. "సాధువు, సాధువు" అంటే కాషాయి బట్టలు కట్టినవాడు కాదు - సాధనాసంపత్తి ఎవడికైతే ఉందో వాడే సాధువు! సాధనాసంపత్తి కలవాడే ఆత్మనుంచి అనాత్మను వేరుచేయగలడు.

102. మానవుడు భయములేని స్థితిని పొందేవర కు దుఃఖము వెంటాడుతూనే ఉంటుంది - సత్యవస్తువును దర్శిస్తేనేగాని భయములేని స్థితిని పొందలేడు - "అంతః కరణ శుద్ధి" అనే గేటుద్వారా మాత్రమే మానవుడు సత్యాన్ని దర్శించగలడు - సత్యాన్ని గురించి శ్రవణము, మననము

srimmagaru.com

చేయుటవల్ల మాత్రమే అంతఃకరణశుద్ధి కలుగుతుంది - అప్పుడు ఈ జన్మకు జ్ఞానమనే పండు లభిస్తుంది! సత్య సాక్షాత్కారమే జీవన పరమావధి!

103. మంచిగా జీవించుటకంటే మించిన తపస్సు లేదు. మనిషిగా పుట్టిన ప్రతివాడు మంచినే చేయాలి - చేసిన మంచిని మరచిపోవాలి. మంచిని ప్రేమించాలను కున్నవాడు - కష్టాలను భరించడానికి కూడా సిద్ధపడాలి. మంచివానికి - నిజంగా తాను మంచివాడిననే సంగతి కూడా తెలియదు. జీవితము పొడుగునా మంచిగా జీవించేవానికి మనస్సు యొక్క పొరలలో దాగివున్న దోషాలు, లోపాలు, పాపాలు రాలిపోయి - జ్ఞానమువైపు దారి కనిపిస్తుంది. "మంచితనమే జ్ఞానము" అన్నాడు సోక్రటీసు.

104. మానవుడు తన స్వరూపాన్ని విడిచిపెట్టి ప్రయోగశాలల్లో పరిశోధనలు చేస్తే - శారీరక భోగాన్ని పొందవచ్చునుగాని సుఖాన్ని మాత్రము పొందలేడు. నిజమైన సుఖము ఒక్క ఆత్మలోనే ఉంది. భోగము వల్ల ఇంద్రియాలు చల్లబడినా - హృదయము మాత్రము చల్ల బడదు. జాతి గమ్యము జ్ఞానముగాని - భోగము మాత్రము కాదు. సాపేక్షిక జ్ఞానము, సాంకేతిక జ్ఞానము మానవ జాతికి బాహ్యమైన సుఖాన్ని తీసుకురావచ్చును - అంత మాత్రము చేత మానవుడు అజ్ఞానము నుంచి, అవిద్య నుంచి, దుఃఖమునుంచి, సంసార బంధమునుంచి విడుదల పొందలేడు.

srimmagaru.com

105. తనను తాను తెలుసుకోని మానవుడు ఎన్ని విషయములు నేర్చినా మహాత్ముడు కాజాలడు. ఒక దురాత్ముడిని కూడా మహాత్ముడిగా మార్చగలశక్తి యోగానికి మాత్రమే ఉన్నది. యోగశాస్త్రాన్ని అర్థము చేసుకోనంత కాలము - ఈ సమాజానికి దాని విలువ కూడా తెలియదు. ధర్మాన్ని విడిచిపెట్టిన మానవుడు వివేకవంతుడు కాజాలడు. ధర్మానికి దూరమైన సమాజము సుఖానికి దూరము గాక తప్పదు. తన అల్పత్వాన్ని, స్వల్పత్వాన్ని తొలగించుకోనుట కోసమైనా మానవుడు ధర్మాన్ని ఆశ్రయించవలసి వుంది. అప్పడే మానవుడు జ్ఞాన శిఖరాన్ని అందుకోగలడు.

106. ఈశ్వరుణ్ణి మనము తెలుసుకొనుటకు మనకు ఈశ్వరుడు ప్రసాదించే శక్తినే "అనుగ్రహం" అంటారు. ఆ ఈశ్వరానుగ్రహం కోసం మనము చేసే ప్రయత్నమే "సాధన". మానవుడు దుఃఖమునుంచి విడుదల పొందుటకు చేస్తున్న ప్రయత్నములో దేవునియొక్క అన్వేషణకూడా ఒక భాగమే! "ఈశ్వరానుగ్రహం" అనేది ఎప్పుడూ ఉంది. అది మనకు అందకుండా మనలోని దుష్టగుణాలే మనకు అడ్డువస్తున్నాయి. మన ప్రయత్నములో లోపము లేకుండా త్రికరణశుద్ధిగా సాధనచేస్తే - మానవుడు పూర్ణస్థితిని అందుకుంటాడు. కాని, మానవుడు శనిగ్రహమునుంచి బయటపడుటకు పూజలు, జపాలు, వ్రతాలు చేస్తున్నాడే గాని - అజ్ఞానమనే గ్రహమునుంచి బయటపడుటకు ప్రయత్నము మాత్రము చేయుటలేదు. అజ్ఞానమే దుఃఖముగా, రోగముగా, బాధలుగా పరిణమిస్తున్నదని ఈ జీవులు తెలుసుకొని తీరాలి. అజ్ఞానానికి మించిన హింస మరొకటి

srimmagaru.com

లేదు.

107. నైతిక విలువలను విడిచిపెట్టి పూజ చేసినా, జపము చేసినా, ధ్యానము చేసినా, అది భక్తి కాదు - రాక్షస భక్తి! కళ్యాణ గుణములు గలవాడే నిజమైన భక్తుడు. కళ్లతోటి చూస్తున్నట్లే, చెవులతోటి వింటున్నట్లే, మీ బుద్ధితోటి కూడా ఆలోచించగలగాలి. బుద్ధితో మానవుడు ఆలోచించనప్పుడు ఈశ్వరుడు మనకు మెదడును ఎందుకు ప్రసాదించినట్లు? మెదడుకు పని చెప్పనప్పుడు మనిషికి, జంతువుకూ తేడా ఏముంది? ఆలోచన అమృతముతో సమానము. ఆలోచన లేని మనిషి అన్ని విధాలా పతనమౌతాడు.

108. మానవుల్ని అజ్ఞానమనే సంసారమునుంచి దాటించడానికే అవతారపురుషులు, ఆచార్యులు ఈ భూమి మీద అవతరించారు. మతాలు పుట్టినది కూడా అందుకే! జ్ఞానము ఒక్కటే శాశ్వతమైనది. జ్ఞానానికి వేరుగా మోక్షము లేదు. అజ్ఞానముతో జన్మించినా జ్ఞానముతో మరణించాలి - కనీసము జ్ఞానాన్వేషణలోనైనా మరణించాలి. ఏడుస్తూ పుట్టినా నవ్వుతూ చావాలి. జ్ఞానము పొందకుండా మనిషి మరణిస్తే అపారమైన కష్టానికి, నష్టానికి గురి అవుతాడు.

109. కోరికతో పనిచేసే ప్రతివాడూ కూలివాడే! కూలివాడు స్వతంత్రుడు కాడు - పరతంత్రుడు. బానిసలకు భగవంతుడు తన స్వరూపాన్ని ప్రసాదించడు. జీవులు సాధన చేసి సత్యాన్నను దర్శించలేకపోతే - బానిసలుగా

srinannagaru.com

జీవిస్తూ, భయములో కూరుకుపోయి, చివరికి బానిసలు గానే మరణిస్తారు.

110. కష్టాలురాకుండా, దుఃఖాలు రాకుండా చూడమని భగవంతుణ్ణి ప్రార్థించే భక్తులు ఉన్నారుగాని - కష్టాల్ని దుఃఖాల్ని ఈశ్వరప్రసాదాలుగా స్వీకరించి, ఆనందముగా భరించే భక్తులు ఎందరు ఉన్నారు?

111. అహంకారమే పాపం! అహంకారాన్ని అతిక్రమించలేని మానవుడు అజ్ఞానమనే సుడిగుండములో పడి కొట్టుకుపోవలసినదే! అహంకారాన్ని అలంకరించుకొనే మనిషి సమాజ శ్రేయస్సును కోరలేడు - మోహముస్న మనిషి పాపముచేసి తీరతాడు. మనిషి హృదయములో మోహమున్నంత కాలము సమాజాన్ని అవినీతి, అజ్ఞానము, దారిద్ర్యము విడిచి పెట్టవు. సమాజాన్ని సమత్వమువైపు నడిపి, దుఃఖమునుంచి విడుదల చేయగల శక్తి ఒక్క జ్ఞానానికి మాత్రమే ఉంది. దేశానికి ఆర్థిక ఉద్యమము పారిశ్రామిక ఉద్యమము, రాజకీయ ఉద్యమము ఎంత అవసరమో - ఆధ్యాత్మిక ఉద్యమముకూడా అంతే అవసరము. ఆధ్యాత్మిక విద్యతో సంబంధములేని జాతికి సమగ్రత చేకూరదు.

112. మానవుణ్ణి బంధించేది అజ్ఞానమేగాని సంసారము కాదు. అజ్ఞానమున్నంతకాలమూ మానవుడు స్వార్థము కోసము పాపాలు చేస్తాడు. స్వార్థానికి మించిన పాపము మరొకటి లేదు. స్వార్థపరుడు సమాజ శ్రేయస్సుకు సహకరించలేడు. మనస్సు అదుపులో ఉన్నవాడు మాత్రమే

srimmagaru.com

పాపదూరుడు కాగలడు.

113. మహాత్ముడంటే మనో మూలము తెలిసిన వాడు. ఆచార్యుడంటే తాను ఆచరించి ఎదుటివారిచేత ఆచరింప చేసేవాడు, జిజ్ఞాసువు అంటే జ్ఞానముపట్ల అపేక్ష కలవాడు. ముముక్షువు అంటే మోక్షముపట్ల అపేక్ష కల వాడు. జ్ఞాని అంటే జ్ఞానము గలవాడు. యోగి అంటే యోగము కలవాడు. భక్తుడంటే భక్తి కలవాడు. సాధువు అంటే సాధనా సంపత్తి కలవాడు.

114. అదృష్టము అరచేతిలోని గీతలలో లేదు - మానవుడు చేసే కృషిలో వుంది. జాతకాల పేరుతో వాస్తవ జీవితానికి మీరు దూరము కావద్దు. మీరు మంచిచేస్తే మంచి - చెడ్డ చేస్తే చెడ్డ మీకే ఎదురు వస్తాయి. భగవంతు ని పిలుపు ఎప్పుడు వస్తుందో మనకు తెలియదు. ఏరోజు కారోజు ఆ పరమాత్మ పిలుపు కోసము మనము సిద్ధముగా ఉండాలి. పిలుపు వచ్చినప్పుడు "నాకు వీలుపడదు" అని మనము శెలవు పెట్టడానికి అవకాశము లేదు. దేహముం డగానే సాధనచేసి, ఆత్మసిద్ధిని పొందినవాడు మాత్రమే చావుచేతిలో నుంచి బయటపడతాడు.

115. మరణమువల్ల దేహముతోన్న సంబంధ ము తెగిపోతుందేగాని - అహంకారముతోన్న సంబంధ ము మాత్రము తెగదు. మరణము అంటే మార్పు - ఒక దేహములోనుంచి మరొక దేహములోనికి! దేహాలు మారినంత మాత్రాన పరిసరాలు, పరిస్థితులు మారవచ్చు నుగాని - జ్ఞానము మాత్రము కలుగదు.

srimannagaru.com

116. దేహము పుట్టినప్పుడు మనిషి పుట్టలేదు - అహంకారము పుట్టినప్పుడే మనిషి పుట్టాడు. దేహము చనిపోయినప్పుడు మనిషి చనిపోవుట లేదు - అహంకారము చనిపోయినప్పుడే మనిషి చనిపోతున్నాడు. అహంకారము యొక్క పుట్టుకే నిజమైన పుట్టుక - అహంకారము యొక్క చావే నిజమైన చావు. అంతేగాని దేహముయొక్క పుట్టుక పుట్టుకా కాదు - దేహము యొక్క చావు చావూ కాదు. ఈ నిజాన్ని మానవుడు తెలుసుకునే వరకు ఈ జనన మరణ చక్రమునుంచి బయట పడలేడు. ఈ నిజాన్ని తెలుసుకోవడానికే ఈశ్వరుడు మనకు బుద్ధిని ప్రసాదించాడు. అదే తెలివియొక్క పని.

117. మర్యాద తెలియనివాని దగ్గర నుంచి మర్యాదను ఆశించగూడదు. నాగరికత తెలియనివాని దగ్గర నుంచి నాగరికతను ఆశించకూడదు - అదే విధముగా జ్ఞానికాని వాని నుంచి - జ్ఞానాన్ని కూడా మనము ఆశించకూడదు.

118. అందరూ చేసే తప్పు ఒక్కటే - ఈ మనస్సుతో ఆ దేవుణ్ణి మింగి వీడు ఉందామని! మీరు కొబ్బరికాయ కొట్టకపోతే కొట్టలేదని దేవుడు అనుకుంటాడా? అలా అనుకుంటే వాడు నిజముగా దేవుడెలా అవుతాడు? మీకే రూపము లేనప్పుడు ఆ దేవుడికి మాత్రమే రూపము ఎలా వుంటుంది? ఇదంతా మీ మనస్సు కల్పించిన గందరగోళము!

119. దేశములో శాంతి భద్రతలు కాపాడుటకు

srimannagaru.com

పోలీసు బలగము ఎంత అవసరమో - మానవుల హృద యాలను శాంతితో, కాంతితో నింపడానికి జ్ఞానుల బోధ కూడా అంతే అవసరము. ఆకలి పోగొట్టే అన్నదాతకంటే - అజ్ఞానము పోగొట్టే జ్ఞానదాత శ్రేష్ఠుడు. జ్ఞానము వేరు - చదువు వేరు. చదువు లేనివాడు కూడా జ్ఞాని కావచ్చు ను. జ్ఞాని తనకున్న శక్తియుక్తులన్నింటినీ సమాజ శ్రేయస్సు కోసమే ఉపయోగిస్తాడు.

120. ఇంద్రియనిగ్రహము ఉన్నవాడికే మనో నిగ్రహ ము సాధ్యపడుతుంది - మనో నిగ్రహము ఉన్నవాడికే చిత్త శుద్ధి సాధ్యపడుతుంది - చిత్తశుద్ధి ఉన్నవాడు మాత్రమే ఆత్మను దర్శించగలడు - ఆత్మను దర్శించినవాడు మాత్ర మే కర్మఫలితాన్ని విడిచిపెట్టి కర్మచేయగలడు - కర్మ ఫలాన్ని విడిచిపెట్టినవాడికే సమత్వదృష్టి సాధ్యపడుతుంది - సమత్వ దృష్టిలేని మానవుడు జ్ఞాని కాజాలడు. సమత్వమే యోగసారము!

121. తన స్వరూపమైన బ్రహ్మములో నిరంతరము చరించేవాడు బ్రహ్మచారి. శ్రీకృష్ణుడు వివాహము చేసుకు న్నాడు - భీష్ముడు వివాహము చేసుకోలేదు. అయినా శ్రీ కృష్ణునికున్న బ్రహ్మచర్యము భీష్మునికి ఉందని చెప్పలేదు. బాహ్యేంద్రియాల్ని బంధించడమే బ్రహ్మచర్యము కాదు. బాహ్యేంద్రియాల్ని బంధించినంత మాత్రాన ఆత్మ తెలియదు - అది ఆత్మను తెలుసుకోవటానికి ఒక సహాయకారి మాత్రమే! పెండ్లి చేసుకుంటే ఆత్మ తెలియదని - పెండ్లి చేసుకోకపోతే ఆత్మ తెలుస్తుందని మీరెవ్వరూ భ్రమపడ

srinannagaru.com

వద్దు. మనము ఆరాధిస్తున్న రాముడు గృహస్తు కాదా? కృష్ణుడు గృహస్తు కాదా? మన పూర్వపు ఋషులలో ఎందరు గృహస్తులు లేరు? మరి వారికి ఆత్మ తెలియలేదా? అటువంటప్పుడు "బ్రహ్మచర్యం" అనే మాటను స్త్రీ పురుష సంబంధానికే మీరెందుకు పరిమితం చేస్తున్నారు? అహంకారానికే బేధబుద్ధిగాని - ఆత్మకు లింగబేధము లేదు. మనము అహంకారము కాదు - ఆత్మ! స్త్రీ పురుష సంబంధము కేవలము నరాలకు సంబంధించిన ఒక సంతృప్తి మాత్రమే! అదికూడా ఒక తలంపే! వివాహము వలన బంధము ఏర్పడి మోహము పెరుగుతుంది - కాబట్టి బాహ్య బ్రహ్మచర్యాన్ని ఆలోచించమని చెప్పారు మన పెద్దలు.

srinannagaru.com

# 10. మాయ

ఈశ్వరుడు మాయనంతా అహంకారరూపంలో మన లోపలే పెట్టాడు. కాని మనమందరమూ మాయ ఎక్కడో వుందని, మన అహంకారాన్ని విడిచిపెట్టి లోకాలన్నీ వెదుకుతున్నాము.

2. ప్రపంచములోని మాయనంతా భగవంతుడు డబ్బులో పెట్టాడని వాల్మీకి మహర్షి రామాయణంలో వ్రాసాడు.

3. మార్పు చెందేది మాయ! మీకు మార్పు చెందని ఆత్మ కావాలో - మార్పు చెందే ఈ లోకము కావాలో నిర్ణయించుకోండి.

4. సినిమా తెరమీద కన్పించే బొమ్మలకు - మనకు తేడా లేదు. మనము జీవించే జీవితాలు యదార్థము కాదు - మాయ జీవితాలు - స్వప్నతుల్యం!

5. మీ మనస్సును మించిన మాయ మరొకటి లేదు. లోకములోని ప్రతిదానిని గురించి తెలుసుకోమంటుంది. కాని, దానిమూలాన్ని తెలుసుకోమంటే మాత్రము అది ఇష్టపడదు.

6. మాయ ఈశ్వరుని చేతిలో వుంటే - మనము మాయ చేతిలో ఉన్నాము. మీ ఆత్మ సుఖము మీకు తెలిసే వరకూ మీ ఇంద్రియాలు మిమ్మల్ని విడిచిపెట్టవు - మాయ మీకు దారి ఇవ్వదు.

srimannagaru.com

7. ఈ జన్మలో మీ వెంట వున్న భార్య, బిడ్డలు, బంధువులు, మిత్రులు అందరూ మరుజన్మలో మారిపోతారు. కాని భగవంతుడు మాత్రము సత్యము తెలిసేవరకూ మీ వెంట ఉంటాడు. కడవరకూ తోడువచ్చే ఈశ్వరుణ్ణి విడిచిపెట్టి, అనిత్యమైన ఈ మాయా రూపాలను పట్టుకొని మనము జీవితము పొడుగునా వ్రేలాడుతున్నాము - ఇంత కంటే మాయ ఎక్కడుంది?

8. ఆత్మ తప్ప అన్ని లోకాలూ అసత్యమే! కాని మనము భగవంతుని కోసము హృదయాన్ని విడిచిపెట్టి, అన్ని లోకాలూ వెదుకుతున్నాము. ఆయన మాత్రం మన హృదయములో తిష్టవేసాడు - ఆత్మ రూపములో!

9. ప్రతి మనిషీ మరణించిన తరువాత ఏమౌతానని ప్రశ్నిస్తాడేగానీ, ఇప్పుడు తానెవరో తెలుసుకోవటానికి ప్రయత్నించడు - ఇదే పెద్దమాయ!

10. మీరు ఏ సుఖం కోసమైతే దేవతల వెంటపడి తిరుగుతున్నారో - ఆ సుఖం మీలోనే ఉంది. కాని మీ అనుభవానికి రాకుండా మాయ అహంకార రూపంలో అడ్డుపడుతున్నది.

11. మనకళ్లకు కనిపిస్తున్న ఈ లోకమే ఒక పెద్ద మాయ. పంచ భూతములతో కూడిన ఈ లోకము ఒక స్వప్నము. స్వప్నము మాయగాక నిజమౌతుందా?

12. శరీరము పడిపోయిన తరువాత కూడా మీతో వచ్చే మీ మనస్సును అప్రధానము అనుకుంటున్నారు - స్మశానములో కాలిపోయే ఈ దేహాన్ని ప్రధానము అనుకుం

srimammagaru.com

టున్నారు - ఇది మాయ కాదా?

13. మనస్సే సృష్టికి మూలము - కాని మనస్సు మూలము మీకు తెలిసే వరకూ ఈ నిజము మీకు తెలియదు.

14. మిమ్మల్ని భగవంతుడు బంధించలేదు - మీ మాయే (మనస్సే) మిమ్మల్ని బంధిస్తున్నది. మీరు దేహమే కేంద్రముగా జీవించినంత కాలమూ ఈ సత్యము మీకు తెలియదు. మీలోన్ను మోహమువల్లనే లేని లోకము ఉన్నట్లు - ఉన్న ఈశ్వరుడు లేనట్లూ అనిపిస్తున్నది.

15. కుక్క వచ్చి మీదపడి కరుస్తుంటే, కర్రను ఎలా అడ్డుపెట్టుకుంటారో - అదే విధముగా మీ బుద్ధిని ఉపయోగించుకొని ఈ మాయను మీరు దాటండి.

16. మీరు పుట్టకముందు ఈ లోకముంది - మీరు పోయిన తరువాత కూడా ఈ లోకముంటుంది. మీకు, ఈ లోకానికి ఏమిటి సంబంధం? ప్రతివాడూ లోకాన్ని ఉద్ధరించాలని అంటాడు - మరి మీరు పుట్టకముందు ఎవడు ఉద్ధరించాడు, మీరు పోయిన తరువాత ఎవడు ఉద్ధరిస్తాడు? ఇది మాయ కాదా?

17. లోకాన్ని చూసి మురిసిపోయేవాళ్ళేగాని భగవంతుణ్ణి చూసి మురిసిపోయే భక్తులున్నారా? ప్రపంచము వల్ల మత్తు వచ్చేవాడికి పరమాత్మ ఎలా తెలుస్తాడు?

18. మహిమలు మాయ. అవి స్వప్నతుల్యము. వాటిని అనుద్ధముతో సమానముగా చూడమని శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పాడు.

srimmagaru.com

19. ద్వంద్వాలను దాటినవాడికే మాయ దాటనిస్తుంది. "నా మాయను ఎవ్వరూ దాటలేరు" అని వాసుదేవస్వామి గీతలో చెప్పాడు - ఎందుచేతనంటే, ఈ మాయనంతా మూటగట్టి "నేను" అనే అహంకారములో పెట్టాడు. కాని ఏ మనిషైనా తన అహంకారాన్ని తాను చంపుకోటానికి ఇష్టపడతాడా?

20. వ్యవసాయదారుడు వ్యవసాయాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. వ్యాపారస్తుడు వ్యాపారాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. శాస్త్రజ్ఞుడు శాస్త్రాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. అదేవిధముగా భక్తుడు భగవంతుణ్ణి గురించి ఆలోచిస్తున్నాడు. ఆలోచించేవాడు అక్కడా వున్నాడు - ఇక్కడా ఉన్నాడు. మరి ఆ ఆలోచించేవాడి మాటేమిటి? ఆలోచించేవాడు ఉన్నంత కాలమూ జన్మలు తప్పవు! ఈ జన్మకు కారణమైనవాణ్ణి గురించి మీరెప్పుడైనా విచారణ చేసారా? "ఈ లోకానికి సంబంధించిన అది తెలుసుకో. ఇది తెలుసుకో?" అని మీ లోపలనుంచి ఒకడు చెబుతున్నాడే - చెప్పేవాణ్ణి గురించి తెలుసుకోవడం కోసం మీరెప్పుడైనా ప్రయత్నించారా? మీరు గాఢనిద్రలో నుండగా ఈ తెలుసుకోమని చెప్పేవాడు ఎక్కడికి పోతున్నాడు? వాడి మూలాన్ని తెలుసుకుంటే మీ స్వరూపము మీకు తెలియబడుతుంది.



srinannagaru.com

# 11. అహంకారము

"నేను" అను తొలి తలంపే అహంకారము. "నేను" ఈ దేహానికి పరిమితమైనంత కాలమూ "అహంకారము" ఉన్నట్లే. అన్ని తలంపులకు మూలము ఈ "నేను" అనే అహంకారమే! "అహంకారముంటే అంతా ఉంది - అహం కారము పోతే ఏమీలేదు. అహంకారమున్నంతకాలమూ ఈ దేహం నిజం. లోకం నిజం, దేవుడు నిజం, కాని అహంకారము పోయిన తర్వాత ఈ మూడూ అబద్ధమే!" అన్నారు శ్రీ రమణాచార్యులు. ప్రతివాణ్ణీ తన అహంకారమే తనను మోసం చేస్తున్నదిగాని - ఈశ్వరుడు కాదు! అహంకారానికి రూపము లేదు - కాని చచ్చేవరకు ఏదో ఒక రూపాన్ని పట్టుకునే ఏడిపిస్తుంది. అహంకారం అంతా పోనక్కరలేదు - ఆ "కారం" పోతే చాలు ప్రకృతి మనల్ని విడిచిపెడుతుంది.

2. మనలోని అజ్ఞానము వలననే అహంకారము పుట్టినది. అహంకారమున్నంతకాలమూ వేరు భావన ఉంటుంది - అహంకారము లేనప్పుడు తనకంటే భిన్నము గా ఈ లోకము కన్పించదు. అహంకారమనే బరువును మనము మోస్తున్నాము కాబట్టే - మన బ్రతుకులు భారమనిపిస్తున్నాయి.

3. అహంకారమే జీవుడు. అహంకారమే మనస్సు. అహంకారమే సంసారము. అహంకారమే దుఃఖము. అహంకారమే నరకము - మాయ అంతా ఈ అహంకార

srimannagaru.com

ములోనే వుంది. అహంకారము బుడగైతే - ఆత్మ సముద్రం! బుడగ లేకుండా సముద్రము ఉండగలదు - కాని సముద్రము లేకుండా బుడగ ఉండలేదు.

4. అహంకారము పుట్టినప్పుడే మనము పుట్టాము - అహంకారము మరణించినప్పుడే మనము మరణిస్తాము. ఈ శరీరము పుట్టినప్పుడు మనము పుట్టుట అబద్ధము - ఈ శరీరము మరణించినప్పుడు మనము మరణించుట కూడా అబద్ధమే! అహంకారానికే శరీరము కావాలి - ఆత్మకు శరీరముతో పనిలేదు.

5. పుణ్యపాపాలు రెండూ అహంకారానికే - ఆత్మకు ఎట్టి సంబంధమూ లేదు. మీ దేహ ప్రారబ్ధాన్ని అనుసరించి మీరు ప్రస్తుతము పుణ్యము అనుభవిస్తున్నప్పటికీ ఏదో ఒక నాటికి అది ఖర్చుకాక తప్పదు. ఆ తర్వాతనైనా మీరు పాప ఖర్మను అనుభవించి తీరవలసినదే!

6. భగవంతుడు మనము 'ఆత్మ' అని చెప్పాడుగాని - అహంకారమని చెప్పలేదు. "అహంకారమే నేను" అని మీరు అనుకున్నంత మాత్రాన నిజము అబద్ధము కాదు. భగవంతుని మాట ప్రమాణముగాని, మీ బుద్ధి కాదు.

7. ప్రతి మనిషీ తన నామ రూపాలతో కలిసిపోయి బ్రతుకుతున్నాడు. మనల్ని దేవుడు పట్టుకోలేదు - దెయ్యాలు పట్టుకున్నాయి. ఎవడి అహంకారము వాడికే దెయ్యం! మనమందరమూ అహంకారమనే అడవిలోపడి తిరుగుతున్నాము. ఈ అహంకారాన్ని శిలువవేస్తేనేగాని ఆత్మ తెలియదు. అంతవరకూ ఈ దేహాలు తప్పవు.

srimmagaru.com

8. మనము చేసే పూజలతో మన అహంకారాన్ని మనము అలంకరించుకుంటున్నప్పుడు ఆ పూజల యొక్క ప్రయోజనమేమిటి? అహంకారాన్ని విడిచిపెట్టటమే నిజమైన పూజ - అదే నిజమైన త్యాగము! దేహమున్నంత కాలమూ బట్టలు ఎలా వేసుకుంటామో - ఈ అహంకారమున్నంత కాలమూ ఈ దేహాలు తప్పవు.

9. ఈ శరీరానికి మనము యజమానులము గాని - ఈ శరీరమే మనము కాదు. కనీసము మీ శరీరము పుట్టిన రోజునైనా ఈ "నేను" అనే తలంపు ఎక్కడ పుట్టుచున్నదో తెలుసుకోవటానికి ఈ ఒక్కరోజునైనా మీరు ఖర్చు పెట్టలేరా? లోపల అహంకారము దాచుకున్నా - అప్పు దాచుకున్నా - అవి పెరుగుతూనే ఉంటాయి.

10. "చావు" అన్నా, "దారిద్ర్యము" అన్నా భయపడే మీరు - మిమ్మల్ని పట్టి పీడిస్తున్న ఈ అహంకారమనే రాక్షసుణ్ణి చూచి ఎందుకు భయపడరు?

11. పుట్టింది మొదలు చచ్చేవరకూ "నేను, నేను" అని కోట్లసార్లు అంటున్నారే - ఆ "నేను" ఎవ్వరో ఎప్పుడైనా ప్రశ్నించుకున్నారా? దేవుడు లేడంటే మీకు కోపం రావటము లేదు - కాని మీరు లేరంటే మాత్రం మీకు కోపం వస్తున్నది - ఆ కోపము వచ్చే పెద్దమనిషిని మీరెప్పుడైనా చూసారా? శరీరానికే గనుక "నేను" అనే శక్తి ఉంటే, దాన్ని శ్మశానములో కాల్చేటప్పుడుకూడా అది ఊరుకోదు. "నన్నెందుకు కాలుస్తున్నారు?" అని తిరగబడి అడుగాలి కదా? ఏ శవమైనా అలా తిరగబడి అడగటం మీరు చూసారా? మరి ఈ "నేను" అనేవాడు ఎవడు?

srimannagaru.com

వాడిని తెలుసుకోరా?

12. మీరు ఎదుటివారికంటే గొప్పవాళ్ళమని అనుకోవద్దు - తక్కువ వాళ్ళమని కూడా అనుకోవద్దు. గొప్పవాళ్ళమనుకుంటే మీ అహంకారము ఉబ్బుతుంది - తక్కువ వాళ్ళమనుకుంటే మీ అహంకారము క్రుంగుతుంది.

13. ఎదుటివారు మిమ్మల్ని గౌరవించాలని అనుకోవటము కూడా మీలోని అహంకారమే. వాడు గౌరవించాలని మీరు అనుకోవటం ఏమిటి? - అది వాడి ఇష్టం - వాణ్ణి శాసించటానికి మీరెవరు? ఎదుటివాళ్ళు మిమ్మల్ని గౌరవించాలని మీరు అనుకుంటుంటే -అది బానిసత్వము. దాని వలన మీకు దుఃఖము వస్తుంది. మీరు మీకోసం బ్రతకండి. ఎదుటివారి మెప్పులకోసం బ్రతక్కండి. మెప్పులకు పోతే తిప్పలు తప్పవు.

14. మీ బట్టలమీదవున్న దుమ్ము, ధులువుపోవుంటే మీకు కోపం రావటంలేదు - కాని, మీ మనస్సును శుద్ధి చేసుకోవమని చెబితేమాత్రం మీకు కోపం వస్తున్నది. అంటే మీరు మీ అహంకారముతో కలిసిపోతున్నారన్నమాట - అందుకే మీకు కోపం వస్తున్నది.

15. ఈ "నేను" అనే తలంపునకు తల్లి ఆత్మ! కాని ఆ ఆత్మను మర్చిపోయి ఈ "నేను" స్వతంత్రముగా వ్యవహరిస్తున్నది - స్వయంభువుణ్ణే అనుకుంటున్నది. ఈ "నేను"తే పరిమితమైన మనమందరము - మాతృహంతకులమే! మరల ఈ "నేను"ను తీసుకువెళ్ళి, ఆత్మలో కలిపినప్పుడే - మనము ఆ తల్లిని మరచిపోనట్లు అవుతుంది.

srimannagaru.com

# 12. మనస్సు

"నేను" అను తలంపు + మిగిలిన తలంపులు కలిసి మనస్సు అయినది. ఈ మనస్సునే జీవుడని కూడా అంటారు.

2. అభ్యాసము వలన, వైరాగ్యమువలన మనస్సును నిగ్రహించవచ్చునని వాసుదేవస్వామి గీతలో చెప్పాడు.

3. ఈ జీవితముతో సంబంధములేని అనేక తలంపులు మీకు వస్తున్నాయి - జన్మాంతరాలలో మీరు అనుభవించిన భోగాలే వాసనల రూపంలో మీ హృదయములో దాగివుండి, తలంపుల రూపంలో బయటికి వస్తున్నాయి. మీకు సంకల్పము వచ్చేవరకూ మీ వాసనలే మీకు తెలియవు.

4. మీ మనస్సును శుద్ధి చేసుకోవడానికే మీరు చేస్తున్న సాధనలన్నీ. సాధన చేయగా చేయగా మీ వాసనలు వదలబడి, మీరు ప్రకృతిని దాటిపోతారు. భగవన్నామ స్మరణ మీ మనస్సుకు స్నానమువంటిది.

5. సోదర మహాశయులారా! మీ అలవాట్లే మీకు సంకెళ్ళు. మీ తలంపులే మీకు సంకెళ్ళు. అనేక జన్మల నుంచి మీరు అనుభవిస్తున్న భోగాలను బయటికి నెట్టి, మీలో భక్తిని పెంచుకోవటానికే ఈ పూజలు, జపాలు, ధ్యానాలు చెప్పారు. మీ హృదయమే కురుక్షేత్రం; మీలోని మంచి కోరికలే పాండవులు, చెడ్డ కోరికలే కౌరవులు. యుద్ధం ఎప్పుడో జరిగిపోలేదు - ఇప్పుడు ఇంకా మీ హృదయములో అనుక్షణమూ జరుగుతూనే ఉంది.

srimannagaru.com

6. మీరు ప్రతిరోజూ సాయంకాల సమయములో ఏకాంతముగా కూర్చుని, ఆకాశమువంక చూస్తే మీ మానసిక ఆరోగ్యము బాగుపడుతుంది.

7. మీ మనస్సు ఏకాగ్రమై, నిర్మలమైతే - మీకు సూక్ష్మ శక్తి వస్తుంది, మనస్సు సూక్ష్మమైతేనేకదా సృష్టి రహస్యాలు, మీలోని అందాలు మీకు తెలిసేది?

8. మీ శరీరానికి శక్తి అన్నము వల్ల వస్తుంది - మీ మనస్సుకు శక్తి శరణాగతివల్ల వస్తుంది. మీ శరణాగతే గనుక నిజమైతే మీకు ప్రశ్నలే ఉదయించవు.

9. మీ మనస్సే మీకు నిరంతరమూ అశాంతిని, దుఃఖాన్ని తీసుకు వస్తున్నది కాబట్టి దాన్ని నిగ్రహించమని మన పెద్దలు చెప్పారు. కాని అసలు "మనస్సు" అనేది ఉందా? మీలోని వాసనలన్నీ పోతే మనస్సు ఎక్కడ వుంది? ఉన్నదానివలె కన్పిస్తున్నది తప్ప - అసలు మనస్సనేది లేదు.

10. మీ మనస్సుకు పుట్టినిల్లు హృదయము - అత్తవారిల్లు శిరస్సు! మీ మనస్సును పుట్టినింటిదగ్గర ఉంచుట మీరు అలవాటు చేసుకుంటే అది కాస్త అణుగు తుందేమో గాని - అత్తవారింటి దగ్గర ఉన్నంత కాలమూ దాన్ని మీరు నిగ్రహించలేరు.

11. మీ అలవాట్లనే వాసనలు (tendencies) అంటారు. మీ శరీరము శిథిలమైపోయినంత మాత్రాన మీ వాసనలు కూడా ముసలివైపోతాయని మీరు అనుకోవద్దు. మీ వాసనలు నెరవేరుటకు మీకు మరో కొత్త దేహము వస్తుం ది. కనుక శరీరము శిథిలమైపోయిందని మీరెవ్వరూ

srimmagaru.com

చింతించనక్కరలేదు. ఎవడు ఈ శరీరముండగా - తన మనస్సును కాల్చుకుంటాడో, మరణానంతరము వాడి దేహాన్ని కాల్చకపోయినా పరవాలేదు.

12. మనస్సు ఉన్నంతకాలమూ సంకల్పాలు తప్పవు. కాని జరిగేది మాత్రము ఈశ్వర సంకల్పము ఒక్కటే! శక్తి మీ సంకల్పానిది కాదు - ఈశ్వరునిదే! తప్పుచేస్తున్నది మనస్సైతే - శిక్ష అనుభవించేది మీ శరీరము. మనస్సున్నంత కాలమూ ఈ దేహాలు ఇలా వస్తూనే ఉంటాయి.

13. మీరు అనుకోవచ్చును - మీ విరోధులెవరో మీకు అపకారము చేస్తున్నారని! కాని మీ మనస్సు మీకు చేస్తున్నంత అపకారము మీ విరోధులెవ్వరూ మీకు చేయుట లేదు. మీ అణిగిన మనస్సే మీకు నిజమైన మిత్రుడు. మీ మనస్సును నిగ్రహించుట మీకు కష్టము కావచ్చును - కాని ఈశ్వరునికి కష్టముకాదు. భగవంతునిపట్ల భక్తి ఒక్కటే మీ మనస్సును శుద్ధి చేస్తుంది. మీ మనస్సు నిర్మలమైతే మీకు ప్రాపంచిక వాసనలు వచ్చినప్పటికీ, అవి వలుచబడి రాలిపోతాయి.

14. మీ మెదడును సృష్టించినది కూడా మీ మనస్సే! మీ మెదడు టేపురికార్డు లాంటిది, మనస్సు టేపు లాంటిది, ఇంద్రియాలు స్పీకర్లు లాంటివి. టేపులోవున్న మాటలనే టేపు రికార్డరు స్పీకర్లద్వారా వినిపిస్తుంది. అదే విధముగా మీ మనస్సులోని వాసనలనే మీ మెదడు ఇంద్రియముల ద్వారా అనుభవించేటట్లు చేస్తున్నది.

15. దేహ ప్రారబ్ధముతో సహకరిస్తే మీ దేహయాత్ర

srimmagaru.com

పూర్తి అవుతుంది - కొత్త వాసనలూ మీకు అంటవు. కాని ఎదురు తిరిగితే కొత్త వాసనలు పుట్టి, కొత్త జన్మల్ని తీసుకు వస్తాయి.

16. సాలి పురుగు తన గూడును తానే అల్లుకుని, అందులోనే కాపురము చేసి, చివరికి అందులోనే చనిపోతుంది. అదేవిధముగా మీ మనస్సే ఈ సంసారాన్ని సృష్టించినది. మీ మనస్సే సంసారము చేస్తున్నది. చివరికి ఆ సంసారములో బంధింపబడి అనేక జన్మలలో కూరుకుపోయేది కూడా మీ మనస్సే! మీ శరీరానికి అన్నము మేతైతే - మీ మనస్సుకు నామరూపాలే మేత! ఎప్పుడూ ఏదో ఒక నామ రూపాలవెంబడి తిరుగుతూనే ఉంటుంది మనస్సు. మనస్సులో వికారాలున్నంత సేపూ ఆకారాలు తప్పవు!

17. గడ్డిమేటులోని గడ్డిపరకల్ని ఒక్కొక్కటీ తీసివేస్తే - గడ్డిమేటు అనేదే లేదు. పొయ్యిలో వున్న పుల్లల్ని ఒక్కొక్కటీ బయటికి తీసివేస్తే పొయ్యిలోని మంట ఆరిపోతుంది. అదే విధముగా మీలోని వాసనలు ఒక్కొక్కటీ రాలిపోతే మనస్సే అనేది కూడా లేదు.

18. మర్మము మనస్సులో ఉంది - దాన్ని విడదీసుకుంటే మాయ విడిపోతుంది. మీ మనస్సు నిర్మలమైతే ఈ భూమిమీద అందాలు మీకు కన్పిస్తాయి. స్వచ్ఛలేని మనస్సు, స్వస్థత లేని మనస్సు - ఆత్మను దర్శించలేదు.

19. మీలోని వాసనలే అజ్ఞానం! ఈ వాసనలను ఈశ్వరుడు మీకు ప్రసాదించలేదు - పూర్వ జన్మల్లో మీరే

srinannagaru.com

పోగుచేసుకొని తెచ్చుకున్నారు! వాటితో ఈశ్వరుడికి ఎట్టి సంబంధమూ లేదు. ఒకవేళ ఈశ్వరుడే ఇచ్చి ఉంటే అందరికీ సమానమైన గుణాలే వుండాలి కదా? ఈశ్వరునికి పక్షపాతం ఉండదుకదా? ఈ జన్మలో ఏ తలంపులైతే మీకు కష్టాల్ని, నష్టాల్ని తీసుకువస్తున్నాయని మీరు అనుకుంటున్నారో - వాటిని పూర్వజన్మల్లో మీరు ఎంతో ఇష్టంతోటి చేసారు. అవి వాసనల రూపంలో మిమ్మల్ని తరుముకు వస్తున్నాయి. కర్తృత్వం ఉన్నంత కాలమూ ఏ జీవుడినీ వాసనలు విడిచిపెట్టవు - తలంపుల బారినుంచి వాడు బయట పడలేడు - కర్మ సముద్రాన్ని వాడు దాటలేడు. ఈ జన్మలో మీకు ఎంతో ఇష్టమైన కోరికలు కూడా భవిష్యత్తు జన్మలలో మీకు భారాలు కాక తప్పవు. నేటి ఇష్టం రేపటి అయిష్టం కావటం సహజం - ఇది ప్రకృతి ధర్మం! ఆత్మ తెలిసేవరకూ ఈ ద్వంద్వాలు విడిచిపెట్టవు. ఎవడైతే ఈశ్వరుని ఉనికిపట్ల విశ్వాసం ఉంచి, తన భారాన్ని ఈశ్వరునిమీద వేసి జీవించగలుగుతాడో - వాడు ఒక్కడు మాత్రమే ఈ కర్మ చక్రంలోనుంచి బయట పడగలడు.

20. పరిశుద్ధమైన మనస్సే ఆత్మ! మనస్సు ఆగిన చోటనే ఆత్మ దర్శనమిస్తుంది. పరిశుద్ధ మనస్సు చలించదు. బహుమానాలవల్ల మీ మనస్సు బహిర్ముఖం అవుతుంది - అవమానాలవల్ల అంతర్ముఖం అవుతుంది.

21. మీ మానసిక ఆరోగ్యంకోసం మీ దేహారోగ్యము పోయినా పరవాలేదు. మీ శరీరానికి ఉన్న రోగము శ్మశానములోనే కాలిపోతుంది - కాని మీ మనస్సుకున్న

srinannagaru.com

రోగము మాత్రము మరుజన్మకు కూడా మీ వెంట వస్తుంది.

22. ఈ ప్రపంచములో మీకు సుఖము కల్పిస్తున్నంత కాలమూ - భ్రాంతినుంచి మీ ఇంద్రియాలుగాని, మనస్సుగాని లోపలకు వెళ్ళవు. మీ మనస్సులో వచ్చే ప్రతి చిన్న తలంపునకు కూడా మీరు ఏదో ఒకరోజున ఏదో ఒక జన్మలో సమాధానము చెప్పి తీరాలి. మీ మనస్సులోని వంకర్లను కష్టాలు తీసినట్లు సుఖాలు తీయవు. పచ్చికుండ కాల్చకుండా పనికి వస్తుందా? కష్టాలను కూడా - వరాలుగా ఎవరు స్వీకరించి భరిస్తారో వారే ధన్యులు. మీకు కష్టాలు వస్తే అవి శాశ్వతము కాదనుకోండి - మీ మనస్సు క్రుంగిపోదు. మీకు సుఖాలు వస్తే అవి కూడా శాశ్వతము కాదనుకోండి మీ మనస్సు పొంగిపోదు. అదృష్టాన్ని స్వీకరించినట్లే దురదృష్టాన్ని కూడా స్వీకరించగలగాలి - అదే యోగము.

23. ఈ ప్రకృతిని సృష్టించినదికూడా మీ మనస్సే! మనస్సు మూలాన్ని మీరు అన్వేషించడం మాని - ప్రకృతి మీదకు మీ మనస్సు పోతున్నంత కాలమూ, మీ మనస్సులో పాపము ఉన్నట్లే! మనస్సులో మలమున్నంతకాలమూ అది నిశ్చలముగా నిలబడదు. ఆత్మదర్శనము అయ్యేవరకూ - మీ మనస్సును మీరు నమ్మకండి!

24. లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన మిమ్మల్ని బంధిస్తున్నాయి. లోకవాసన, శాస్త్రవాసన సాధనచేసి పోగొట్టుకోవచ్చునుగాని దేహవాసనను పోగొట్టుకొనుట చాలా కష్టము. అది కేవలము ఈశ్వరానుగ్రహము వల్ల

srimmagaru.com

గాని, గురువనుగ్రహం వల్లగాని సాధ్యపడుతుంది!

25. ఈ లోకములో జరిగేదంతా వ్యాపారమే - చివరికి భక్తి కూడా! అందుకే మీరు చేసే పూజలవల్ల మీకు నిజము తెలియుటలేదు! మీ కళ్ళకు కన్పించే ఈ లోకముకంటే పెద్దది, ఈ లోకానికి ఆధారమైనది - మీ హృదయములోనే ఉంది. మీ మనస్సు అంతర్ముఖమైన నాడు ఆ నిజము మీకు తెలుస్తుంది.

26. సోదర మహాశయులారా! మీ శరీరానికి చిన్న ముల్లు గుచ్చుకుంటే మీరు హాస్పటల్‌కు పరుగెడుతున్నారు గదా - మరి మీ మనస్సులో ఎన్నో "సంశయాలు" అనే ముల్లులు ఉన్నాయి కదా - ఆ ముల్లులను తీసుకోవటానికి మీరు ఎప్పుడైనా ప్రయత్నించారా? జన్మాంతరాలలో మనము ప్రోగుచేసుకున్న కుసంస్కారాల వల్లనే "దేవుడు ఉన్నాడా - లేడా?" అనే సందేహము మనకు కలుగుతున్నది.

27. మాటనే నిగ్రహించలేని మీరు, మనస్సు నెలా నిగ్రహిస్తారు? మిమ్మల్ని జన్మల తరబడి పీడిస్తున్న మీ మనస్సుకు - మీ ఒంటికి, ఇంటికి, బట్టకు ఇచ్చే విలువను కూడా మీరు ఇవ్వరా? ఆత్మను తెలుసుకోవటానికి మీకు సహకరించే మీ మనస్సును గురించి మీరు పట్టించు కోరా?

28. మన నోటిలో దేవుడు కాపురముంటే - మనస్సులో సైతాను కాపురమున్నాడు. మన నోటికీ - మనస్సుకే అంత దూరముంటే, మరి మనకూ - భగవంతునికీ ఎంత దూరముండాలి?

srimmagaru.com

29. కోటి రూపాయలు ఖర్చు పెట్టి గుడి కట్టమంటే కడతారుగాని, రెండు నిమిషాలు మీ మనస్సును నిగ్రహించుకోమంటే మాత్రం నిగ్రహించుకోలేరు. రాతి బొమ్మలో దేవుణ్ణి చూస్తున్న మీరు, ఈ లోకంలో దేవుణ్ణి చూడలేరా? "బహుశా ఈ రాతి మనుష్యులందరికీ రాతి బొమ్మలే ఉండాలి కాబోలు?'' అన్నారు భగవాన్!

30. మీ మనస్సు మీ స్వాధీనములో ఉండాలంటే, మీ మనస్సు మిమ్మల్ని సుఖపెట్టాలంటే, మీ మనస్సు మీకు తేలికగా ఉండాలంటే - మీరు తినే తిండి విషయములో చాలా జాగ్రత్తగా ఉండండి. (మైండ్ ఈజ్ మేడ్ అవ్ ఆఫ్ ఫుడ్)


31. ఇల్లు అంటుకుంటే అందులోనుంచి బయట పడటానికి మనిషి ఎంత తపన పడతాడో - అదే విధముగా తన పాపపు తలంపులలో నుంచి బయట పడటానికి ఎవడు ప్రయత్నం చేస్తాడో వాడు మాత్రమే దేవుణ్ణి దర్శిస్తాడు.

32. మనస్సు అనే మదపుటేనుగునకు ఈశ్వరానుగ్రహం అంకుశము లాంటిది.

33. మనస్సు కూడా ఒక సంసారమే! మనిషిని వెంటాడేది - తలంపుల రూపములో, వస్తువుల రూపములో ఉన్న అతని మనస్సే! మనస్సులో దాగివున్న భారాలనుంచి బంధాలనుంచి బయట పడటమే మనిషి యొక్క ప్రథమ కర్తవ్యము. పరిమిత స్వభావముగల ఈ మనస్సునుంచి బయట పడాలంటే నిగ్రహముతో కూడిన జీవితము చాలా

srinannagaru.com

అవసరము. ఆ నిగ్రహము నేర్పటానికే విగ్రహాలు సృష్టించబడినవి. యంత్రాలు, మంత్రాలు, తంత్రాలు, మనో నిగ్రహము కోసమే సృష్టించబడినవి. ఏకాగ్రత, పవిత్రత, ప్రవీణత, వినీతత ఇవన్నీ ఉన్నవాడికే మనస్సు అంతర్ముఖమవుతుంది. మనస్సు అంతర్ముఖమైతేనేగాని హృదయంపులోతుల్లో దాగివున్న ఆత్మ ముత్యాన్ని మనిషి అందుకోలేడు. ఆత్మను పొందుటకంటే మించిన మంచిపని మరొకటి లేదు.



srimammagaru.com

# 13. రాగద్వేషాలు

మోహమువలన రాగము పుడుతుంది. బుద్ధిలోని దోషము వలన ద్వేషము పుడుతుంది. మీరు ఒక మనిషిని ప్రేమిస్తేనే బంధం అనుకుంటున్నారు - ద్వేషించినా మీకు మోహమున్నట్లే!

2. మనిషిలో ఉన్న పాపమే రాగంగా, భయంగా, క్రోధంగా, ద్వేషంగా వ్యక్తమౌతుంది. శాంతి లేనివాడు పాపముతో పోరాడలేడు. ఈ రాగద్వేషాలు "కేన్సర్" జబ్బు కంటే భయంకరమైనవి. మరి "కేన్సర్" అంటే భయపడే మీరు మీలోని రాగద్వేషాలను చూచి ఎందుకు భయపడరు?

3. మీ రాగద్వేషాలు మీకు నష్టాలు తీసుకు వస్తున్నాయి - మీ వివేకాన్ని చంపివేస్తున్నాయి. మిమ్మల్ని దుఃఖములో ముంచివేస్తున్నాయి. మీరు ఇల్లు విడిచిపెట్టి అడవికి వెళ్ళినా మీ రాగద్వేషాలు మీతోనే వస్తాయి - మరి మీకు నష్టము వచ్చే ఈ వ్యాపారం ఇంకెన్నాళ్ళు చేస్తారు?


4. ఈ లోకానికి మంచితనాన్ని భరించే శక్తి లేదు. అందుకే సోక్రటీసును విషమిచ్చి చంపారు. ఏసును శిలువ వేసి చంపారు. గాంధీని కాల్చి చంపారు! రాగ ద్వేషాలు తప్పితే ఏముంది లోకంలో? "రాగం", "ద్వేషం" లాంటి చిన్న చిన్న మెట్లనే దాటలేని మనకు ఆత్మ ఎలా తెలుస్తుంది?

5. "రాగము" అంటే ఇష్టము కాదు - మనకు ఏదైతే

srimmagaru.com

చెడు చేస్తుందో దాన్నే మనము మంచి అనుకొని మమకారము పెంచుకుంటాము - అదే రాగము! రాగమున్న వాడికి రోగము తప్పదు.

6. రాగద్వేషాలలో నుంచే కామక్రోధాలు పుట్టుచున్నవి, అవి మన ఇంద్రియాలను, మనస్సును, బుద్ధిని ఆశ్రయించి అశాంతికి గురి చేస్తున్నవి. సత్యాత్మను దర్శించినవాడే - ఈ కామాన్ని జయించగలడు. కామానికి ఆకలి బాధేగాని, అజీర్తి తెలియదు.



srimannagaru.com

# 14. ధైర్యము

భయమే మనకు చావును తీసుకువస్తున్నది. భయమే మనకు బలహీనతను తీసుకువస్తున్నది. భయమే మనకు దుఃఖమును తీసుకువస్తున్నది అన్నాడు శ్రీ స్వామి వివేకానంద.

2. భగవద్గీతలో వాసుదేవస్వామి దైవీ గుణాలు చెబుతూ, ముందుగా "అభయం" అని ప్రారంభించాడు.

3. అన్ని రోగాలకూ మందు ఒక్కటే - అది "ధైర్యం" అన్నాడు భారతంలో భీష్మాచార్యులు.

4. మీలో ఎన్ని సుగుణాలు ఉన్నప్పటికీ - ఒకటి "ధైర్యము", రెండు "ప్రేమ" అనేవి లేకపోతే మీరు రాణించ లేరని శ్రీ అరవిందులు "సావిత్రి"లో చెప్పారు.

5. బంధమున్నంతసేపూ భయము తప్పదు. మనస్సులో బరువులు, బాధ్యతలు ఉన్నంత కాలమూ భయము మిమ్మల్ని విడిచిపెట్టదు. మీరు ఆధ్యాత్మిక రంగంలో అభివృద్ధి చెందాలంటే విపరీతమైన ధైర్యం కావాలి. భయస్తుడికి, బద్ధకస్తుడికీ ఆత్మ తెలియదు. ఈశ్వరుని పట్ల ప్రీతి పెంచుకుంటే భీతి పోతుంది. భీతివున్నంత కాలం జన్మ వచ్చి తీరుతుంది.

6. మీకు నిజమైన మిత్రుడు మీ ధైర్యం ఒక్కటే - మీ ధనము మాత్రం కాదు. దేహబుద్ధి, ద్వైత బుద్ధి, సంసార బుద్ధి ఉన్నంతకాలమూ మనిషిని భయము, హింస

srimamagaru.com

వెంటాడుతూనే ఉంటాయి. భయము వల్ల మీలోని ప్రాణ శక్తి ఖర్చైపోతుంది. ప్రాణశక్తిని పెంచుకున్నవానికే యోగము సిద్ధిస్తుంది.

7. భయము మీ ఆలోచనల్ని చంపివేస్తుంది. మీ వివేకాన్ని చంపివేస్తుంది, భయము వలననే మీకు మరణము వస్తున్నది. భయము వలననే మీకు దుఃఖము వస్తున్నది. మరి మీకు అపకారం చేస్తున్న భయాన్ని మీరు ఎందుకు విడిచిపెట్టరు? మీకు నిజముగా భగవంతుని ఉనికిపట్లే గనుక విశ్వాసము ఉంటే భయము దేనికి?

8. ఈశ్వరుడు చెప్పినది మీ బుద్ధికి నచ్చకపోయినా - ఈశ్వరుని తృప్తికోసం చేసేవాడే ధైర్యవంతుడు. ఎవడు తన మోహాన్ని తెంచుకుంటున్నాడో - వాడే నిజమైన ధైర్యవంతుడు. పిరికివాడు తన మోహాన్ని చంపుకోలేడు. పిరికివాడు పాపం చేసి తీరతాడు. పిరికివాడు ప్రకృతిని జయించలేడు - పరమాత్మ చెప్పిన మాటల్ని విశ్వసించలేడు.

9. నీ మీద నీవు జాలిపడకు. ఎవడైతే ఆత్మయందే గురి పెట్టుకొని జీవిస్తున్నాడో, ఎవడైతే ఆత్మకోసం మరణించటానికైనా సిద్ధపడుతున్నాడో - వాడే నిజమైన ధైర్యవంతుడు.


10. ప్రపంచాన్ని జయించిన వానికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధీరుడు. మాటకు మాట అందించేవాడు వీరుడు కాదు - ఓర్పుతో భరించేవాడే నిజమైన ధీరుడు.

11. మనము ఈ భూమి మీదకు ఏకాంతముగా

srimanmagaru.com

వచ్చాము. మరల ఈ భూమిని విడిచి వెళ్ళేటప్పుడు కూడా ఏకాంతముగానే వెళ్ళాలి. కాని మీరు ఏకాంతముగా జీవించటానికి ఎందుకు భయపడుతున్నారు?

12. సోదర మహాశయులారా! ఈ లోకం ఒక కుక్కలాంటిది. కుక్క మిమ్మల్ని తరుముకు వస్తున్నప్పుడు, మీరు ధైర్యముగా నిలబడితే, అది ఆగిపోతుంది. భయపడి పారిపోతుంటే అది తరుముకు వస్తుంది. ఈ లోకం కూడా అటువంటిదే! ధైర్యవంతుడే ఈ లోకాన్ని జయించగలడు. ప్రకృతిని జయించినవాడికే పరమాత్మ దర్శనమిస్తాడు.



srimannagaru.com

# 15. స్నేహాము

ఈ లోకములో మనకు కన్పించే స్నేహాలు అన్నీ స్నేహాలు కాదు - అవి ఫ్రెండ్‌షిప్‌లు మాత్రమే! ఈ ఫ్రెండ్‌ను ఆ షిప్ ఎప్పుడో ముంచివేస్తుంది.

2. చెడు స్నేహాలు చేసేవాళ్లను కుక్కలతో పోల్చారు శ్రీ. శంకరాచార్యులు. ఎందుచేత అంత కఠినమైన మాటల్లో చెప్పారంటే - స్నేహాల వల్ల మీకు చెడు అలవాట్లు వస్తాయి. ఈ అలవాట్లు శ్మశానముతో ఆగిపోవు - మరు జన్మకు కూడా మీ వెంట వస్తాయి. మీకు దుఃఖాన్ని తెస్తాయి.

3. పెద్ద పెద్ద సముద్రాలలో రాళ్ళు విసిరినా ఫరవా లేదు. కాని చిన్న చిన్న గుంటల్లో రాళ్ళు వేస్తే ఉన్న నీరు కాస్తా బురదలైపోతుంది. మనమందరమూ చిన్న చిన్న గుంటల్లాంటి వాళ్ళమే! ఈ ప్రకృతి మనుష్యులతో స్నేహం చేస్తే - మనలో ఉన్న ఆ కాస్త భక్తి కూడా జారిపోతుంది. కనుక చెడు స్నేహాలకు దూరముగా ఉండండి.

4. ఈ ప్రపంచములో మూడు రకాల మహాత్ములు న్నారు. 1. పుట్టుకతోనే మహాత్ములుగా పుడతారు - వారు మహాత్ములమని కూడా తెలియకుండానే మంచి పనులు చేస్తారు. 2. కొందరు పుట్టుకతో మహాత్ములు కాకపోయినా మంచి పనులు చేసి, మహాత్ములని అనిపించుకుంటారు. 3. మరికొందరు పుట్టుకతో మహాత్ములుగానూ పుట్టరు - మంచి పనులు కూడా చేయరు - కాని తమను మహా

srimmagaru.com

త్ములని కొనియాడమని లోకాన్ని వేధిస్తారు. ఇప్పుడు మనకు ఈ లోకములో కన్పించే మహాత్ములందరూ ఈ మూడవ రకమువారే!

5. పచ్చని పైరుచేలో గనుక పశువు పడితే ఆ పంటను ఎలా పాడుచేస్తుందో - అదే విధముగా దుష్టులతో గనుక సహవాసము చేస్తే - ఆ దుష్ట సహవాసము మీలోని సద్గుణాలను పాడుచేసి, దుర్గుణాలకు బానిసలుగా చేసి మిమ్ములను అధోలోకాలకు తీసుకుపోతుంది. కాని మీరు సత్పురుషులతో సహవాసము చేస్తే - చేను చుట్టూ వేసిన కంచె పంటను ఎలా కాపాడుతుందో - అదే విధముగా సత్పురుష సహవాసము మీలోని సద్గుణాలను పెంచి, పోషించి; మిమ్ములను ఉత్తమ జన్మలకు, ఉత్తమ లోకాలకు తీసుకుపోయి; మీకు జన్మ రాహిత్యాన్ని ప్రసాదిస్తుంది.

6. ఏకాంతవాసము, ఉపవాసము, సహవాసము మంచివే! కాని మీరు ఏకాంతవాసము, ఉపవాసమూ ఎలాగూ చేయలేరు కాబట్టి, కనీసము సహవాసాల విషయములోనైనా జాగ్రత్తగా ఉండండి.

7. అందరితోనూ మాట్లాడవచ్చును - కాని కొందరితోనే స్నేహం చేయండి. ఒక మనిషి బాగుపడినా - చెడిపోయినా స్నేహమే కారణము.

8. మీరు సాధ్యమైనంతవరకూ దుష్టులకు దూరంగా ఉండండి. దుష్టులు మంచివారి హృదయాలను అకారణంగా గాయపరుస్తారు. శరీరానికి తగిలిన గాయాలైతే శ్మశానములోనే కాలిపోతాయి - కాని హృదయానికే తగిలిన

srimannagaru.com

గాయాలు మానటానికి ఎన్నో జన్మలు పడతాయి.

9. సత్పురుషుని సాన్నిధ్యం కోసం అవసరమైతే ప్రపంచపు అంచులవరకైనా సరే ప్రయాణము చేయమన్నాడు - ఐనస్టీన్.

10. ఒక దుష్టుడు నిన్ను తరుముకు వస్తున్నప్పుడు ఎదురుగా ఒక పులి వస్తుంటే - ఆ దుష్టుడి చేతిలో పడుట కంటే ఆ పులి నోటిలో పడితే మంచిదని చెప్పాడు శ్రీ మధ్వాచార్యులు. ఎందుచేతనంటే - పులి నోటిలో పడితే ఆజన్మే పోతుంది - కాని దుష్టుడి చేతిలో పడితే ఎన్నో నికృష్ట జన్మలు వస్తాయి.

11. కల్ప వృక్షము, కామధేనువు కోరిన వెంటనే ఇస్తాయి. కాని సత్పురుషుని సాన్నిధ్యము కోరని వాటిని కూడా ఇస్తుంది.

12. "లోకులు" అంటే లౌకికులు. ఈ లౌకికులకు చేరువైతే మీ మనస్సు చిక్కబడుతుంది - దూరమైతే బాగు పడుతుంది.

13. "నీవు ఉంటున్న సమాజములో నీకు సత్పురుషుడు దొరకకపోతే - అడవిలోని ఏనుగులాగ నీవు ఒంటరిగానే బ్రతుకు" అన్నాడు గౌతమ బుద్ధుడు.

srimannagaru.com

# 16. మతము - సమాజము

హిందూ మతము, క్రైస్తవ మతము, బౌద్ధ మతము, మహమ్మదీయ మతము మాత్రమే మతాలు కాదు. ఈ లోకములో బుద్ధిలోక మతము ఉంది. మతిలో నుంచి పుట్టినది కనుక మతము అన్నారు. ఈ మతాన్ని సృష్టించి నదికూడా మన మనస్సే! మతము అంటే మాటలకు సంబంధించినది కాదు - అది అనుభవాలకు సంబంధిం చినది. జీవుడు, దేవుడు, లోకము - ఈ మూడింటితోనే మతము ఏర్పడినది. ఈ మతాల పేరుతో ఎన్నో యుద్ధాలు జరిగాయి. ఈ మతాలు పుట్టిన తరువాత, మానవాళికి మంచికంటే చెడే ఎక్కువగా జరిగింది. మతము మానవు లను వివేకవంతులుగా చేయాలిగాని, మతమువల్ల మత్తు వస్తుంటే, ఆ మతము అనవసరం. మతమువలన వివేక ము పెరగాలి, విజ్ఞానము పెరగాలి, ఆత్మను తెలుసుకొనుట కోసమే ఈ మతాలు పుట్టినవి - కాని మతాలు పుట్టక ముందు కూడా ఆత్మ ఉంది. మతము అంటే పుణ్యము సంపాదించుట అనుకుంటున్నారు - అది కాదు! మతమ నేది జీవన విధానానికి సంబంధించినది,

2. మనది హిందూ మతము. దీనినే సనాతన మతము అని కూడా అంటారు. అన్ని మతాలకూ స్థాపకు లున్నారు - కాని మన మతానికి స్థాపకుడు లేడు. మన మతానికి మూలము వేదములు. అందుకే దీన్ని వేదమత మని కూడా అంటారు. మన వేదములకు సృష్టికర్త మాన

srimamagaru.com

వుడు కాదు - ఈశ్వరుడు. వేదములను ఋషులు కల్పించి వ్రాయలేదు - వారికి వినిపించిన శబ్ధములను వారు వ్రాసారు. అందుకే వేదములకు ఋక్కులని కూడా పేరు. భగవంతుడికి మన పూర్వపు ఋషులు పెట్టిన పేరు - "ఓం" అని, దానినే క్రైస్తవ మతస్తులు 'ఆమెన్' అంటారు. మన వేదములలో మనిషి తల్లి గర్భములో నుంచి బయట పడింది మొదలు, స్మశానములో తగులబెట్టే వరకూ సర్వ ధర్మాలూ చెప్పబడినవి. కాని అవి మన గమ్యము కాదు - మన గమ్యము ఆత్మను దర్శించుట! ఆత్మను గురించి వేదముల అంతిమ భాగములో చెప్పబడినది! అందుకే దాన్ని వేదాంతమంటారు. ఈ వేదాంత సారమే శ్రీ రమణ స్వామి చెప్పిన "విచారణ" పద్ధతి. విచారణవల్ల ఆత్మనుంచి అనాత్మను వేరుచేసే శక్తి పెరుగుతుంది.

3. భారతదేశానికి శ్రీ ఆదిశంకరాచార్యులవారు చేసిన ఉపకారం వెలకట్టలేనిది. ప్రయాణ సౌకర్యములు లేని రోజులలో హిమాలయములు మొదలు కన్యాకుమారి వరకూ కాలినడకన తిరిగి, క్షీణించిపోతున్న హిందూ మతాన్ని తిరిగి ఉద్ధరించి, దేశ సమగ్రతను కాపాడిన మహనీయుడు.

4. పురాణ కాలము తరువాత మన దేశములో చెప్పదగిన వ్యక్తులు 1. శ్రీ గౌతమ బుద్ధుడు, 2. శ్రీ ఆదిశంకరాచార్యులు, 3. శ్రీ రామకృష్ణ పరమహంస, 4. శ్రీ రమణ మహర్షి, 5. శ్రీ వివేకానంద స్వామి. ఆధ్యాత్మిక విద్యలో భారతదేశానికి ప్రపంచ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం వుంది.

srimmagaru.com

దానికి శ్రీ రమణ మహర్షి, శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ. వివేకానందుడు లాంటి సత్పురుషులే కారణం.

5. మన దేశములో ఈ రోజుకూ హిందూ మతము ఇలా ఉన్నదంటే దానికి కారణం స్త్రీలే. ప్రస్తుత పరిస్థితులలో భారతదేశానికి "డివోషన్" కంటే "రీజన్" ముఖ్యం.

6. వ్యక్తుల సమూహమే - సమాజం! వ్యక్తులు బాగు పడితే సమాజమూ బాగుపడుతుంది. "సెల్ఫ్ రిఫార్మ్ లేని వాడు సోషల్ రిఫార్మ్ చేయలేడు" అని శ్రీ రమణాచార్యులు చెప్పారు.

7. సామాజిక వ్యవస్థకు - ధర్మానికి ఎట్టి సంబంధ మూ లేదు. ఈ అనంత కాల ప్రవాహంలో సామాజిక వ్యవస్థ మారుతూ ఉంటుంది. దాన్ని బట్టి ధర్మమూ మారుతూ ఉంటుంది. సమాజానికి శీలము ఆభరణము లాంటిది - శీలము వల్ల శక్తి వస్తుంది. తోటి మానవునికి చేయవలసినది సేవ కాదు - పూజ చేయాలి. సమాజము లో అజ్ఞానమున్నంతకాలమూ దేశాన్ని దారిద్ర్యము పీడిస్తూనే ఉంటుంది.

8. మనిషి స్వార్థము లేకుండా జీవిస్తే - సమాజము ఉద్ధరించబడుతుంది. సమస్యలు లేని ఇల్లు కాని, ఊరు కాని, దేశము కాని, లోకములో ఎక్కడైనా ఉందా? దీనికి కారణము ఒక్కటే - మనస్సులో, ఇంద్రియములలో పవిత్రత లేకపోవటమే కారణము.

9. మనకు రూపదృష్టి ఉన్నంతకాలమూ రూపానికి ఆకర్షణ ఉంటుంది. అందరికీ ఒకే రూపము మీద దృష్టి

srimannagaru.com

నిలువదు. కాబట్టే మన హిందూమతము ఎందరో దేవుళ్ళ ను సృష్టించినది. అందుకే మన మతము చాలా విశాల మైనది.

10. నిష్కామభక్తి మానవుణ్ణి స్వార్థమునుంచి విడుదలజేసి, జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. కాని సకామభక్తి మనిషిని బంధించి, స్వార్థమనే అడుసులో కూరుకుపోయే టట్లు చేస్తుంది. స్వార్థమే పరమార్థముగా పెట్టుకున్న వ్యక్తి పరమార్థాన్ని అందుకోలేడు. ఈ స్వార్థానికి కారణము మనిషిలో న్న మోహామే! మోహాము ఉన్న వ్యక్తి పాపము చేసి తీరతాడు. హృదయములో మోహామనే చీకటి ఉ న్నంత కాలము ఈ సమాజాన్ని అవినీతి, అజ్ఞానము, దారిద్ర్యము విడిచిపెట్టవు. ప్రతీ వ్యక్తి తనను తాను ఉద్ధ రించుకుంటే సమాజము దానంతట అదే బాగుపడు తుంది. వ్యక్తుల్ని విడిచి సమాజము ఎక్కడో లేదు. శీలము లేని జాతికి ప్రగతి లేదు. శీలమే మీ నిజమైన సంపద.

11. నీటిమీద గుర్తైనా క్షణకాలం ఉంటుందిగాని మనము ఈ లోకానికి వచ్చివెళ్ళిన గుర్తైనా ఉంటుందా?

12. ఓర్పులేని జాతి ఏనాటికైనా నశించిపోతుంది.

srimannagaru.com

# 17. ఆహారము

అన్నము యొక్క వికారమే ఈ దేహము. ఆహారము విషయములో మీరు జాగ్రత్తగా ఉంటే మీకు సాధన 50 శాతం పూర్తి అయినట్లే (ఆవకాయలోని ఆవాలు మీలోని రజోగుణాన్ని పెంచుతాయి)

2. బ్రహ్మవిద్య తప్ప అన్ని విద్యలూ కూటికోసమే పుట్టినవి. బ్రతుకుట కోసం తినాలిగాని, తిండికోసమే బ్రతక కూడదు. ఆకలికూడా ఒక రోగమే! రోగం వస్తే టైమ్ ప్రకారం మోతాదుకు సరిపడిన మందునే ఎలా మింగుతారో - అదేవిధముగా ఆకలికి సరిపడిన అన్నాన్ని టైము ప్రకారము తినండి.

3. మీకు హితమైనదే - మితముగా తినమని శ్రీ రమణస్వామి చెప్పారు.

4. భగవద్గీతలో శ్రీకృష్ణస్వామి "యుక్తాహారం" అని చెప్పాడు. అది తినకూడదని గాని, ఇది తినకూడదని గాని ఎక్కడా చెప్పలేదు.

5. అన్నము తింటే పెరుగుతున్నది కాబట్టి - ఈ దేహాన్ని అన్నమయకోశము అన్నారు. కేవలము ఆహార నియమము వలననే జ్ఞానమువస్తే - ప్రకృతి ఆశ్రమము లోని వాలికందరికీ ముందుగా జ్ఞానము రావాలి - కాని వారెవ్వరూ జ్ఞానులు కాలేదే! జ్ఞానము పొందుటకు ఆహార నియమం ఒక సహాయకారిణి మాత్రమే!

srinannagaru.com

# 18. అనుబంధము

మీ దేవుని మీద మీకున్న భక్తి మిమ్మల్ని మోక్షానికి తీసుకువెళ్ళాలిగాని, ఆ దేవుణ్ణి ఎవరైనా నిందిస్తే మీకు దుఃఖము వస్తుంటే - ఆ దుఃఖాన్ని ఇచ్చే దేవుడు మీకెందుకు?

2. "పురాణము, పురాణము" అంటే ఏమీలేదు - పూర్వము జరిగినదే పురాణము. ఆంజనేయస్వామి హృదయములో రాముడున్నాడు. నోటిలో రాముడున్నాడు. చేతులతో పనిచేస్తే రాముని పనితప్ప తన సొంతపని ఎప్పుడూ చేయలేదు. అందుకే ఆయన మహాభక్తుడయ్యాడు.

3. కర్తృత్వము ఉన్నంతకాలమూ పాపపుణ్యాలు తప్పవు. ఆవేశము పాపము చేయిస్తుంది - ఆలోచన పుణ్యము తెస్తుంది. స్వార్థము, మోహము ఉన్నంతకాలమూ మనిషి పాపము చేస్తాడు. మాటలుకూడా పాపమూ తెస్తాయి - పుణ్యమూ తెస్తాయి! మంచిమాటలుకూడా ఒక తపస్సే!

4. చాలామంది మనుష్యులు కూరలోని గరిట లాంటివాళ్ళే! కూర ఉడికినంతసేపూ ఆ గరిట కూరలో ఉన్నప్పటికీ దానికి రుచి తెలియదు. భౌతిక జీవితము, మానసిక జీవితము, ఆధ్యాత్మిక జీవితము అని మనకు మూడు రకాల జీవితమున్నది. కాని మనము ఇంకా భౌతిక జీవితాన్ని దాటి మానసిక జీవితానికే అలవాటు

srimannagaru.com

పడలేదు - మరి ఆధ్యాత్మిక జీవితము ఎలా సాధ్యపడు తుంది?

5. ఈ జన్మలో మనము మానవజన్మనెత్తి పురుషులుగా జన్మించినంత మాత్రాన మళ్ళీ జన్మలోకూడా పురుషులుగా, మనుషులుగా పుట్టాలని లేదు - స్త్రీ జన్మ రావచ్చును. జంతు జన్మ రావచ్చును. కనుక ఈ వచ్చిన జన్మను వృధా చేయకండి.

6. పూర్వజన్మంటూ లేనప్పుడు ఇన్ని రకాల మనస్సులు, మనుష్యులూ ఎలా వచ్చారు? మరి మానవులందరూ సమానముగా ఎందుకులేరు? తేనె తీయగా ఉంటుందని మీరు చెబుతున్నారంటే గతంలో మీరు తేనె తాగి ఉండక పోతే ఎలా చెప్పగలరు? జన్మలుండబట్టే. ఆ జన్మలలో మీరనుభవించిన భోగాలను వాసనల రూపంలో మీరు మూటగట్టి, వెంట తెచ్చుకుంటున్నారు. ఆ వాసనలను బట్టే రకరకాల జన్మలు వస్తున్నాయి.

7. మిశ్రమ కర్మ చేసినవాళ్ళు వెంటనే జన్మకు వస్తారు ఎక్కువ పాపముగాని, పుణ్యముగాని చేసినవాళ్ళు వెంటనే జన్మకు రారు.

8. ఎదుటి మనిషి మీ మనస్సును కష్టపెట్టే మాటలు అంటున్నాడంటే - మీ మనస్సులోని లోపాలను తొలగించుటకు ఈశ్వరుడే మిమ్మల్ని ఆ మాటలు అనిపిస్తున్నాడుగాని - వాళ్ళు ఎవరు అనటానికి? ఎదుటివాళ్ళు మీకు చేసిన ఉపకారము మీరు గుర్తుంచుకోండి - అపకారము మర్చిపోండి.

srimmagaru.com

9. విచారణ మార్గము ఫస్ట్ క్లాస్, ధ్యాన మార్గము సెకండ్ క్లాస్, ప్రాణాయామము థర్డ్ క్లాస్.

10. మనిషి రెండేసార్లు పల్లకీ ఎక్కుతాడు - ఒకటి పెళ్ళికి, రెండవది వల్లకాటికి!

11. "ఈ శరీరమే ఒక శవం! ఈ శవాన్ని 'నీవు' అనుకొంటున్నప్పుడు - గుడిలోని రాయిని దేవుడంటే తప్పేముంది?" అన్నారు రమణస్వామి.

12. నడవగలశక్తి ఉన్నప్పుడు కర్రతో పనేముంది? అదే విధముగా రీజన్ మిమ్ములను ఎంతదూరం తీసుకు వెళ్తుందో - అంతదూరం ప్రయాణం చేయండి. మీ రీజన్ మిమ్ములను ఎక్కడ విడిచిపెడుతుందో - అక్కడ మీ భారం ఈశ్వరుని మీదవేసి, విశ్వాసము పెంచుతోండి.

13. ఒక లక్ష్యము (ఆదర్శము) ఉన్న వ్యక్తి నూటికి పది తప్పులుచేస్తే లక్ష్యము లేనివ్యక్తి నూటికి తొంభై తప్పులు చేస్తాడు.

14. నిద్రవచ్చే సెకను, ప్రాణము పోయే సెకను ఎవరికి తెలియదు.

15. మీ కాలికి ముల్లుగుచ్చుకుంటే - ఆ ముల్లును తీసివేస్తే మీరు సుఖపడతారుగాని, అది ఎక్కడ గుచ్చుకున్నదో తెలుసుకున్నందువలన మీ బాధ పోదు. అదేవిధముగా ఈ జననమరణ చక్రమునుంచి మీరు బయటపడుట ముఖ్యము గాని, ఈ సృష్టి ఎప్పుడు ప్రారంభమైనదో తెలుసుకున్నందువలన మీకు ప్రయోజనం ఏమిటి? దానివలన మీ అజ్ఞానము పోతుందా? ప్రకృతి మిమ్ములను విడిచి

srinannagaru.com

పెడుతుందా?

16. తమోగుణానికి నలుపు గుర్తు. రజోగుణానికి ఎరుపు గుర్తు. సత్వగుణానికి తెలుపు గుర్తు.

17. సిద్ధులు - శుద్ధులు అని రెండు రకాలు. సిద్ధుడు కీర్తికోసం మహిమలు చేస్తాడు. శుద్ధుని వలన కూడా మహిమలు జరుగుతాయి. కాని జరుగుతున్నట్లు కూడా అతనికి తెలియదు.

18. నీరు, భూమి, గాలి, ఆకాశము, అగ్ని - వీటిని పంచభూతములు అంటారు. ఈ పంచభూతముల వలననే ప్రకృతి ఏర్పడినది.

19. శాస్త్రవేత్తలందరూ రాజకీయ నాయకుల చేతులలో కీలుబొమ్మలు అయినందున సైన్సు ఈ రోజున మానవాళికి ఎంత ఉపకారము చేస్తున్నదో - అంతకు వందరెట్లు అపకారము కూడా చేసి తీరుతుంది ఏదో ఒక రోజున.

20. కష్టాలకు మీరు కృంగిపోనక్కరలేదు - అవి ఈశ్వర ప్రసాదాలు - అవి మిమ్మల్ని అంతర్ముఖి పరిచి, మిమ్మల్ని పునీతులను చేస్తాయి.

21. పనిచేయుట బరువుకాదు - ఫలితము కొరకు ఎదురుచూచుటయే బరువు! నిన్న మరణించినది - రేపు ఇంకా పుట్టలేదు. మరణించిన నిన్నటి గురించి, పుట్టని రేపటిని గురించీ ఆలోచిస్తూ మీ కళ్ళెదుట ఉన్న వర్తమాన కాలాన్ని మీరు ఎందుకు చంపివేస్తున్నారు?

22. నీతి అనేది మానసిక జీవితానికి సంబంధించి

srimannagaru.com

నదిగాని బాహ్యజీవితానికి సంబంధించినది కాదు. (Morality is internal, but not external)

23. ధర్మానికి భిన్నముగా జ్ఞానము లేదు - జ్ఞానానికి భిన్నముగా ధర్మము లేదు. అవి రెండు ఒకే నాణానికి బొమ్మ - బొరుసులాంటివి.

24. కాలము ఈశ్వర స్వరూపము! దాన్ని మనము గౌరవించాలి. ఈ కాలగర్భంలో అందరమూ ఏదో ఒక రోజున కలిసిపోవలసినదే!

25. దేవుడులేని గుడి ఎటువంటిదో - ప్రేమలేని జీవితాలు కూడా అంతే!

26. నీకు, నాకు మధ్యనవున్న ఈ ఖాళీనే ఆకాశము అంటారు.

27. స్వార్థమున్న మనిషికి పరమార్థము తెలియదు.

28. తెలిసినవాడు మాటలాడడు - మాటలాడే వాడికి ఏమీ తెలియదు.

29. మాటలు కూడా అగ్గిపుల్లలాగ నిప్పపెడతాయి - మాటల వలన ఎన్నో కాపురాలు కూలిపోయాయి! కాలు జారితే తీసుకోవచ్చునుగాని - మాట జారితే తీసుకోలేము. ఇంటికి సింహద్వారమువంటిది - నోరు! మంచి తెచ్చినా, చెడు తెచ్చినా ఈ నోరే! మీ నోటిని అదుపులో ఉంచు కోండి.

30. అబద్ధాలు చెప్పటవలన ఎదుటివారికి, సమాజానికి జరిగే నష్టాన్ని విడిచిపెట్టండి - మీకు వచ్చే

srinannagaru.com

నష్టం ఏమిటో తెలుసా? మీ మనస్సు చిక్కబడి కల్మషమై పోతుంది. అప్పుడు అది మీకు లొంగమంటే లొంగదు. అంతర్ముఖం అవ్వదు. సుఖం తెలియదు.

31. శరీరానికి రెండు కాళ్ళు ఎలా వున్నాయో - సంసారానికి "నేను, నాది" అనేవి రెండూ రెండు కాళ్ళ లాంటివి. స్వార్థముతో చేసే ప్రతిపనీ సంసారమే!

32. మంటలను నీళ్లతో ఎలా ఆర్పుతామో - అదే విధంగా నీ కోపమనే అగ్నిని వివేకమనే నీటితో ఆర్పమన్నా డు వాల్మీకి మహర్షి.

33. మూర్ఖునికి తోచదు - చెపితే వినడు.

34. నీలో దోషాలు లేకపోతే - నీకు ఎదుటివారి లోని దోషాలు కన్పించవు.

35. మీరు దేవుణ్ణి కోరితే - కోరిందే ఇస్తాడు. కోరక పోతే అన్నీ ఇస్తాడు!

36. ఉపవాసము అంటే తిండి తినకపోవుట కాదు - ఈశ్వరునికి దగ్గరగా ఉండుట!

37. చెప్పులు కుట్టేవారే ఛండాలురు కాదు - చర్మ దృష్టి ఉన్నవాళ్లంతా ఛండాలురే.

38. కృతఘ్నుడి మాంసాన్ని మరణించిన తరువాత కుక్కలు కూడా ముట్టవని వాల్మీకి మహర్షి రామాయణం లో చెప్పాడు.

39. శబ్దము శివుడు అయితే - అర్థము పార్వతి! శబ్దానికి మీ హృదయాన్ని అర్పిస్తే - అర్థము మీకు బోధ

srimmagaru.com

పడుతుంది.

40. "శ్రద్ధ" అనేది రెండు అక్షరాలే - కాని శ్రద్ధలేని వాడు ఇంద్రియాలను నిగ్రహించలేడు; మనస్సును నిగ్రహించలేడు. శ్రద్ధలేనివానికి జ్ఞానమే కలుగదు. శ్రద్ధలేని వానికి శివుడు దర్శనమివ్వడు.

41. "శ్రవణము" అంటే చెవులతో వింటేనే సరిపోదు - విన్నదానిని అర్థం చేసుకోవాలి!

42. "లింగము" అంటే గుర్తు! భగవంతుణ్ణి మనకు గుర్తు చేయుటకే గుడిలో లింగాన్ని పెట్టారు.

43. "అమృతము" అంటే అదొక పదార్థముకాదు - మృతములేనిది అమృతము - అంటే ఆత్మ!

44. "కుమారుడు" అంటే "కు+మారుడు" అంటే చెడును హతమార్చేవాడు - కుమారస్వామి! కుమారస్వామి రంగు కుంకుమరంగు.

45. ఈశ్వరుడు అభిషేక ప్రియుడు. విష్ణువు అలంకార ప్రియుడు. కుమారస్వామి దర్శన ప్రియుడు.

46. ఈ శరీరానికి మరోపేరు "పురం" అని! ఈ పురములో ఉండేవాడు పురుషోత్తముడు - అంటే ఆత్మ!

47. గంగానదిలో స్నానము చేస్తే - చేసిన పాపాలు అన్నీ పోతాయి. కాని జ్ఞానిని దర్శిస్తే ఆ పాపముచేసే బుద్ధి కూడా పోతుంది.

48. చీకటి వెలుగుల మధ్యన జరిగే పోరాటమే సాధన.

srinannagaru.com

49. మన ఆధ్యాత్మిక సాంప్రదాయములో గురుశిష్య పరంపరలో మూడు రకముల దీక్షలు చెప్పారు. 1. చక్షు దీక్ష. 2. భావ దీక్ష 3. స్పర్శ దీక్ష శ్రీ రమణస్వామి చక్షు దీక్ష ద్వారా. శ్రీ రామకృష్ణుడు స్పర్శ దీక్ష ద్వారా భక్తులను అనుగ్రహించేవారు.

50. "మానవజన్మ రావటము, సత్పురుషుని సహవాసము దొరకడము, మోక్షము పొందాలనే కోరిక పుట్టటము, మంచి మాటలు వినే అదృష్టము కలగడము - ఎన్ని జన్మల పుణ్యఫలమో!" అన్నారు శ్రీ ఆదిశంకరాచార్యులవారు.

51. సముద్రములో కెరటాలు తగ్గిన తరువాత స్నానము చేయాలని అనుకొనుట ఎటువంటిదో - కష్టాలు తొలగిన తరువాత దేవుణ్ణి తెలుసుకోవచ్చునని అనుకొనుట కూడా అటువంటిదేనన్నాడు శ్రీ స్వామివివేకానంద.

52. వేయి తప్పులు చేసినవాడైనా ఆధ్యాత్మిక రంగములో అభివృద్ధిలోకి వస్తాడేమోగాని - స్వార్థపరుడు మాత్రము రాలేడు అన్నారు శ్రీ అరవిందులు.

53. నీలో లేని తప్పులు నీకు ఎదుటివారిలో కనిపించవన్నాడు శ్రీ రమణస్వామి.

54. దేహప్రారబ్ధాన్ని ఎవడైతే భరిస్తాడో - వాడు సింహములాగ ధైర్యవంతుడు, గరుడపక్షిలాగ వేగవంతుడు, పెద్దపులిలాగ బలవంతుడు అన్నాడు ఒక ఆంగ్ల కవి.

55. ఈ రమణ క్షేత్ర గమ్యము పుణ్యము కాదు - మోక్షము.

**ఓం శాంతిః**

srimammagaru.com

# .... ముగింపు

ప్రియమైన ఆత్మబంధువుల్లారా! ఈ అనంత కాల ప్రవాహములో ఈ పవిత్ర భారత భూమిమీద ఎందరో పుణ్య పురుషులు పుట్టారు. కాని శ్రీకృష్ణ పరమాత్మలాగ మోక్ష శాస్త్రాన్ని, ఆత్మ వైభవాన్ని ఎవ్వరూ చెప్పలేకపోయారు. దానికి నిదర్శనము ఆయన చెప్పిన గీతా శాస్త్రమే! అంత మాత్ర ముచేత మిగిలినవారెవ్వరికీ జ్ఞానము లేదనీ కాదు, వారు ఆత్మానందాన్ని పొందలేదనీ కాదు. ఈ జ్ఞానులలో రెండు రకాలు - తాము ఆత్మానందాన్ని అనుభవిస్తూ, ఎదుటి వారికి అర్థమయ్యేలాగ చెప్పగలరు - వీరిని ఆచార్యులు అంటారు. మరి కొందరు ఆత్మానందాన్ని అనుభవిస్తారు గాని, ఎదుటి వారికి అర్థమయ్యేలాగ చెప్పలేరు. అంత మాత్రముచేత వారి జ్ఞానము తక్కువని కాదు.

భగవద్గీతలో పరమాత్మ ఆత్మ వైభవాన్ని, మోక్ష మార్గాన్ని మనకు అర్థమయ్యేలాగ అనేక కోణాలనుంచి చెప్పాడు. అందులో స్థితప్రజ్ఞ లక్షణాలు, దైవీ గుణాలు, అసురీ గుణాలు చెప్పాడు. ఎలా నడుచుకోవాలో, ఏది తినాలో, ఏమి చేయాలో, ఏమి చేయకూడదో కూడా చెప్పాడు.

కాని, భగవాన్ శ్రీ రమణ మహర్షి చెప్పినది - ఆత్మ ఒక్కటే సత్యమని! సత్యాన్ని విడిచిపెట్టి మనము ఎంత దూరము ప్రయాణము చేసినా, ఎన్ని అందమైన లోకాలలో విహరించినా మరల తిరిగి రావలసినది ఆ సత్యము

srimannagaru.com

దగ్గరతే! అదే మన నిజమైన నివాసము! కనుక "హృదయ స్థానమందు మనస్సును నిలిపి ఉంచగలిగితే - అది ఆత్మాకారము చెందుతుంది. అదే కర్మము, అదే భక్తి, అదే యోగము, అదే జ్ఞానము!" ఇదే రమణుని ఉపదేశసారము.

సాధనల పేరుతో సత్యానికి దూరమైపోతున్న సమాజానికి వెలుగును చూపుటకోసము - మానవ మానసము ఎంత దూరమైతే ప్రయాణము చేసి సత్య స్వరూపాన్ని మాటలలో చెప్పగలదో - ఆ ఆత్మతత్వాన్ని సూటిగా, సరళంగా, సహజంగా, అతి తక్కువ మాటలలో "నిన్ను నీవు తెలుసుకో" అని మూడు ముక్కలలో ముక్తి మార్గాన్ని విపిచెప్పడానికే శ్రీ రమణాచార్యుడు ఈ భూమి మీద అవతరించాడు.

"దేహానికి పరిమితమైన నీవు, మనస్సుకు పరిమిత మైన నీవు, ఇంద్రియాలకు పరిమితమైన నీవు, బుద్ధికి పరిమితమైన నీవు, అహంకారానికి పరిమితమైన నీవు, రాగ ద్వేషాలకు పరిమితమైన నీవు - నీ స్వరూపమైన ఆత్మను తెలుసుకో" ఇదే రమణస్వామి మనకు చెప్పిన సందేశము.

మానవజాతి చేసుకున్న పుణ్యఫలితముగానే శ్రీ రమణాచార్యుణ్ణి ఈశ్వరుడు మనకు ప్రసాదించాడు! ఈ భారతదేశ ఆధ్యాత్మిక ఆకాశానికి శ్రీరమణాచార్యుడు సూర్యునిలాంటివాడు.

లోకానికి యింతటి వెలుగు చూపిన ఆ పుణ్య పురుషుని ఋణము మనమెలా తీర్చగలము? ఎన్ని

srimmagaru.com

కన్నీళ్లతో ఆ మహనీయుని కాళ్ళుకడిగితే తీర్చుకోగలం ఆయన ఋణం?

ఈ జీవనయాత్ర ఆగిపోయేంవరకు ఆ పరమ పవిత్రుని పాదాలచెంత తలవంచి ప్రార్థించుటకంటే ఈ మానవజాతి చేయగలిగినది లేదు. మరి ఈ జీవనయాత్ర ఆగిపోయేదెప్పుడు? - మన స్వరూపాన్ని మనము తెలుసు కున్నప్పుడు! అదే ఆయనకు మనము చెల్లించవలసిన గురుదక్షిణ!

ప్రియతమ సోదరులారా! ఉన్నది ఒక్కటే - అదే ఆత్మ, అదే ఈశ్వరుడు, అదే గురువు, అదే సత్యము, అదే జ్ఞానము, అదే మోక్షము, అదే మన స్వరూపము!

కాని, దేహానికే పరిమితమైన మనము, అహం కారానికే పరిమితమైన మనము, రాగద్వేషాలకు పరిమిత మైన మనము - మన స్వరూపాన్ని ఏనాడో మర్చి పోయాము, దుఃఖంలో మునిగిపోయాము, సంసారంలో కూరు కుపోయాము, ఈ జననమరణ చక్రంలో చిక్కుకు పోయాము.

ఈ బంధాలను తెంచి, భారాలను దించేశక్తి గురువుకు ఉంది! గురువు శక్తి హీనుడని మీరు అనుకో వద్దు. ఆ ఈశ్వరునికి ప్రతిరూపమే మనకు కన్పిస్తున్న ఈ గురువు! ఒకవేళ ఆ ఈశ్వరునికే గనుక మనమీద కోపము వస్తే మన గురువు మనలను రక్షించ గలడు. కాని, మన గురువుకే గనుక మనమీద కోపం వస్తే ఆ ఈశ్వరుడు కూడా అడ్డుకోలేడు!

srimmagaru.com

గురువుకు మనమీద కరుణ కలిగితే, ప్రేమ కలిగితే - మన ప్రారబ్ధవాసనలను మార్చి, మన అజ్ఞానాన్ని కాల్చి, మన అహంకారాన్ని కూల్చి, మన సంస్కారాలను మాడ్చి - క్షణంలో మనల్ని ఆత్మ సామ్రాజ్యానికి అధిపతులుగా చేస్తాడు. మోక్ష సింహాసనము మీద అధిష్ఠింపచేస్తాడు!

శక్తి ఆత్మది, శక్తి ఈశ్వరునిది, శక్తి గురువుది! మనము ఆ ఆత్మ వైభవాన్ని చూడలేము. ఆ కాంతిని చూసే శక్తిగాని, ఆ శాంతిని తాకే శక్తి గాని - మనకు లేదు. కేవలము మన బుద్ధితో, మన తెలివితో, మన మనస్సుతో - ఎన్ని సాధనలు చేసినా, ఎన్ని ధ్యానాలు చేసినా, ఎన్ని యోగాలు చేసినా సాధించేది మాత్రం స్వల్పమే! గురువు యొక్క అనుగ్రహం మనమీద లేకపోతే - ఆత్మవైపు మనము కన్నెత్తి చూడలేము. ఆ సరిహద్దులకు కూడా మనము వెళ్ళలేము.

మరి గురువు యొక్క అనుగ్రహాన్ని మనము పొందుట ఎలాగ? - కేవలము శరణాగతివల్ల! ఎవనికైతే ఈశ్వరుని ఉనికిపట్ల విశ్వాసముందో, గురువుపట్ల వినయముందో - వానికే శరణాగతి సాధ్యపడుతుంది. మన శరణాగతే కనుక నిజమైతే - సందేహాలకు, సమస్యలకు తావేలేదు.

గురువు మనకు చేసే సహాయము లోపల - అది బయటికి కన్పించేది కాదు. అది మన కొలతలకు అందదు. మన బుద్ధికి అందదు. మన శక్తికి అందదు. మన మనస్సు అంతర్ముఖమైతే, మనబుద్ధి సూక్ష్మమైతే, మన శక్తే

srimmagaru.com

యుక్తులను ఆత్మవైపు గురిపెడితే - అప్పుడు తెలుస్తుంది గురువు మనకు చేసే సహాయం ఏమిటో?

తండ్రి తనయుల మధ్యన తల్లిలాగ - ఆ ఈశ్వరునికీ, ఈ జీవులకు మధ్యన గురువు - వారధిలా, సారథిలా ఉంటాడు!

సోదర మహాశయులారా! ఆ ఈశ్వరుడు ఈ జీవుల పట్ల ప్రేమచేత మనల్ని సన్మార్గములో నడుపుటకు, మనకు వెలుగు చూపుటకు, తన అస్థిత్వముపట్ల మనకు విశ్వాసం కుదురుటకు - యుగాల తరబడి ఎన్నో ఉపాధులు ధరించి ఈ భూమిమీద అవతరిస్తూ వస్తున్నాడు. కాలానుగుణంగా వస్తున్న ఆ ఉపాధులను గౌరవించుట మన కనీస ధర్మం. ఎవరి మతాన్ని వారు నమ్ముకోవచ్చును. ఎవరి గురువులను వారు గౌరవించుకోవచ్చును - తప్పు లేదు. ఎవరి నమ్మకాలు వారివి.

కాని, అంతమాత్రముచేత ఈ అనంతమైన ఆత్మను మన మతాలతో, మన దేవుళ్ళతో, మన గురువులతో పరిమితము చేయుట - మన అజ్ఞానమునకు నిదర్శనము, అహంకారానికి పరాకాష్ఠ! రాముడు దేవుడు, కృష్ణుడు దేవుడు, అల్లా దేవుడు, ఏసు దేవుడు, రామకృష్ణుడు దేవుడు, రమణ మహర్షి దేవుడు - నేను కాదనుట లేదు. కాని, ఒక్క నిజాన్ని మీరు గుర్తించండి - మీరు పుట్టక ముందుకూడా ఆత్మ ఉంది? ఆత్మను ఏదో రూపానితో, నామానితో ఎందుకు పరిమితం చేస్తున్నారు? మహాత్ముల కు లేని పరిమితుల్ని, వారికే లేని వ్యక్తిత్వాల్ని మీరు వారికి

srinannagaru.com

అంటగట్టి, మన మతాలకో, కులాలకో ఎందుకు పరిమితు ల్ని చేస్తున్నారు? ఇది మన అజ్ఞానం కాదా? ఇది మన అహంకారం కాదా? ఈ నిజాన్ని మీరు ఎందుకు గుర్తించరు?

ఈ కాల ప్రవాహంలో ఎందరో జ్ఞానులు అవతరిస్తూ ఉంటారు. సాటి మానవుడు సత్పురుషుడైతే మీరు చూసి హర్షించలేరా? తోటి మనిషి మహాత్ముడైతే మీరు మన్నించ లేరా? సాటి వ్యక్తి జ్ఞాని అయితే మీరు పూజించలేరా? సోదర మహాశయులారా! మనము జ్ఞానులము కాకపోయి నా - కనీసము మనకళ్ళెదుట ఉన్న ఒక జ్ఞానిని గౌరవించట మైనా మనకు చేతకావటంలేదు. కుయుక్తులతో, కుతంత్రా లతో, కుచేష్టలతో కాలిపోతున్న ఈ సమాజం - జ్ఞాని వైభవాన్ని గుర్తించలేదు. కళ్ళుండీ చూడలేదు, చెవులుండీ ఆ అమృతవాక్కులను ఆలకించలేదు, నోరుండీ ఆ ఘనత ను కీర్తించలేదు - ఇదే అనాదిగా జరుగుతున్న అన్యాయం!

ప్రియతమ సోదరులారా! మనము కళ్ళు మూసుకొ ని "ఈ లోకమంతా చీకటిగా ఉందని" చిందులేసినంత మాత్రాన వెలుగును చీకటిగా మార్చలేము. ఒక సత్యాన్ని అసత్యము చేయలేము. మనము కాదన్నంతమాత్రాన ఒక జ్ఞాని అజ్ఞానికాడు. మీ బుద్ధిని విశాలము చేసుకోండి. మీ హృదయపు లోతుల్ని మీరు పెంచుకోండి - ఆ కమనీ యమైన అమృతవాక్కులను ఆలకించి అమృతమూర్తులు కండి!

శ్రీ నాన్నగారు మనలను అడవులకు వెళ్ళమని

srinannagaru.com

చెప్పటలేదు. అన్న పానాలు మానుకోమని చెప్పటలేదు, సంసారాన్ని విడిచిపెట్టమని చెప్పటలేదు, మన పరిసరాలను విడిచిపెట్టమని చెప్పటలేదు, ఆత్మకోసం, సత్యంకోసం, మన స్వరూపాన్ని తెలుసుకొనుటకోసం - మన మనస్సును శుద్ధిగా ఉంచుకోమని, మన స్నేహాలను శుద్ధిగా ఉంచుకోమని - మన మంచిని కోరి, మన మేలును కోరి, మన సుఖమును కోరి ఆ మహాత్ముడు చెప్పే మాటలను కనీసం మనము మన్నించలేమా? పాటించలేమా?

సోదర మహాశయులారా! చివరిసారిగా ఒక్కమాట! కట్టెలలో కాలిపోయే ఈ దేహానికి, స్మశానములో బూడిదయ్యే ఈ దేహానికి, మట్టిలో కలిసిపోయే ఈ దేహానికి, ఒక్క పూట పట్టెడు మెతుకులు పెట్టిన తల్లికే మనము చేతులెత్తి నమస్కరిస్తామే - మరి మనల్ని అజ్ఞానం నుంచి, అవిద్య నుంచి, అహంకారమునుంచి విడుదల చేసి అమృత తత్వాన్ని ప్రసాదించే గురువును మనము గౌరవించలేమా? గౌరవిస్తే అది నేరమా - పాపమా?

గురువుకంటే మనల్ని ఎక్కువగా ప్రేమించే వ్యక్తి ఈ సృష్టిలో మరెక్కడైనా ఉన్నాడా? ఈ భార్యాభర్తల ప్రేమ, ఈ తల్లిదండ్రుల ప్రేమ, ఈ పుత్రపౌత్రుల ప్రేమ, ఈ బంధు మిత్రుల ప్రేమ - ఈ దేహము కంటికి కన్పిస్తున్నంతవరకేగా? ఈ శ్వాస ఆగిపోతే, ఈ తనువు రాలిపోతే - దానితోనే వారి సంబంధ బాంధవ్యాలు కడతేరిపోతున్నాయిగదా? మరి జన్మల తరబడి అహంకారాగ్నిలో కాలిపోతున్న మనకు, రాగద్వేషాలతో మాడిపోతున్న మనకు, అజ్ఞానాంధకారము

srimannagaru.com

లో కూరుకుపోతున్న మనకు - జ్ఞానము కలిగేవరకు, ఈ జన్మ పరంపరలు ఆగిపోయేవరకు, మన స్వరూపం మనము తెలుసుకొనేవరకు - ప్రతీ జన్మలోను మనకు తోడుగా ఉండి, నీడగా ఉండి, మోక్షాన్ని ప్రసాదించే సద్గురువును మనము హృదయపూర్వకంగా పూజించ లేమా? పూజిస్తే అది నేరమా - పాపమా?

ప్రియతమ సోదరులారా? "ఈ దేహమే మనము" అనుకొని ఎన్నిసార్లు ఈ భూమిమీద మనము పుట్టామో - ఎన్ని స్మశానాలలో మనము కాలిపోయామో! ఎన్నిసార్లు పుట్టినా - ఈ బంధాలు, ఈ భారాలు, ఈ బాధ్యతలు, ఈ బాధలేగా? ఎన్ని జన్మలు ఇలా మోసపోదాము? ఇంకెన్ని సార్లు ఈ భ్రాంతిలోపడి కొట్టుకొనిపోదాము? ఇంకెప్పుడు ఈ అహంకారాన్ని మనము అలంకరించుకొనుట మానుకొనేది?

ఈశ్వరుడు మనకు బుద్ధిని ప్రసాదించాడు! మీ బుద్ధికి పదును పెట్టండి! మీ వివేకాన్ని పెంచుకోండి! మీ నిజస్వరూపాన్ని మీరు సందర్శించండి! మీ స్వరూపాన్ని మీరు సందర్శించలేకపోతే మీ జన్మ వ్యర్థం, వ్యర్థం, వ్యర్థం!

మనమందరమూ ఊహతెలిసినది మొదలు "నేను, నేను" అని అంటున్నాము. ఉదయం లేచినది మొదలు రాత్రి నిద్రించేవరకూ ఈ "నేను" మనల్ని పిశాచంలా పట్టి పీడిస్తున్నది. దాని ఇష్టం వచ్చినట్లు ఆడిస్తున్నది. కాని ఈ "నేను" ఎవరో మనకు తెలియదు. ఈ "నేను" ఎవరో తెలిసేవరకు, దాని మూలాన్ని మనము చూసేవరకూ ఈ

srimmagaru.com

"నేను" మనల్ని విడిచిపెట్టదు.

మనము అంటున్న ఈ "నేను" మన లోపలినుంచి వస్తున్నదా, లేక బయటనుంచి వస్తున్నదా? మన లోపలి నుంచే వస్తున్నది! ఇది మన అనుభవములోన్న విషయమే! అయితే మరి లోపల ఎక్కడ నుంచి వస్తున్నది! ప్రతిమనిషీ "నేను చెబుతున్నాను" అని గుండెలమీద కుడి వైపుననే చేయి వేసుకుంటాడు, అంటె - ఆ "నేను"కు మూలము అక్కడనే ఉంది. అదే ఆధ్యాత్మిక హృదయం - ఆత్మకు నిలయం. అనంతమైన, అఖండమైన, అసలు "నేను" అక్కడనే ఉంది. నీటిలోనుంచి బుడగ వచ్చినట్లు - ఆ అనంతమైన "నేను" (ఆత్మ) లోనుంచే పరిమితమైన "నేను" అను తొలి తలంపు పుడుతున్నది - అదే అహంకార ము. ఈ "నేను" అను తొలి తలంపు వచ్చిన తరువాతనే మిగిలిన తలంపులు వచ్చుచున్నవి.

మనకు "నేను" లేకుండా రాగముందా? "నేను" లేకుండా ద్వేషముందా? "నేను" లేకుండా - దేహముందా, లోకముందా, దేవుడున్నాడా? మరి ఈ "నేను" ఎవరు? ఈ ప్రశ్న మీకు ఎప్పుడూ ఉదయించలేదా? "నేను ఎవడను?" అని మీరు ఎప్పుడైతే ప్రశ్నించుకున్నారో - అప్పుడు మీ "నేను" తలంపులనుంచి విడివడి, అంతర్ముఖి మై, తన మూలాన్ని అన్వేషిస్తూ, హృదయమువైపు ప్రయాణ ము చేసి, తన పుట్టుచోటైన ఆత్మను చేరుకుంటుంది. ఈ "నేను"ను ఆత్మలో నిలకడగా నిలిపి ఉంచగలిగితే - అప్పుడు కోరికల యొక్క వేగము తగ్గి, అవి పలుచబడతాయి.

srimmagaru.com

కోరికలు వలుచబడిన మనస్సు ఆత్మ నిష్ఠలో స్థిరముగా ఉండగలుగుతుంది. మనస్సు ఎప్పుడైతే ఆత్మలో స్థిరముగా ఉండగలుగుతుందో - అప్పుడు ఆ మనస్సే ఆత్మాకారము చెందుతుంది. ఆత్మ స్వరూపములో ఐక్యమయ్యే వరకు ఏ జీవుడూ బంధములోనుంచి బయటపడలేడు.

హృదయములో పవిత్రత లేనివాడు "నేను ఎవడను?" అను విచారణ పద్ధతిని చేయలేడు. పవిత్రత అనేది రైలు పట్టాలు అయితే - విచారణ అనేది రైలు ఇంజనులాంటిది. మరి పట్టాలు లేకుండా ఇంజను కదులుతుందా? కనుక మానవుడు ఏ పనిని చేసినా తన హృదయ శుద్ధి కోసమే చేయాలి. శుద్ధిలేనివాడికి సిద్ధి కలుగదు.

పట్టుదలతో ఇప్పుడే ఇక్కడే పట్టండి దీక్ష - తట్టండి మీ హృదయ కవాటాన్ని! అందరి హృదయాలలో ఆత్మగా ప్రకాశిస్తున్న మన గురువు మనల్ని తప్పక రక్షించి తీరతాడు - ఇది సత్యం... సత్యం... సత్యం...!

**డా॥ కె. రామారావు**

srimnmagaru.com


srinannagaru.com